


మా కలం - సామాన్యుడి బలం

# నంది పత్రిక

జాతీయ తెలుగు దిన పత్రిక

RNI-APTEL/2023/88162

GSTIN 37AMRPM5719R1ZX

ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 4 | సంచిక : 60 | ఆదివారం 01 - 03 -2026 | పేజీలు : 12 | వెల-3


## వేట్లపాలెంలో విస్ఫోటనం తీవ్ర దిగ్భ్రాంతికరం: పవన్ కల్యాణ్

మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపిన పవన్ కల్యాణ్

బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందన్న ఉప ముఖ్యమంత్రి

పేలుళ్లకు కారణాలపై విచారణ జరుపుతున్నట్లు వెల్లడి



# పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు 21మంది మృతి



సామర్లకోట సమీపంలోని వేట్ల పాలెం వద్ద ఘటన

2లో

పేలుడు ఘటనలో 20మంది మృతి...

పలువురికి గాయాయాలు

పేలుడు ధాటికి దట్టంగా అలముకున్న పొగ

5 కి.మీ వరకు పేలుడు శబ్దాలు వ్యాప్తి

రంగంలోకి దిగిన రెండు ఫైర్ ఇంజన్లు

**కాకినాడ జిల్లాలోని** సామర్లకోట మండలంలోని బాణసంచా తయారీ పరిశ్రమలో భారీ పేలుడు సంభవించింది. వేట్లపాలెం పరిధి గోదావరి కెనాల్ పక్కన ఉన్న సూర్యశ్రీ ఫైర్ వర్క్స్ కేంద్రంలో శనివారం మధ్యాహ్నం 2 గంటల సమయంలో ఒక్కసారిగా పేలుడు సంభవించింది. ఈ ఘటనలో 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. భారీ ఎత్తున మంటలు ఎగసిపడడంతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ వ్యాపించింది. పేలుడు శబ్దాలు సుమారు 5 కిలోమీటర్ల మేర వినిపించాయని స్థానికులు తెలిపారు. శబ్దం తీవ్రతకు పక్క గ్రామంలో ఉన్న ప్రైవేటు పాఠశాలలో శ్లాబ్‌కు పగుళ్లు వచ్చాయి. సమాచారం అందుకున్న అగ్నిమాపక శాఖ సిబ్బంది మంటలు ఆర్పేందుకు 2 ఫైర్ ఇంజిన్ల సాయంతో రంగంలోకి దిగారు. తీవ్రంగా గాయపడిన 8 మందిని అంబులెన్స్‌లో స్థానిక ఆస్పత్రికి తరలించారు. మృతుల్లో ఎక్కువ మంది మహిళలే ఉన్నట్లు



## బాణసంచా విషాదం రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన

స్పాట్ లో నలుగురు అధికారులపై చంద్రబాబు వేటు

మృతుల కుటుంబాలకు

రూ.20 లక్షల ఆర్థిక సాయం

నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆర్డీఓ డీఎస్పీ సహా నలుగురు అధికారుల సస్పెన్షన్

బాణసంచా కేంద్రాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు తప్పనిసరి

నిబంధనలు ఉల్లంఘించే వారి ఆస్తులు జప్తు చేస్తామని సీఎం హెచ్చరిక

బాధిత కుటుంబాల పిల్లలకు ఉచిత విద్య ఇళ్లు నిర్మించి ఇస్తామని భరోసా

2లో

కాకినాడలో జరిగిన ఘోర బాణసంచా పేలుడు ఘటన రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర విషాదాన్ని నింపింది. ఈ ప్రమాదంలో గాయపడి కాకినాడ ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులను ముఖ్యమంత్రి చంద్రబాబు పరామర్శించారు. బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించిన ఆయన, బాధిత కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన సీఎం.. మృతుల కుటుంబాలకు రూ. 20 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ఇస్తున్నట్లు ప్రకటించారు. అలాగే కేంద్ర ప్రభుత్వం కూడా తన వంతుగా రూ. 2 లక్షల సాయం అందించిందని తెలిపారు. ఈ ప్రమాదంలో ఇప్పటివరకు 20 మంది మృతి చెందారని, మరో 9 మంది పరిస్థితి విషమంగా ఉందని సీఎం ఆవేదన వ్యక్తం చేశారు. మృతుల్లో 12 మంది ఎస్సీలు, 9 మంది మహిళలు ఉన్నారని, వీరంతా కేవలం పూట గడవడం కోసం కూలీ పనులకు వెళ్లిన నిరుపేదలని సీఎం గుర్తుచేసుకున్నారు.

## ఇజ్రాయిల్ దాడుల్లో ఇరాన్ రక్షణమంత్రి హతం

2లో

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికా సంయుక్తంగా శనివారంనాడు చేపట్టిన దాడుల్లో ఇరాన్ రక్షణ మంత్రి అమీర్ నాసిర్జాదే మృతి చెందినట్లు తెలుస్తోంది. ఇజ్రాయెల్ మిటలరీ ఆపరేషన్స్ వర్గాలు ఈ విషయాన్ని వెల్లడించాయి. అయితే దీనిపై ఇరాన్ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు. అమీర్ నాసిర్జాదే 2024 ఆగస్టు నుంచి ఇరాన్ రక్షణ మంత్రిగా వ్యవహరిస్తున్నారు. గతంలో ఇరానియన్ సాయుధ దళాల డిప్యూటీ ఆఫ్ స్టాఫ్‌గా, ఇరాన్ ఎయిర్‌ఫోర్స్ కమాండర్‌గా సేవలందించారు. ఇదే దాడుల్లో ఇస్లామిక్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్ కమామండర్ మహమ్మద్ పాక్పౌర్ కూడా మరణించినట్టు మీడియా కథనాలు వెల్లడించాయి. ఇజ్రాయెల్ వర్గాలు ఈ విషయాన్ని ధ్రువీకరించాయి. ఇరాన్ మాత్రం ఇంకా స్పందించాల్సి ఉంది. ఇరాన్ నాయకులే లక్ష్యంగా ఇజ్రాయెల్-అమెరికా టెహ్రాన్‌పై దాడులకు దిగాయి. టెహ్రాన్‌లోని మొత్తం 30 ప్రాంతాలపై బాంబుల వర్షం కురిపించాయి. ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ నివాసాన్ని టార్గెట్ చేసుకుని ఇజ్రాయెల్ దళాలు దాడులకు దిగాయి. అయితే ఖమేనీ అంతకు ముందే సురక్షితంగా తప్పించుకున్నట్టు సమాచారం. ఇరాన్ సుప్రీం లీడర్ ఖమేనీ, అధ్యక్షుడు మసౌద్ పెజెష్కియన్ లక్ష్యంగానే ఈ దాడులు జరిగినట్టు కథనాలు వెలువడుతున్నాయి.

## ఇరాన్ పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు..

2లో

అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్ రాయబారి సూచన

షెల్టర్లకు సమీపంలోనే ఉండాలని హెచ్చరికలు

టెహ్రాన్ లోని ఖమేనీ ఆఫీసుకు సమీపంలో క్షిపణి దాడి..

సుప్రీం లీడర్ క్షేమంగానే ఉన్నారన్న అధికారులు



ఇరాన్ రాజధాని టెహ్రాన్‌పై ఇజ్రాయెల్ జరిపిన మెరుపు దాడులతో పశ్చిమ ఆసియాలో ఉద్రిక్తత నెలకొంది. ఈ పరిణామాల నేపథ్యంలో ఇజ్రాయెల్‌లో నివసిస్తున్న భారతీయ పౌరులు అప్రమత్తంగా ఉండాలని టెల్ అవీవ్‌లోని భారత రాయబార కార్యాలయం హెచ్చరిక జారీ చేసింది. భద్రతా మార్గదర్శకాలను కచ్చితంగా పాటించాలని సూచించింది. పరిస్థితిని నిరంతరం సమీక్షిస్తున్నామని, భారత పౌరులకు అవసరమైన సహాయం అందించేందుకు



## మెరిసిన చపాట మిర్చి

వరంగల్ మార్కెట్‌లో క్వింటాకు రూ.50 వేలు

కేసముద్రంలో రూ.18,789 పలికిన తేజ రకం

నాలుగేళ్ల తర్వాత పుంజుకుంటున్న ధరలు

2లో

వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం చపాట(దేశీ) మిర్చి ధరలు మెరిశాయి. నాలుగు సంవత్సరాల తరువాత దేశీ మిర్చి ధరలు పుంజుకుంటున్నాయి. 2021-22లో మిర్చి ధరలు, ముఖ్యంగా దేశీ మిర్చి ధర క్వింటాకు లక్ష రూపాయల వరకు పలికింది. ఆ తరువాత గడిచిన నాలుగేళ్లుగా రూ.30వేల నుంచి రూ.40వేలు.. తేజ, వండర్‌హాట్, యూఎస్ 341 లాంటి రకాలకు రూ.12వేల నుంచి రూ.16వేలు పలికాయి. దీంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. అనేక మంది రైతులు మిర్చి బస్తాలను కోల్డ్ స్టోరేజీల్లో నిల్వ చేసుకున్నారు. ప్రస్తుత సీజన్‌లో కొంత కాలంగా ధరలు పెరుగుతూ వస్తున్నాయి. శుక్రవారం వరంగల్ వ్యవసాయ మార్కెట్లో దేశీ మిర్చి క్వింటాకు రూ.50 వేలు పలికింది.

## ఇరాన్‌లో స్కూల్‌పై బాంబు దాడి

40మంది మృతి చెందినట్లు సమాచారం

చాలామందికి గాయాలు..కొందరి పరిస్థితి విషమం

ఇరాన్‌పై ఇజ్రాయెల్, అమెరికాలుసంయుక్త దాడులతో విరుచుకుపడ్డాయి. ఈ క్రమంలోనే హార్మోజ్‌గాన్ ప్రావిన్స్‌లోని ఓ బాలికల పాఠశాలపై జరిగిన దాడిలో 40 మంది మృతి చెందినట్లు స్థానిక మీడియా వెల్లడించింది. మరో 45 మంది గాయపడినట్లు తెలిపింది. ఇరాన్ పారామిలిటరీ 'ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్'కు ఈ ప్రాంతంలో స్థావరం ఉంది. అమెరికా, ఇజ్రాయెల్‌లు ఈ ఘటనపై ఇంకా స్పందించలేదు. సదరన్ ఇరాన్?లోని మినాబ్ సిటీలో ఉన్న ఒక ఎలిమెంటరీ గర్ల్స్ స్కూల్‌పై ఇజ్రాయెల్ బాంబులేసింది. ఈ దాడిలో 40 మంది విద్యార్థినులు చనిపోయారు. చాలా మంది విద్యార్థులు తీవ్రంగా గాయపడ్డారు. గాయపడిన వారిలో కొంతమంది పరిస్థితి విషమంగా ఉంది. మినాబ్ సిటీ ఈ బాంబు దాడులతో వణికిపోయింది. మధ్యాహ్నం 2 గంటల 45 నిమిషాల సమయంలో ఈ ఘటన జరిగింది. ఇదిలా ఉండగా.. ఇజ్రాయెల్‌తో పాటు గల్ఫ్ దేశాలను కూడా ఇరాన్ టార్గెట్ చేసింది. సౌదీ అరేబియా, అబుదాబితో సహా 8 దేశాలపై ఇరాన్ మిస్సైల్స్‌తో అటాక్ చేస్తుండటంతో యూఏఈ, బెహ్రెయిన్, ఖతార్, జోర్డాన్, కువైట్ దేశాలు భయంతో వణికిపోతున్నాయి. బెహ్రయిన్‌లోని అమెరికా మిలటరీ బేస్‌పై ఇరాన్ బాంబు దాడులు చేసింది.

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాలపై మంత్రి లోకేష్ సమీక్ష

ఏయూని ప్రపంచస్థాయిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌గా మార్చడమే లక్ష్యం

మార్చి 26 నుంచి ఏప్రిల్ 26 వరకు పూర్వ విద్యార్థులతో వేడుకలు

యూనివర్సిటీ వందేళ్ల విజన్‌కు యాక్షన్ ప్లాన్ రూపొందించాలని ఆదేశం



2లో

చారిత్రక నేపథ్యం కలిగిన ఆంధ్ర యూనివర్సిటీకి (ఏయూ) పూర్వ వైభవం తీసుకువచ్చే దిశగా కృషి చేస్తున్నామని రాష్ట్ర విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఏయూ శతాబ్ది ఉత్సవాలను చరిత్రలో నిలిచిపోయేలా,

## ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

విజయనగరంలో సిఎం చంద్రబాబు హాజరు

పాలకొల్లులో మంత్రి నిమ్మల పంపిణీ

ఏపీలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ శరవేగంగా సాగుతోంది. మార్చి1 ఆదివారం సెలవు కావడంతో ఒకరోజు ముందుగానే అంటే శనివారం పింఛన్లను పంపిణీ చేపట్టారు. ఉదయం 11 గంటల నాటికి సుమారు 82 శాతం మేర పింఛన్లు



2లో

## ఆంధ్ర యూనివర్సిటీకి పూర్వవైభవం తీసుకువస్తాం

కనివినీ ఎరుగని రీతిలో అత్యంత ఘనంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. విశాఖపట్నంలో ఆంధ్ర యూనివర్సిటీ శతాబ్ది ఉత్సవాల నిర్వహణపై వర్సిటీ వైస్ ఛాన్స్ లర్ (వీసీ) ప్రొఫెసర్ జీపీ రాజశేఖర్, ఇతర ఉన్నతాధికారులతో మంత్రి లోకేశ్ విస్తృత స్థాయి సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఆంధ్ర యూనివర్సిటీకి దశాబ్దాల ఘన చరిత్ర ఉందని గుర్తుచేశారు. ఈ యూనివర్సిటీని ప్రపంచంలోనే మేటి విద్యాసంస్థగా, 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'గా తీర్చిదిద్దేందుకు ఈ శతాబ్ది ఉత్సవాలు ఒక వేదికగా నిలవాలని ఆకాంక్షించారు. మార్చి 26 నుంచి ఏప్రిల్ 26వ తేదీ వరకు నెల రోజుల పాటు జరగనున్న ఈ ఉత్సవాల్లో పూర్వ విద్యార్థులు (అల్యూమిని) విస్తృతంగా భాగస్వాములను చేయాలని సూచించారు. వారి అనుభవాలు, విజయాలు ప్రస్తుత తరానికి స్ఫూర్తినిచ్చేలా కార్యక్రమాలు రూపొందించాలన్నారు. శతాబ్ది ఉత్సవాల్లో ఏయూ ఘన చరిత్ర ప్రతిబింబించేలా అన్ని చర్యలు తీసుకోవాలని, దీనికోసం నియమించిన వివిధ కమిటీల మధ్య సమన్వయం ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. మీడియా పబ్లిసిటీకి అధిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు, ప్రస్తుత విద్యార్థులతో కళలు, సంగీతం, సాహిత్యం వంటి సాంస్కృతిక కార్యక్రమాలను వినూత్నంగా రూపొందించాలని చెప్పారు. ఈ ప్రక్రియలో విద్యార్థుల అభిప్రాయాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలన్నారు. కేవలం యూనివర్సిటీకి పరిమితం కాకుండా, ఉత్తరాంధ్ర ప్రజలను, విద్యార్థులను కూడా ఈ వేడుకల్లో భాగస్వాములను చేయాలని లోకేష్ దిశానిర్దేశం చేశారు. ప్రముఖులతో వివిధ అంశాలపై ప్రత్యేక సదస్సులు నిర్వహించడంతో పాటు, యూనివర్సిటీ భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని రాబోయే వందేళ్ల విజన్‌కు తగిన 'యాక్షన్ ప్లాన్'ను రూపొందించాలని అధికారులను ఆదేశించారు.సమీక్షలో భాగంగా వీసీ ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ, శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వర్సిటీలో చేపట్టబోయే అభివృద్ధి పనులు, ఏప్రిల్ 26న జరిగే శతాబ్ది స్థాపన దినోత్సవ ఆహ్వానాన్ని మంత్రికి వివరించారు. అనుబంధ కళాశాలలను కూడా ఉత్సవాల్లో కలుపుకుని వెళతామని తెలిపారు. ఈ సమావేశంలో పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, యూనివర్సిటీతో అనుబంధం ఉన్న ప్రతి ఒక్కరినీ ఉత్సవాల్లో భాగం చేయాలని, దీనిద్వారా విశ్వవిద్యాలయానికి మంచి గుర్తింపు (విజిబిలిటీ) తీసుకురావాలని సూచించారు. శతాబ్ది ఉత్సవాల నిర్వహణ ఒక అద్భుత అవకాశమని, దీనిని సద్వినియోగం చేసుకోవాలని అభిప్రాయపడ్డారు. ఈ సమీక్షా సమావేశంలో ఎమ్మెల్యేలు వల్లా శ్రీనివాసరావు, గంటా శ్రీనివాసరావు, పీజీవీఆర్ నాయుడు (గణబాబు), విష్ణుకుమార్ రాజు, వెలగపూడి రామకృష్ణబాబు, ఎమ్మెల్సీ వేపాడ చిరంజీవిరావుతో పాటు పలువురు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులు శాస్త్రవేత్తలుగా ఎదిగి దేశ ఖ్యాతిని చాటాలి రోటరీ క్లబ్ పిలుపు





**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 28 నంది పత్రిక** ఆళ్లగడ్డ రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక కే పి జి హైస్కూల్ యందు, సైన్స్ డే సందర్భంగా, 1928 సంవత్సరం ఫిబ్రవరి 28వ తేదీన ధ్రువీకరించిన రోజును మరియు శాస్త్రవేత్తగా చేసిన కృషికి కేంద్ర ప్రభుత్వం గుర్తించి, 19 87 సంవత్సరం నుండి నేషనల్ సైన్స్ డే జరుపుకుంటున్న సందర్భంగా , విద్యార్థులలో సైన్స్ ప్రాజెక్ట్ ల మీద అవగాహన కల్పిస్తూ వారిలోని సృజనాత్మకత జ్ఞానాన్ని పెంపొందిస్తూ శాస్త్రవేత్తలుగా తయారుచేసి దేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పడమే ఈ సైన్స్ డే యొక్క ముఖ్య లక్షణం ప్రముఖ పారిశ్రామిక వేత టీఎంసీ వేణుగోపాల్ ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కళ్యాణి,శ్రీ లక్ష్మిరెడ్డి, జమాల్ భాష, అశ్విని, శ్రీలక్ష్మి సైన్స్ టీచర్ల ను సన్మానించి, అభినందించడం జరిగింది, ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ అధ్యక్షులు పోలేపల్లె సత్య నారాయణ, టిఎంసి వేణుగోపాల్, శబరీష్ సత్యం, రామచంద్రారెడ్డి సార్, హెడ్మాస్టర్ లింగం సురేష్ కుమార్ పాల్గొన్నారు

## శ్రీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలలో రెండవ శనివారం పూజలు.



**కేసముద్రం, ఫిబ్రవరి 28(నంది పత్రిక)** :కేసముద్రం మండలం లోని తాళ్లపూసపల్లి గ్రామంలో గల స్వయంభూ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలలో భాగంగా రెండవ శనివారం లక్ష తులసి దళాలతో సహస్రనామార్చన పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు గంప లక్ష్మణాచార్యులు, గంప శ్రావణ్ కుమారాచార్యులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం స్వామి వారికి తెలుగు నామ సంవత్సరం ఉగాదికి ముందు నాలుగు శనివారాలు బ్రహ్మోత్సవాలలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తామని తెలిపారు. గ్రామం నుండే కాకుండా మండలం చుట్టూ ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు తండోపతండాలుగా తరలి వచ్చి పూజలు నిర్వహిస్తారన్నారు. గతంలో ఇక్కడ స్వామి వారి దేవాలయం చుట్టూ ఎడ్ల బండ్లు కూడ తిరిగేవని, నాలుగు వారాలు పండుగ వాతావరణం ఉండేదని, కోరిన కోర్కెలు తీర్చే దేవుడిగా ప్రజలు కొలుస్తారని అన్నారు. ప్రస్తుతం అలాంటి పరిస్థితులు లేవని, పాలకులు దేవాలయానికి పూర్వ వైభవం తీసుకురావడానికి కృషి చేయాలని కోరారు. కలకోట సుధాకర్– రాజమణి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. లక్ష తులసి దళాలను ఓబిలిశెట్టి సంజయ్ –శిరీష సమర్పించారు.

## రంగుల పండుగ హోలీ సందర్భంగా మోదుగు వృక్షంపై.

### "నీతో నాకు ఉన్న బంధం" శీర్షిక:విజయ్ తరాల





**కేసముద్రం, ఫిబ్రవరి 28(నంది పత్రిక):** నీవంటి నిండా ఎర్రని బంగారం, నిన్ను చూసిన నా కనులకు నా బాల్యమంతా మురిసెను.. నా చిన్నతనం నుండి ప్రతి ఏడు నీతో పెనవేసిన ఓ రూపం, నా స్నేహితులపై నిన్ను చల్లిన రోజు బుగ్గలు ఉబ్బేటట్టు నవ్వే వాడిని...మాయదారి రంగులు నీ రూపానికి అడ్డుగా నిలిచి... నీతో స్నేహబంధాన్ని గోడ్డలి పెట్టు లాగా తెంపినారు. అయినా నీ రూపాన్ని నువ్వు ఎక్కడ ఉన్నా... నా కనులకు కనిపించగానే నా బాధలన్నీ మరిచి...నీ రూపంకేలి చూస్తూ నా బాల్యాన్ని గుర్తు చేసుకుంటూ మనసులో చిన్న చిరునవ్వు... ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం వస్తున్నందుకు నీకు స్వాగతం సుస్వాగతం హ్యాపీ హోలీ,, మోదుగు పువ్వులు;, **"విజయ్ తరాల"**

## రేవంత్ రెడ్డి నిర్ణయంపై హరీశ్ రావు ప్రశంసలు

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న ఒక నిర్ణయంపై బీఆర్ఎస్ సీనియర్ ఎమ్మెల్యే హరీశ్ రావు హర్షం వ్యక్తం చేశారు. కోకాపేటలోని శారదాపీఠంకు కేటాయించిన భూములను తిరిగి పీఠానికే కొనసాగించాలని ఆదేశాలు ఇవ్వడంపై హరీశ్ రావు స్పందించారు. ముఖ్యమంత్రి ఆదేశాలు శుభపరిణామమని అన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా పేర్కొన్నారు. కోకాపేటలో శారదా పీఠం భూములను జలమండలికి కేటాయించిన నిర్ణయాన్ని రద్దు చేయడం రాజ శ్యామలాదేవి అమ్మవారి కృపతో జరిగిన ధర్మ విజయమని, ఇది భక్తుల విజయమని పేర్కొన్నారు. ఆ అమ్మవారు ఇప్పటికైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సరైన బుద్ధి ప్రసాదించారని అన్నారు.

## జిల్లా పారిశ్రామిక అభివృద్ధికి నూతన పారిశ్రామిక వేత్తలు ముందుకు రావాలి

### ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు సంబంధిత అనుమతులు నిర్ణీత కాలంలో జారీ చేయాలి - జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.

**భీమవరం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 28, నంది పత్రిక** జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి శనివారం జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి జిల్లా పరిశ్రమల శాఖ అధికారులు, జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రోత్సాహక మండలి సభ్యులతో గూగుల్ మీట్ ద్వారా జిల్లాలో పారిశ్రామిక ప్రగతిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వ్యవసాయం, ఆక్వా రంగాల్లో అభివృద్ధి సంతృప్తికరంగా ఉన్నప్పటికీ పారిశ్రామిక రంగ అభివృద్ధికి సంబంధిత శాఖలు సమన్వయంతో మరింత కృషి చేయాల్సిన అవసరం ఉందన్నారు. జిల్లాలో రైస్ మిల్లులు విస్తృతంగా ఉన్న నేపథ్యంలో ఖాళీ భూములను వినియోగించుకొని రైస్ ఆధారిత ఉప ఉత్పత్తుల యూనిట్ల స్థాపనపై దృష్టి పెట్టాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులను ప్రోత్సహిస్తూ నూతన ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపనకు చర్యలు తీసుకోవాలని, వారికి అవసరమైన మౌలిక వసతులు మరియు అనుమతులు సమయానికి కల్పించాలని పేర్కొన్నారు. వ్యవసాయ ఆధారిత ఉత్పత్తులకు మెరుగైన బ్రాండింగ్, ఆకర్షణీయమైన ప్యాకేజింగ్‌తో మార్కెట్లో ప్రవేశపెట్టాలని సూచించారు. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులు, పరిష్కరించినవి, పెండింగ్‌లో ఉన్నవి తదితర అంశాలపై అధికారులతో సమగ్రంగా సమీక్షించారు. పరిశ్రమల స్థాపనకు సంబంధించిన అనుమతులను సత్వరమే మంజూరు చేసి అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ గూగుల్ మీట్‌లో జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, డీఆర్‌డీఏ పీడీ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ స్వాతి, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.




## వెలుగోడులో వైర్ల దొంగతనం కేసు ఛేదన ఇద్దరు అరెస్ట్



**వెలుగోడు, ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** రెండు రోజుల క్రితం వెలుగోడు పోలీస్ స్టేషన్‌లో నమోదైన వైర్ల దొంగతనం కేసును పోలీసులు ఛేదించారు. ఈ కేసులో ప్రధాన ముద్దాయి అయిన పాములపాడు గ్రామం, పాములపాడు మండలానికి చెందిన కండెల సురేంద్రను 28 తేదీన శనివారం వెలుగోడు పోలీస్ స్టేషన్ ఎస్ఐ సురేష్ అరెస్ట్ చేశారు. పోలీసుల దర్యాప్తులో భాగంగా, దొంగతనం చేసిన విద్యుత్ వైర్లను కాల్చి విక్రయించిన రూ.50,000 నగదు స్వాధీనం చేసుకున్నారు. అలాగే కాల్చిన వైర్లను కొనుగోలు చేసిన మరో ముద్దాయి, వెలుగోడు గ్రామం మరియు మండలానికి చెందిన షేక్ జాకీర్‌ను కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. అతని వద్ద నుండి సుమారు 750 గ్రాముల కాల్చిన కాపర్ వైర్లను స్వాధీనం చేసుకున్నారు.అరెస్టు చేసిన ఇద్దరు ముద్దాయిలను కోర్టులో హాజరుపరచగా, న్యాయస్థానం రిమాండ్‌కు తరలించినట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఏపీ సీడ్స్ కార్పొరేషన్ చైర్మన్ మన్నె సుబ్బారెడ్డి



**నంది పత్రిక –డోన్** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సీడ్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ధర్మవరం మన్నె సుబ్బారెడ్డి శనివారం కర్నూలు మరియు డోన్ పట్టణాల్లో జరిగిన పలు వివాహ వేడుకలకు హాజరయ్యారు.

**కర్నూలులో:** నగరంలోని వెంకటరమణ కాలనీ శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో జరిగిన వరుడు చైతన్య, వధువు లక్ష్మి ప్రియల వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి ఆయన హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. అనంతరం డోన్ పట్టణంలోని వీ కన్వెన్షన్ నందు నిర్వహించిన బచ్చు జనార్దన్ కుమారుని రిసెప్షన్ వేడుకలో మన్నె సుబ్బారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సీనియర్ టీడీపి నాయకులు చాటకొండ శ్రీనివాసులు, ధర్మవరం మన్నె చిన్న నాగిరెడ్డి తదితరులు పాల్గొని నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## రెడీమేడ్ దుస్తులతో టైలర్లకు ఉపాధి సంక్షోభం.

### టైలర్స్ అసోసియేషన్ ఆవేదన.

**కేసముద్రం, ఫిబ్రవరి 28(నంది పత్రిక):** టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న తమకు రెడీమేడ్ దుస్తుల ప్రభావంతో ఉపాధి కోల్పోతున్న పరిస్థితి ఏర్పడిందని టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసముద్రం మున్సిపాలిటీ మార్కెట్ రోడ్‌లో కేసముద్రం టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో టైలర్స్ డే సందర్భంగా శనివారం సంఘ జెండాను అసోసియేషన్ అధ్యక్షుడు ఎగురవేశారు. ఈ సందర్భంగా కుట్టు మిషన్ సృష్టికర్త విలియమ్స్ హోవే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం అధ్యక్షుడు సోమ విజయ్ కుమార్ మాట్లాడుతూ టైలరింగ్ వృత్తి వేలాది కుటుంబాలకు జీవనాధారమని, అయితే ఇటీవల కాలంలో రెడీమేడ్ దుస్తుల వినియోగం పెరగడంతో సంప్రదాయ టైలర్లు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. యువత ఈ వృత్తిని వదిలి వెళ్లే పరిస్థితులు ఏర్పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. టైలర్ల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఆధునిక కుట్టు మిషన్లు, నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు అందిస్తే టైలరింగ్ వృత్తి మళ్లీ పుంజుకుంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు. టైలర్స్ డే సందర్భంగా విలియమ్స్ హోవే సేవలను స్మరించుకోవడం గర్వకారణమన్నారు. టైలర్ల హక్కులు, ఉపాధి రక్షణ కోసం సంఘం నిరంతరం పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో టైలర్స్ అసోసియేషన్ మండల ప్రధాన కార్యదర్శి రాయబారపు సురేందర్, కోశాధికారి గట్ల బిక్షపతి, మేరు సంఘం మండల ప్రధాన కార్యదర్శి అడప రాజు, కోశాధికారి వెన్ను బిక్షపతి, కేసముద్రం టౌన్ అధ్యక్షుడు రామగిరి శ్రీనివాస్‌తో పాటు కీర్తి వీరస్వామి, కీర్తి సారంగపాణి, ఎండీ.పాషా, రఫీ, కీర్తి సమ్మయ్య, అడప రమేష్, సత్యనారాయణ, కుసుమ సాంబమూర్తి, ఎల్ల నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# పటాకుల ఫ్యాక్టరీలో పేలుడు 21మంది మృతి

సమాచారం. బాణసంచా పరిశ్రమను అడపా నాని కుటుంబ సభ్యులు నిర్వహిస్తున్నట్లు తెలుస్తోంది. పరిమితికి మించి బాణసంచా తయారు చేయడం వల్లే ఘటన జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు సంభవించినప్పుడు భారీ శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. పేలుడు ధాటికి చుట్టు పక్కల గ్రామాల ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. ఐదు గ్రామాల పరిధిలో దట్టమైన పొగలు అలముకున్నాయి. పేలుడు సంభవించే ప్రాంతానికి స్థానికులు చేరుకున్నప్పటికే అందులో చిక్కుకున్న పలువురు అగ్నికి ఆహుతయ్యారు. ఘటనాస్థలిలో శరీరభాగాలు చెల్లా చెదురుగా పడి ఉన్నాయి. కొన్ని మృతదేహాలు పూర్తిగా కాలిపోయాయి. మృతుల్లో ఇప్పటి వరకు 11 మందిని పోలీసులు గుర్తించారు. మృతులను అడబాల శ్రీను, కడింపల్లి కృపమ్మ, కడింపల్లి ధనరాజు, సాధనాల సత్యవేణి, వట్లూరి రవి, మందపల్లి చిన్ని, నిమ్మద కరుణ, గంపల మంగ, గొడతా మహేశ్, గొడతా రాము, గొడతా నానిగా పోలీసులు పేర్కొన్నారు. ఇంకా కొద్ది మంది మృతదేహాలను గుర్తించాల్సి ఉంది. టపాసులు తయారు చేస్తుండగా ఒక్కసారిగా పేలుడు సంభవించినట్లు సమాచారం. పేలుడు ధాటికి మృతదేహాలు చెల్లాచెదురుగా పడ్డాయి. అలాగే ఈ ప్రమాదంలో అనేమంది కార్మికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. పేలుడు సమయంలో మొత్తం 30 మంది కార్మికులు ఉన్నట్లు తెలుస్తోంది. భారీగా మంటలు ఎగిసిపడ్డాయి. పేలుడుతో ఆ ప్రాంతమంతా దట్టమైన పొగ అలముకుంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక సిబ్బంది అక్కడకు చేరుకుని మంటలను అదుపు చేసేందుకు యత్నించారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉన్నట్లు సమాచారం. మృతుల్లో ఎక్కువమంది మహిళలు ఉన్నారు. పేలుడు శబ్దం విని స్థానికులు భారీగా అక్కడకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఘటనాస్థలిలో మృతుల బంధువుల ఆర్తనాదాలు మిన్నంటాయి.

## ఇరాన్ పై ఇజ్రాయెల్ మెరుపు దాడులు..

స్థానిక అధికారులతో టచ్‌లో ఉన్నామని భారత రాయబార కార్యాలయం వెల్లడించింది.

**ప్రధాన సూచనలు..** ఇజ్రాయెల్ అధికారులు, 'హోమ్ ఫ్రంట్ కమాండ్' జారీ చేసే భద్రతా సూచనలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, తప్పనిసరిగా పాటించాలి. నివాస ప్రాంతాల్లో లేదా కార్యాలయాల వద్ద ఉన్న రక్షణ కేంద్రాలు, సురక్షిత గదుల గురించి ముందే తెలుసుకోవాలి. అత్యవసర సమయంలో వెంటనే అక్కడికి చేరుకునేందుకు సిద్ధంగా ఉండాలి. ఇజ్రాయెల్ దేశం లోపల అత్యవసరం కాని ప్రయాణాలను ప్రస్తుతానికి పూర్తిగా వాయిదా వేసుకోవాలి. స్థానిక వార్తలు, అధికారిక ప్రకటనలు, అత్యవసర హెచ్చరికలను నిరంతరం గమనిస్తూ ఉండాలి.

**టెహ్రాన్ లో భీకర దాడులు..** అమెరికా మద్దతుతో ఇజ్రాయెల్ సైన్యం టెహ్రాన్ లోని పలు కీలక ప్రాంతాలను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపింది. ఇరాన్ సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ కార్యాలయానికి సమీపంలోనే దాడులు జరిపినట్లు తెలుస్తోంది. అయితే, ఆ సమయంలో ఖమేనీ టెహ్రాన్ లో లేరని, అధికారులు ఆయనను సురక్షిత ప్రాంతానికి తరలించారని అంతర్జాతీయ మీడియా సంస్థ రాయిటర్స్ పేర్కొంది.

## బాణసంచా విషాదం: రూ.20 లక్షల ఎక్స్ గ్రేషియా ప్రకటన...

ఇలాంటి హృదయ విదారక ఘటనలు పునరావృతం కాకూడదని, అమాయకుల ప్రాణాలతో చెలగాటం ఆడేవారిని ఉపేక్షించేది లేదని స్పష్టం చేశారు. బాణసంచా కేంద్రాల నిర్వహణలో భద్రతా ప్రమాణాలు పాటించకపోవడం, అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తోందని సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు.

**అధికారులపై అక్కడికక్కడే వేటు** స్థానిక అధికారుల నిర్లక్ష్యంపై తీవ్రంగా మండిపడ్డ సీఎం చంద్రబాబు.. అక్కడికక్కడే సంచలన నిర్ణయం తీసుకున్నారు. బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిన ఆర్డీఓ, డీఎస్పీ, డిస్ట్రిక్ట్ లేబర్ ఆఫీసర్, ఫైర్ ఆఫీసర్‌ను సస్పెండ్ చేస్తున్నట్లు ప్రెస్ మీట్ ద్వారా ప్రకటించారు. విచారణ ఇంకా కొనసాగుతుందని, ఈ ఘటనకు బాధ్యులైన ఇతర అధికారులపైనా కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కేవలం అనుమతులు ఇచ్చి చేతులు దులుపుకుంటే సరిపోదని, క్షేత్రస్థాయిలో ఏం జరుగుతుందో పర్యవేక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందన్నారు. నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించే యజమానులపై ఉక్కుపాదం మోపుతామని సీఎం వార్నింగ్ ఇచ్చారు. కొంతమంది విచ్చలవిడితనానికి అలవాటుపడి ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నారని, అటువంటి వారిని అరెస్ట్ చేయడమే కాకుండా ప్రాసిక్యూషన్ చేస్తామన్నారు. అంతేకాకుండా వారి ఆస్తులను జప్తు చేసి, ఆ డబ్బును బాధితులకు అందజేస్తామని స్పష్టం చేశారు. పేలుడు పదార్థాలు ఉన్నచోట తీసుకోవాల్సిన కనీస జాగ్రత్తలు పాటించలేదని, కేవలం లాభాపేక్షతో మనుషులను నియమించుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలను ఆదుకునేందుకు ప్రభుత్వం పకడ్బందీ చర్యలు తీసుకుంటోందని చంద్రబాబు వివరించారు. చనిపోయిన వారిని తిరిగి తీసుకురాలేమని, కానీ వారి కుటుంబాలు రోడ్డున పడకుండా చూస్తామన్నారు. బాధితుల పిల్లలకు రెసిడెన్షియల్ పాఠశాలల్లో ఉచిత విద్యనందిస్తామని, ఇళ్లు లేని వారికి ప్రభుత్వమే ఇళ్లు నిర్మించి ఇస్తుందని హామీ ఇచ్చారు. తీవ్రంగా గాయపడిన వారికి కూడా ఆర్థిక సాయం, వైద్య సాయం అందిస్తామన్నారు. రాష్ట్రంలో ఎన్ని బాణసంచా కేంద్రాలు ఉన్నాయో పూర్తి సమాచారం సేకరిస్తామని, ప్రస్తుతం ఉన్న నిబంధనలు, ప్రొసీజర్స్ సరిపోవడం లేదని సీఎం అభిప్రాయపడ్డారు. భవిష్యత్తులో ఇలాంటివి జరగకుండా ప్రతి తయారీ కేంద్రంలోనూ సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేసి, వాటిని కంట్రోల్ రూములకు అనుసంధానిస్తామన్నారు. అనుమతుల ప్రక్రియను మరింత కఠినతరం చేస్తామని, ప్రజల భద్రతే తమకు ముఖ్యమని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు. మృతి చెందిన వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ప్రార్థించారు.

# మెరిసిన చపాట మిర్చి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పుల్లూరుపల్లి గ్రామానికి చెందిన ఎ.రవీందర్‌రావు అనే రైతు 9 బస్తాల దేశీమిర్చిని అంబికా అండ్ కంపెనీ అడ్తికి తీసుకురాగా శాంతి ఇండస్ట్రీస్ నిర్వాహకులు క్వింటాకు రూ.50 వేల చొప్పున కొనుగోలు చేశారు. జియోట్యాగింగ్ కలిగిన దేశీ మిర్చికి విదేశాలలో మంచి డిమాండ్ ఉండడంతో ఎగుమతులు చేసేందుకు వ్యాపారులు ఆసక్తి చూపుతున్నారు. కాగా, వరంగల్ వ్యవసాయ మార్కెట్లో శుక్రవారం మిర్చి ధరలు గరిష్టంగా క్వింటాకు ఈ విధంగా ఉన్నాయి. తేజ – రూ.18,700, వండర్‌హాట్ – రూ.36వేలు, దీపిక రూ.30 వేలు, యూఎస్ 341 – రూ.22.100, ఎల్లో మిర్చి (తేజ) రూ.23 వేలు, తాలు మిర్చి రూ.12వేలు ధర పలికాయి. **కేసముద్రంలో గరిష్ఠంగా రూ.18,789** కేసముద్రం: కేసముద్రం వ్యవసాయ మార్కెట్‌కు శుక్రవారం 45 మంది రైతులు 495 బస్తాల్లో తేజరకం మిర్చి విక్రయానికి తీసుకువచ్చారు. ఎలక్ట్రానిక్ నేషనల్ అగ్రికల్చర్ మార్కెట్(ఈ–నామ్) విధానంలోని ఈ–వేలంలో వ్యాపారులు క్వింటాకు గరిష్టంగా రూ.18,789, కనిష్టంగా రూ.17,521, సగటున రూ.18,489 ధరల చొప్పున ఖరీదులు చేశారు. మార్కెట్‌లో ఈ నెల మొదటివారంలో మిర్చి సీజన్ ప్రారంభం కాగా, తొలుత క్వింటాకు రూ.16,300 నుంచి రూ.16,800 వరకే సగటు ధరలు ఉన్నాయి. మార్కెట్‌కు వరుస సెలవుల అనంతరం ఈనెల 18న సగటు ధర రూ.17,011ఉండగా క్రమంగా పెరుగుతూ తాజాగా రూ.18,489కి చేరింది. ఖమ్మం, వరంగల్ మార్కెట్ల రాబడులు, కోల్డ్ స్టోరేజీల్లో ఉన్న నిల్వలు, ఇతర దేశాల ఎగుమతుల అంశాలన్నీ ఇక్కడి మిర్చి ధరలను ప్రభావితం చేస్తున్నట్లు వ్యాపారులు విశ్లేషిస్తున్నారు.

## ఎపిలో జోరుగా పెన్షన్ల పంపిణీ

అందజేశారు. ప్రభుత్వం 62.76 లక్షల మంది లబ్దిదారులకు రూ. 2,725 కోట్లు విడుదల చేసింది. ఇప్పటి వరకు 51.86 లక్షల మందికి పింఛన్లు పంపిణీ అయ్యాయి. స్వర్ణవార్డు, స్వర్ణగ్రామ సిబ్బంది.. లబ్దిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి నగదుగా అందజేస్తున్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజయనగరం జిల్లా చీపురుపల్లి నియోజకవర్గం రావివలస గ్రామంలో అక్కడ లబ్దిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు పంపిణీ చేపట్టారు. మరోవైపు పశ్చిమగోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. వృద్ధురాలికి పింఛన్ అందజేసి ఆమె యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి నిమ్మల రామానాయుడు మాట్లాడుతూ.. అసెంబ్లీ సమావేశాలకు జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ ఎమ్మెల్యేలు ముఖం చాటేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. అసెంబ్లీ నుంచి ఎస్కేప్, శాసనమండలికి వాకౌట్, రోడ్డుపై రప్పా రప్పా సంస్కృతి వైసీపీదని విమర్శించారు. 2029లో అధికారంలోకి వస్తే రాక్షసత్వం ప్రదర్శిస్తా మన్న వైసీపీ వ్యాఖ్యలను మంత్రి ఖండించారు. మానవత్వంతో పనిచేసే కూటమి ప్రభుత్వమా లేక రాక్షసత్వం గల వైసీపీనా అని ప్రజలు తేడా బేరీజు వేసుకోవాలన్నారు. జగన్.. ఓటమి నుంచి గుణపాఠం నేర్చుకోకుండా తప్పిదాలు చేస్తున్నారని తెలిపారు. పురాణకాలంలో యజ్ఞాలను అడ్డుకున్న రాక్షసుల్లా నేడు అభివృద్ధిని, మంచి కార్యక్రమాలను అడ్డుకునే దుష్టశక్తిగా వైసీపీ తయారైందంటూ మంత్రి నిమ్మల రామానాయుడు వ్యాఖ్యలు చేశారు.

# పొడి చెత్తను నివారించేందుకు స్వచ్ఛ రథం





## ఎంపీడీవో మేరీ, టిడిపి మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్

**కొత్తపల్లి – నంది పత్రిక:** గ్రామీణ ప్రాంతాలలో పొడి చెత్త నివారించేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథం వాహనాన్ని ప్రవేశపెట్టిందని ఎంపీడీవో మేరీ టీడీపీ మండల కన్వీనర్ లింగస్వామి గౌడ్ అన్నారు శనివారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహం వద్ద స్వచ్ఛ రథం వాహనన్నీ సొసైటీ చైర్మన్ నాగేశ్వరరావు యాదవ్ రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు అనంతరం మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో పొడి చెత్త నివారించేందుకు స్వచ్ఛ రథ వాహనం ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు స్వచ్ఛరథం ముఖ్య ఉద్దేశం గ్రామీణ ప్రాంతాల్లోని ఉపయోగం లేని పొడి చెత్త తీసుకొని కిరాణం సరుకులను ప్రజలకు అందివ్వడం ముఖ్య ఉద్దేశం అన్నారు పొడి చెత్తలో భాగంగా ఇనుము , పుస్తకలు ,అట్టపెట్టలు ప్లాస్టిక్ బాటిల్ గాజు బాటిల్, అల్యూమినియం ఇతర వస్తువులు పొడిచేత కిందికి వస్తాయి అన్నారు స్వచ్ఛ రథం వాహనంలో పొడి చెత్త ఇచ్చి వాటి స్థానాల్లో ఇంట్లోకి ఉపయోగపడే పప్పు నూనె బెల్లం షాంపులు, నిత్యవసర వస్తువులను తీసుకోవచ్చు అన్నారు దీని ద్వారా గ్రామీణ ప్రాంతంలో ప్లాస్టిక్ వ్యర్థాలను అరికట్టడానికి ఎంతగా ఉపయోగపడుతుందన్నారు ప్రజలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు మండలం లోని ప్రతి గ్రామంలో స్వచ్ఛ రథం వాహనం తిరుగుతుందన్నారు ఈ కార్యక్రమంలో ఈ ఓ ఆర్ డి సుబ్బారావు,మాజీ మండల కన్వీనర్లు నారపరెడ్డి, జెడ్.వెంకటరెడ్డి, టిడిపి నాయకులు, బుచ్చిరెడ్డి, శివారెడ్డి, జానకి రాముడు, మల్లారెడ్డిలు మరియు పంచాయతీ కార్యదర్శిలు, చిన్న స్వామి, పార్థసారథిలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# ఆదాయం, ఆరోగ్యం, భూసారమే ప్రధాన లక్ష్యాం గా

## ప్రకృతి వ్యవసాయం చేస్తూ ఆదర్శంగా నిలిచిన రైతు: పి. సూర్య నారాయణ..







**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** రసాయన రహిత సాగు – ఆరోగ్యకరమైన సమాజం:నంద్యాల జిల్లా, ప్యాపిలి మండలం హుస్సేనాపురం గ్రామానికి చెందిన పి. సూర్య నారాయణ అనే సాధారణ రైతు, నేడు అసాధారణ విజయంతో అందరి దృష్టిని ఆకర్షిస్తున్నారు. ఒకప్పుడు రసాయన ఎరువులు, పురుగుమందుల వాడకంతో పెరిగిన పెట్టుబడి ఖర్చులు, క్రమంగా తగ్గిన దిగుబడులు మరియు పదేపదే ఎదురయ్యే కుటుంబ ఆరోగ్య సమస్యలతో ఆయన సతమతమయ్యారు. 2011 నుండి 2015 వరకు చేసిన సాంప్రదాయ రసాయన వ్యవసాయం ఆయనకు చేదు అనుభవాలనే మిగిల్చింది. అయితే, యంసీఆర్‌పీ జయరామిరెడ్డి గారి మార్గదర్శకత్వం సూర్య నారాయణ జీవితాన్ని ఒక్కసారిగా మలుపు తిప్పింది. ప్రకృతితో కలిసి నడిస్తేనే ఆరోగ్యం, ఆదాయం లభిస్తాయని గ్రహించిన ఆయన, తన 1.2 ఎకరాల ఎర్ర నేలనే ప్రయోగశాలగా మార్చుకున్నారు.

**చిన్న అడుగు.. చక్కని లాభం:** తొలుత కేవలం 20 సెంట్ల మల్లె తోటలో 200 లీటర్ల ద్రవ జీవామృతాన్ని ఉపయోగించి ప్రయోగాత్మకంగా సాగు మొదలుపెట్టారు. అదే సమయంలో మిగిలిన భూమిలో రసాయన పద్ధతిని కొనసాగించారు. అయితే, ప్రకృతి వ్యవసాయ పద్ధతిలో పండించిన మల్లె పూలు ఎక్కువ రోజులు తాజాగా ఉండటం, నాణ్యత పెరగడం ఆయనను ఆశ్చర్యానికి గురిచేసింది. ఈ నమ్మకంతో 2017-18 నాటికి తన సాగును 2.20 ఎకరాలకు విస్తరించి లిల్లీ పూలను సాగు చేశారు. ద్రవ జీవామృతం, నీమాస్త్రం, దశపర్ణి కషాయం వంటి ప్రకృతి వనరులతో సిద్ధం చేసుకున్న కాషాయాలు, ద్రావణాలను 30 సార్లకు పైగా వాడటం వల్ల పురుగుల సమస్య తగ్గి, దిగుబడి అమాంతం పెరిగింది. ఫలితంగా మూడు ఏళ్ల కాలంలో కేవలం 3 లక్షల పెట్టుబడితో 10 లక్షల ఆదాయం పొంది, 7 లక్షల నికర లాభాన్ని ఆర్జించి అందరినీ ఆశ్చర్యపరిచారు.

**పీఎండీఎస్ విధానం: జీవవైవిధ్యంతో కూడిన సంపద:** ప్రస్తుతం 2025 ఖరీఫ్ సీజన్‌లో ఆయన పీఎండీఎస్ (ప్రీవీణా) విధానాన్ని అనుసరిస్తూ వేరుశెనగను ప్రధాన పంటగా సాగు చేస్తున్నారు. కేవలం ఒకే పంటకు పరిమితం కాకుండా కంది, అలసంద, టమోటా వంటి అంతర పంటలను, సరిహద్దు పంటలుగా జొన్న, మొక్కజొన్నలను సాగు చేస్తూ పొలాన్ని ఒక పచ్చని తోటలా మార్చారు. విత్తన శుద్ధి కోసం బీజామృతం, భూమిలో సూక్ష్మజీవుల వృద్ధి కోసం ఘన జీవామృతం వాడుతూ, పురుగుల నియంత్రణకు పసుపు-నీలి జిగురు అట్టలు, లింగాకర్ష బుట్టలు మరియు పక్షి స్థావరాలను ఏర్పాటు చేశారు. ఈ పద్ధతిలో 1.2 ఎకరాల్లో కేవలం 20 వేల రూపాయల పెట్టుబడితో 35 బస్తాల వేరుశెనగ దిగుబడి సాధించి 1,16,000 రూపాయల నికర లాభాన్ని పొందారు. అంటే ఆయన పెట్టిన ప్రతి రూపాయికి 6.3 రెట్ల లాభం రావడం ప్రకృతి వ్యవసాయం యొక్క గొప్పతనాన్ని చాటిచెబుతోంది.



**సామాజిక బాధ్యత.. భవిష్యత్ తరాలకు మార్గదర్శనం:** ఆయన విజయం కేవలం తన పొలానికే పరిమితం కాలేదు. తోటి రైతులకు సహాయం చేయాలనే తపనతో లక్ష రూపాయల పెట్టుబడితో 'నందీశ్వర బయో-ఇన్‌పుట్ రిసోర్స్ సెంటర్ (దీ=జ)' ను స్థాపించి, రైతులకు అవసరమైన ప్రకృతి సిద్ధ ఇన్‌పుట్లు మరియు మార్కెటింగ్ సహాయాన్ని అందిస్తున్నారు. ఆయన స్ఫూర్తితో గ్రామంలో మరో 10 మంది రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు అడుగులు వేశారు. 2021లో ప్రభుత్వం నుండి ఉత్తమ రైతు అవార్డు అందుకున్న ఆయన, "బావితరాలకు మంచి భూమిని అందించడమే రైతు నిజమైన సంపద" అని నమ్ముతారు. "చిన్నగా మొదలుపెట్టండి, సహనంతో కొనసాగండి – నేల, ఆరోగ్యం, జీవితం అన్నీ మారుతాయి" అనే ఆయన సందేశం నేడు వేలాది మంది రైతులకు దిక్సూచిగా నిలుస్తోంది.

# నంద్యాల ఐఎంఏ, కిమ్స్ ఆస్పత్రి ఆధ్వర్యంలో వైద్య సదస్సు



**సదస్సులో ప్రసంగించిన కర్నూలు కిమ్స్ ఆసుపత్రి వైద్యులు**

**మెదడు,వెన్నెముక శస్త్ర చికిత్సలో ఆధునిక విధానాల పై ప్రసంగించిన న్యూరోసర్జన్ డాక్టర్ సుమంత్ కుమార్**

**ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్సలో వినూత్న మార్పుల పై ప్రసంగించిన పల్మనాలజీ వైద్యులు డాక్టర్ యశోవర్ధన్, డాక్టర్ చిరంజీవి రెడ్డి**

**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** భారతీయ వైద్య సంఘం నంద్యాల శాఖ ఆధ్వర్యంలో, కర్నూలు కిమ్స్ ఆసుపత్రి సహకారంతో స్థానిక మధుమణి సమావేశ భవనంలో వైద్య సదస్సు నిర్వహించారు. నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ శ్రీనివాసరావు అధ్యక్షతన, కార్యదర్శి డాక్టర్ మహమ్మద్ రఫీ నిర్వహణలో జరిగిన ఈ సదస్సులో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ ఐ.ఎం.ఎ. కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ యాక్షన్ కమిటీ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ సదస్సు ప్రారంభించారు. కర్నూలు కిమ్స్ ఆసుపత్రి న్యూరో సర్జరీ వైద్యనిపుణులు డాక్టర్ సుమంత్ కుమార్ మెదడు, వెన్నెముక శస్త్ర చికిత్సలలో నూతన విధానాలపై ప్రసంగించగా, ఊపిరితిత్తుల వ్యాధుల చికిత్సలో వినూత్న మార్పులపై కర్నూలు కిమ్స్ ఆసుపత్రి పల్మనాలజీ వైద్యులు డాక్టర్ యశోవర్ధన్, డాక్టర్ చిరంజీవి రెడ్డి మల్టీమీడియా ప్రజెంటేషన్ ద్వారా ప్రసంగించారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ వైద్యులు తమ వైద్య పరిజ్ఞానాన్ని నిరంతరం మెరుగుపరుచుకుంటూ, కొత్తగా ఆవిష్కరించిన ఆధునిక వైద్య విధానాలపై అవగాహన పెంచుకోవడం ద్వారా ప్రజలకు మెరుగైన చికిత్సలు అందించడానికి అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా వక్తలను ఐఎంఏ నంద్యాల తరఫున జ్ఞాపికలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ నంద్యాల అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ శ్రీనివాసరావు,డాక్టర్ మహమ్మద్ రఫీ లతోపాటు ఐఎంఏ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ పనిల్ కుమార్, నంద్యాల ఐ ఎం ఎ మాజీ అధ్యక్షులు డాక్టర్ మధుసూదనరావు,రాష్ట్ర కమిటీ సభ్యులు డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి , అధిక సంఖ్యలో నంద్యాల వైద్యులు పాల్గొన్నారు.




## ప్రార్థనలకంటే ముందుకు వచ్చిన చేతులు పసిపాప ప్రాణానికి అండగా నిలిచిన కోనేటి మునికృష్ణ



**కాశినాయన, ఫిబ్రవరి 28 (నంది పత్రిక ):** "ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న" అనే మాటను అక్షరాలా నిజం చేశాడు కోనేటి మునికృష్ణ.మాటల్లో కాదుడ చేతల్లో చూపించాడు మానవత్వం అంటే ఏమిటి అనేది కడప జిల్లా శ్రీ అవధూత కాశినాయన మండలం కొండరాజుపల్లె గ్రామానికి చెందిన కోనేటి మునికృష్ణ అనే యువత 11 నెలల పసిపాప పునర్విక తీవ్ర అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న వెంటనే అతని గుండె కలిచివేసింది. "ఆ చిన్నారి ప్రాణం నిలవాలిడ మన చేతుల్లో ఏదైనా చేయాలి" అనే ఆలోచనతో ముందడుగు వేసాడు.తన స్నేహితులతో కలిసి మండల పరిధిలోని పలు గ్రామాల్లో తిరుగుతూ ఇంటింటా తిరిగి చిన్నచిన్న విరాళాలే అయినా సరే "పాపకు ఉపయోగపడాలి" అనే ఆశయంతో విరాళాలు సేకరించాడు.ఆ ప్రయత్నం ఫలితంగారూ.52274 విరాళం సమకూరింది.శుక్రవారం రోజున ఆ మొత్తాన్ని పసిపాప తండ్రి సురేష్‌కు కర్నూలులో అందజేయడం ద్వారాడమునికృష్ణ తన పేరు కన్నా మానవత్వాన్ని పెద్దదిగా నిలిపాడు.ఈ సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ "మునికృష్ణ ఒక్క వ్యక్తి కాదుడ ఒక ఉద్యమం.ఒకరి బాధను తన బాధగా భావించిన నిజమైన యువ నాయకుడు" అన్నారు.పదవులు లేకపోయినాడ ప్రచారం ఆశించకుండా ప్రాణాలు కాపాడాలనే తపనతో ముందుకు వచ్చిన మునికృష్ణకు, అతని మిత్రబృందానికి గ్రామమంతా అభినందనలు తెలిపింది.పునర్విక లాంటి ఎందరో చిన్నారులకు మునికృష్ణ లాంటి యువకులే దేవుళ్లు. ఇలాంటి మనుషులే సమాజానికి నిజమైన వెలుగు ఇలాంటి చేతులే ప్రార్థనల కంటే గొప్పవి..

# చైతన్య స్కూల్‌లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** రుద్రవరం మండలకేంద్రంలో గల చైతన్య ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని సర్ సి.వి. రామన్ చిత్రపటానికి పాఠశాల ప్రతినిధి జబ్బార్ మరియు హెడ్మాస్టర్ ప్రసాద్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జబ్బార్ మాట్లాడుతూ, సైన్స్ మానవ జీవితంలో ఎంతో కీలకమని, ప్రతి విద్యార్థి శాస్త్రీయ పరిజ్ఞానాన్ని పెంపొందించుకుని నిత్యజీవితంలో ఉపయోగపడేలా ఎదగాలని కోరారు. అనంతరం హెడ్మాస్టర్ ప్రసాద్ మాట్లాడుతూ, సర్ సి.వి. రామన్ 'రామన్ ఎఫెక్ట్' ను జాతికి అంకితం చేసిన ఈ రోజును దేశవ్యాప్తంగా సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటామని, ఆసియాలోనే మొట్టమొదటి నోబెల్ బహుమతి పొందిన ఆయన భారతరత్న అవార్డు గ్రహీతగా దేశానికి గర్వకారణమని కొనియాడారు. విద్యార్థులు శాస్త్రవేత్తల్లా ఆలోచించి నూతన ఆవిష్కరణలతో భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎక్స్పరిమెంట్లు అందరినీ ఆకట్టుకోగా, వారిని ఉపాధ్యాయులు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కైరుని సాబేగం, విజయలక్ష్మి, మహాలక్ష్మి, భాగ్యశ్రీ, షబానా, విజయ మాధవి, శ్రీవాణి, శ్రావణి మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పింఛన్ లబ్ది దారులకు పింఛన్ పంపిణీ.

## పింఛన్లు పంపిణీ చేసిన డోన్ ఎంఎల్ఏ కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి.



**బేతంచెర్ల ఫిబ్రవరి 28 ( నందిపత్రిక )** మార్చి 1 వతేది ఆదివారం సెలవు దినం కావడంతో, ఒక్క రోజు ముందుగానే శనివారం ఉదయం నుండే రాష్ట్ర మంతటా పండగ వాతావరణం లాగా జరుగుతున్న ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో భాగంగా,శనివారం బేతంచర్ల మండలంలోని ఎంబయి గ్రామములో డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేసి, ప్రజలతో మమేక మయ్యారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ ఎన్టీఆర్ భరోసా పథకం వల్ల వృద్ధులు, వికలాంగులు, నిరుపేదలు ఆర్థికంగా కొంత ఊరట పొందుతున్నారని తెలిపారు.ప్రతి పింఛన్ మీ భరోసా,ప్రతి రూపాయి మీ అండ,అని ఎమ్మెల్యే తెలిపారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రతి ఇంటికి చేర వేయడం తమ బాధ్యతగా భావిస్తున్నామని, ప్రజల సమస్యలు తీర్చడంలో ఎప్పుడూ ముందుంటామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు,మండల స్థాయి అధికారులు, టిడిపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.



# నంద్యాలలో ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్





**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )**

నంద్యాల టౌన్ 14 వ వార్డు సుద్దుల పేట లో వార్డ్ ఇంచార్జ్ అడ్వకేట్ ఖలీల్ ఆధ్వర్యంలో లబ్ధిదారుకు స్వయంగా ఇంటింటికి వెళ్లి పింఛన్ అందజేసిన రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ . ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ పింఛన్ పంపిణీ చేసినప్పుడు లబ్ధిదారుల కళ్ళల్లో ఆనందం కనిపించిందని అన్నారు . 200 రూపాయలు ఉన్న పెన్షన్ వేయి రూపాయలు చేసిన ఘనత చంద్రబాబు గారికే దక్కిందని అన్నారు ... అదేవిధంగా 1000/- రూపాయలు ఉన్న పెన్షన్ 2000/- చేసిన ఏకైక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారని అన్నారు గత ప్రభుత్వంలో 2000 ఉన్న పెన్షన్ ని 3000 పెంచుతూ ఐదు సంవత్సరాలు గడిపిన వైయస్ జగన్మోహన్ రెడ్డి మాట తప్పారని ... ఏట 250/-రు పెంచుతూ ప్రజలను నమ్మకద్రోహం చేశారని ... టిడిపి అధికారం చేపట్టిన వెంటనే అధినేత ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు చెప్పిన మాట ప్రకారం 3000/- రు పెన్షన్ ని 4000 పెంచుతూ అదేవిధంగా మూడు నెలల ముందే ప్రతి నెల 1000 రూపాయలు చొప్పున మొత్తం కలిపి 7000 రూపాయలు అధికారం చేపట్టిన మొదటి నెలలోనే పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. అలా ప్రతినెల 1వ తేదీనే పింఛన్ ఇవ్వడం జరుగుతుందని అలాగే ఒకటవ తేదీ ఆదివారం వస్తే 31వ తేదీనే వారికి పింఛన్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు . రాష్ట్రవ్యాప్తంగా పెన్షన్లు పంపిణీ కార్యక్రమంలో భాగంగా రేపు మార్చి 1 వ తేదీ ఆదివారం కావడంతో ఒకరోజు ముందే అంటే ఈరోజు 28 ఫిబ్రవరి 2026 వ తేదీన నంద్యాల సుద్దులపేట లో పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు .అలాగే నంద్యాలలో అన్ని వార్డులలో , అన్ని గ్రామాలలో ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ నాయకులు దగ్గరుండి లబ్ధిదారులకు పింఛన్ అందజేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు . అనంతరం పింఛన్ లబ్ధిదారులకు అల్పాహార విందును ఏర్పాటు చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ , జైలాన్ , సుధాకర్ , అంకాలు , ఎంబిటీ బాబు , కామిని మల్లికార్జున , ఎబినేజర్ , నాగేశ్వరరావు , వేణు , బుగ్గ రాముడు , సాయిరాం , వాకా వర ప్రసాద్, వేద సాయి , ఉప్పరి సురేష్ , పసుపులేటి నారాయణ , ఆర్డీవో విశ్వనాథ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు తదితరులు పాల్గొన్నారు







## ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు



**మద్రిపాడు ఫిబ్రవరి 28నంది పత్రిక :** జాతీయ సైన్స్ దినోత్సవాన్ని మద్రిపాడు మండలంలోని అన్ని పాఠశాలలలో ఎంతో ఘనంగా నిర్వహించడం జరిగింది.వివిధ రకాల విజ్ఞాన శాస్త్ర ప్రయోగాలు,ప్రాజెక్టులు ప్రదర్శించడం జరిగింది.క్విజ్ పోటీలలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను ప్రదర్శించడం జరిగింది.చుంచులూరు,కంప సముద్రం ఉన్నత పాఠశాలలలో ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్ ను మండల విద్యాశాఖ అధికారి తిరుపతయ్య సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ అభివృద్ధి విజ్ఞాన శాస్త్రంతోనే సాధ్యమని,విద్యార్థులు చిన్నప్పటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుని గొప్ప స్థాయికి ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు,ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా కుప్పం ఇంజినీరింగ్ కళాశాల 25 వసంతాల సిల్వర్ జూబ్లీ



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 28 :** బీసీఎన్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో కుప్పం ఇంజినీరింగ్ కళాశాల నాగాస్త్రా 2026 వార్షికోత్సవం, 25వ వసంతాల సిల్వర్ జూబ్లీ మహోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా బిసిఎన్ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ బి.సి నాగరాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు .సంస్థ చైర్మన్ డా. బి.సి. నాగరాజ్, వైస్ చైర్మన్ డా. ఎన్. సునీల్ రాజ్, సెక్రటరీ ఎన్. సాగర రాజ్, ప్రిన్సిపాల్ డా. ఎస్. సుధాకర్, బీసీఎన్ విద్యా సంస్థల కుటుంబ సభ్యులు సమిష్టిగా వేడుకలను విజయవంతంగా నిర్వహించారు. ఈ మహోత్సవానికి ప్రత్యేక అతిథిగా ప్రముఖ తెలుగు హీరోయిన్ మీనాక్షి చౌదరి విశిష్ట అతిథిగా హాజరయ్యారు. ఆమె సంక్రాంతికి వస్తున్నాం, లక్కీ భాస్కర్, గుంటూరు కారం, అనగనగా ఒక రాజు తదితర చిత్రాల్లో తన నటనతో విశేష గుర్తింపు పొందారు. కార్యక్రమంలో మాట్లాడుతూ విద్యార్థులు కేవలం మార్కులకే పరిమితం కాకుండా తమ ప్రతిభను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. చేసే పనిని ప్రేమతో చేస్తే ఏ పనిలోనైన విజయం సాధించడం చాలా సులభవంతం అవుతుందని చెప్పారు. వేడుకల సందర్భంగా అకాడమిక్ రంగంలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు నగదు బహుమతులు అందజేశారు. గత 25 సంవత్సరాలుగా కళాశాలకు అంకితభావంతో సేవలందిస్తున్న 11 మంది సిబ్బంది సభ్యులను సత్కరించి వారి సేవలను స్మరించుకున్నారు. టెక్నికల్, నాన్-టెక్నికల్ ఈవెంట్లలో విజేతలైన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. వివిధ విభాగాల్లో నిర్వహించిన పోటీల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు వేదికపై నృత్య ప్రదర్శనలు, సంగీత కార్యక్రమాలు, సాంస్కృతిక ప్రదర్శనలతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు.

# మెడికల్, ఫార్మా మాఫియా దోపిడీని అరికట్టండి - సీపీఐ

### జిల్లాలో ఔషధాల పేరుతో నకిలీ మందులు అమ్ముతున్న మెడికల్ షాపులపై దాడులు జరపాలి.సిపిఐ



**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలో మెడికల్, ఫార్మా మాఫియా సాగిస్తున్న అక్రమాలను అరికట్టాలని. ఔషధాల పేరుతో నకిలీ మందుల అమ్ముతున్న మెడికల్ షాపులపై దాడులు నిర్వహిం చాలని డిమాండ్ చేస్తూ సిపిఐ రాష్ట్ర సమితి మేరకు శనివారం జిల్లా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ కి జిల్లా డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయంలోని అధికారులను కలిసి వినతిపత్రం అందజేయడం జరిగిందని ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బావా ఫక్రుద్దీన్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి జి నాగరాముడు సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి భూమని శ్రీనివాసులు ఏఐటీయూసీ పట్టణ కార్యదర్శి డి శ్రీనివాసులు ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య జిల్లా నాయకులు తుపాకుల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి బాబా ఫక్రుద్దీన్ మాట్లాడుతూ, మెడికల్ రంగంలో మాఫియా రాజ్యమేలుతోందని, సామాన్య ప్రజల సంపాదనలో అధికభాగం విద్య, వైద్యానికే ఖర్చవుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాల నిర్లక్ష్యం కారణంగా క్షేత్రస్థాయి నుంచి పైస్థాయి వరకు అవినీతి తాండవిస్తోందని, ప్రైవేట్ ఆసుపత్రులు మందులు, పరీక్షల పేరుతో రోగులను నిలువు దోపిడీ చేస్తున్నాయని విమర్శించారు. ప్రభుత్వ మెడికల్ కళాశాలలను ప్రైవేట్ వ్యక్తులకు అప్పగించి, వారికి వత్తాసు పలకడం దారుణమని మండిపడ్డారు. ముఖ్యంగా మెడికల్ షాపులు, ఏజెన్సీల నుంచి అధికారులు నెలవారీగా భారీగా వసూలు చేస్తున్నారని, దీనివల్ల నకిలీ, నాణ్యత లేని మందుల తనిఖీలు నిలిచిపోయాయని వారు ఆరోపించారు. అర్హత కలిగిన ఫార్మసిస్టులు లేకుండా ఫార్మసీలు నడపడం, రద్దు అయిన సర్టిఫికెట్లపై లైసెన్సులు జారీ చేయడం, ఒకే ప్రాంగణంలో ద్వంద్వ రిటైల్ & హోల్సేల్ లైసెన్సుల వంటి అక్రమాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రైవేట్ ఆసుపత్రులు ఎంఆర్పి కంటే 3-4 రెట్లు అధిక ధరలకు మందులు విక్రయిస్తూ, రోగులకు అనవసరమైన పరీక్షలను బలవంతంగా రుద్దుతున్నాయని వారు ఆరోపించారు. ఫార్మ్-డి వైద్యుల వంటి క్లినికల్ ఫార్మసిస్ట్ల సేవలను వినియోగించుకుంటే మందుల వాడకంలో హేతుబద్ధత ఉంటుందని, కానీ మాఫియాను రక్షించే రాజకీయ శక్తులు వారిని అడ్డుకుంటున్నాయని విమర్శించారు. విద్య, వైద్య రంగాలను ప్రభుత్వమే బాధ్యతగా నిర్వహించి, నాణ్యమైన వైద్యం ఉచితంగా అందించాలని, లేనిపక్షంలో ప్రజా సంఘాలు, రాజకీయ పార్టీలతో కలిసి పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని వారు హెచ్చరించారు.

## ఆపదలో అండగా.. స్నేహానికి నిలువెత్తు సాక్ష్యంగా రుద్రవరం పూర్వ విద్యార్థులు!



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** రుద్రవరం కన్యకా పరమేశ్వరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 2002-2007 బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆపదలో ఉన్న తమ తోటి స్నేహితురాలికి ఆర్థిక సాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. మాచినేనిపల్లెకు చెందిన తమ సహాధ్యాయి లక్ష్మి కుమారుడు ప్రమాదవశాత్తు కాలు విరిగి ఆపరేషన్ కోసం ఇబ్బంది పడుతున్నారని తెలుసుకున్న మిత్ర బృందం, వెంటనే స్పందించి తమ వంతుగా రూ. 20,500 నగదును అందజేశారు. రోజువారీ కూలీగా పనిచేసే లక్ష్మి భర్తకు అంత పెద్ద మొత్తంలో వైద్య ఖర్చులు భరించడం కష్టతరమైన తరుణంలో, ఈ పూర్వ విద్యార్థుల సమూహం అండగా నిలిచింది. ముఖ్యంగా గతంలో కేవలం అబ్బాయిలే ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాల్గొనగా, ఈసారి ఇటీవల జరిగిన ఆత్మీయ సమ్మేళనం స్ఫూర్తితో అమ్మాయిలు కూడా పెద్ద ఎత్తున ముందుకు వచ్చి ఆర్థిక సాయం అందించడం విశేషం. గతంలో కూడా తమ బ్యాచ్‌కు చెందిన సుమారు 15 మంది మిత్రులకు వివిధ సందర్భాల్లో అండగా నిలిచిన ఈ విద్యార్థులు, ఆపదలో ఆదుకునేవాడే నిజమైన మిత్రుడని నిరూపిస్తూ పలువురికి ఆదర్శంగా నిలుస్తున్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ అసిస్టెంట్ వలి, పూర్వ విద్యార్థులు పద్మజ, చౌడయ్య, నాగేంద్ర, పాములేటి, మస్తాన్, హుసేని, కాశీం, నరసింహ, జగన్ తదితరులు పాల్గొన్నారు.


# ఘనంగా జాతీయ విజ్ఞాన దినోత్సవం



### సుస్థిర అభివృద్ధి కోసం శాస్త్రం మరియు సాంకేతికతలో ఆవిష్కరణలు

### విద్యార్థుల సృజనాత్మక ప్రదర్శనలు

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాలకు చెందిన సంతిరామ్ ఇంజినీరింగ్ కళాశాల (స్వయం ప్రతిపత్తి) లో ఫిబ్రవరి 28న జాతీయ విజ్ఞాన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సంవత్సరం థీమ్ “సుస్థిర అభివృద్ధి కోసం శాస్త్రం మరియు సాంకేతికతలో ఆవిష్కరణలు” గా నిర్వహించబడింది. విద్యార్థులు శాస్త్ర సాంకేతిక రంగాల్లో తమ ప్రతిభను చాటుతూ పలు ఆవిష్కరణాత్మక నమూనాలు, ప్రాజెక్టులను ప్రదర్శించారు.ఈ సందర్భంగా నిర్వహించిన సైన్స్ ప్రదర్శనలు, నమూనా ఎగ్జిబిషన్, పరిశోధనా పత్రాల సమర్పణ కార్యక్రమాల్లో వివిధ విభాగాల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ముఖ్యంగా కృత్రిమ మేధస్సు మరియు యంత్ర అభ్యాసం (ఏఐఎంఎల్), ఎలక్ట్రానిక్స్ మరియు కమ్యూనికేషన్ ఇంజినీరింగ్ (ఈసీఈ), కంప్యూటర్ సైన్స్ మరియు ఇంజినీరింగ్ (సీఎస్ఈ), డేటా సైన్స్ విభాగాల విద్యార్థులు సుస్థిర అభివృద్ధికి తోడ్పడే ప్రాజెక్టులను ప్రదర్శించి న్యాయనిర్ణేతల ప్రశంసలు అందుకున్నారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.వి. సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జాతీయ విజ్ఞాన దినోత్సవం ప్రాముఖ్యతను వివరించారు.భారత ప్రఖ్యాత శాస్త్రవేత్త డాక్టర్ సి.వి. రామన్ “రమన్ ప్రభావం” ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న ఈ దినోత్సవాన్ని జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యార్థులు పరిశోధన మరియు ఆవిష్కరణల పట్ల ఆసక్తి పెంపొందించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమానికి కన్వీనర్‌గా డాక్టర్ బి. శేషయ్య (మౌలిక శాస్త్రాల విభాగాధిపతి) వ్యవహరించగా,ఈవెంట్ సమన్వయకర్తలుగా డాక్టర్ ఎస్. అల్లాహుద్దీన్ (భౌతిక శాస్త్ర విభాగం), డాక్టర్ ఎస్. జీలాని బాషా (రసాయన శాస్త్ర విభాగం) సేవలందించారు. అదనంగా నిర్వహణ కమిటీలోడాక్టర్ బి. హారిత ,ఆర్. రమాదేవి ,డాక్టర్ ఎం. రవి శంకర్ రెడ్డి ,లిఖిత సహకరించారు.



విభాగాధిపతులు మరియు అధ్యాపకులు విద్యార్థులను అభినందిస్తూ భవిష్యత్తులో మరిన్ని జాతీయ, అంతర్జాతీయ స్థాయి శాస్త్ర పోటీల్లో పాల్గొని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం కళాశాలలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే వేదికగా నిలిచి విజయవంతంగా ముగిసింది.

## విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాల జిల్లాలోని శాంతిరామ్ ఇంజినీరింగ్ కాలేజీ ప్రాంగణంలో మహిళా సాధికారత సెల్ ఆధ్వర్యంలో “ప్లాస్టిక్ వేస్ట్ టు బెస్ట్ ట్రాన్స్‌ఫార్మింగ్ వేస్ట్ ఇన్‌టు వండర్స్” అనే సృజనాత్మక పోటీ ఘనంగా నిర్వహించబడింది.కాలేజీ ప్రిన్సిపాల్ డా. ఎం.వి. సుబ్రహ్మణ్యం ముఖ్య అతిథిగా పాల్గొని కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ పోటీకి న్యాయనిర్ణేతలుగా డా. కె. నీరజా రాణి మరియు డా. ఎన్. రామా దేవి వ్యవహరించారు. కార్యక్రమ సమన్వయకర్తగా మిసెస్ వి. నాగమణి బాధ్యతలు నిర్వహించగా, స్టూడెంట్ చైర్ పి. స్వేత సహకారం అందించారు.విద్యార్థులు ప్లాస్టిక్ వ్యర్థ పదార్థాలతో తయారు చేసిన వినూత్న ప్రాజెక్టులు, ఉపయోగకరమైన వస్తువులు మరియు కళాకృతులను ప్రదర్శించారు. ప్రదర్శించిన ప్రాజెక్టులను పరిశీలించిన న్యాయనిర్ణేతలు సృజనాత్మకత, వినూత్నత, ఉపయోగకరత మరియు పర్యావరణ పరిరక్షణ అంశాలను ఆధారంగా తీసుకుని మొదటి మరియు రెండవ బహుమతులను ఎంపిక చేశారు.ఈ కార్యక్రమం ద్వారా పర్యావరణ పరిరక్షణపై అవగాహన పెంపొందించడమే కాకుండా, విద్యార్థుల్లో వ్యాపార దృక్పథం మరియు సృజనాత్మకతను అభివృద్ధి చేయడమే లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.ఈ పోటీ ప్లాస్టిక్ వ్యర్థాలను ఉపయోగకరమైన వస్తువులుగా మార్చే దిశగా విద్యార్థులకు ప్రేరణనిచ్చి, భవిష్యత్తులో స్టార్ట్-అప్ అవకాశాలకు మార్గం సుగమం చేసింది.



# కుందూ నది కరకట్ట గ్రావెల్ ను అక్రమంగా తరలిస్తున్న వాహనాలను అడ్డుకున్న ప్రజాసంఘాలు





## కుందూ నది దిగవనున్న గ్రామాలు వరదలకు కొట్టుకపోయిన స్థానిక ప్రజాప్రతినిధులకు పట్టదు... సిపిఐ సుధాకర్

**బనగానపల్లె ఫిబ్రవరి 28 నంది పత్రిక** కుందూనదిపై కరకట్టలుగా పోసిన గ్రావెల్ను అక్రమంగా తరలిస్తున్న జాతీయ రహదారి నిర్మాణ కాంట్రాక్టర్ వాహనాలను శనివారము ప్రజాసంఘాల నాయకులు అడ్డుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రాయలసీమ ఎత్తిపోతల పథకం కింద చేపట్టిన కుందూ నది విస్తరణలో భాగంగా నది వెడల్పు పనులలో వచ్చిన గ్రావెల్ను నదికి ఇరువైపులా కరకట్టలుగా పోయడం జరిగినది.నది లో నీరు ఎక్కువ ఉన్నప్పటికీ గ్రామాల్లోకి నీరు చేరకుండా వరద రాకుండ నదికి ఇరువైపులా కరకట్టలుగా నది లో తీసిన గ్రావెల్ మట్టిని పోశారు. అయితే గత కొద్ది నెలల క్రితం జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న అనంతపురం జిల్లాకు చెందిన అధికార పార్టీ ఎమ్మెల్యే కుందు నది మీద ఉన్నటువంటి కరకట్టలను ఖాళీ చేస్తూ రోడ్డు పనులకు వాడుతున్నాడు దీన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నట్లు పేర్కొన్నారు ఈ మేరకు శనివారము వారు నది కరకట్ట వెంబడి వెళ్లి గ్రావెల్ను తోలకుండా అడ్డుకున్నారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా నాయకులు సుధాకర్ మాట్లాడుతూ నది మీద ఉన్నటువంటి కరకట్టలను ఇష్టా రాజ్యాంగ తొలి చదును చేయడం వల్ల కుందూ నది వరద సమయంలో దిగనున్న గ్రామాలు భీమునిపాడు కంప మల్ల,క్రిష్టిపాడు పొట్టిపాడు గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకుంటాయని గతంలో వరదల సమయంలో ఈ గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకోవడంతోనే గత ప్రభుత్వ హయాంలో గ్రామాల్లోకి వరద రాకుండా ఇరువైపులా కరకట్టలను పోయడం జరిగిందని అయితే జాతీయ రహదారి నిర్మాణ పనులు చేపడుతున్న అనంతపురం జిల్లాకు చెందిన ఓ ప్రజా ప్రతినిధి నదికి ఇరువైపుల పోసిన కరకట్టలను రోడ్డు పనులకు వాడుతూ నదినికి ఎటువంటి కట్ట లేకుండా చేస్తున్నారని ఇది దారుణమని దీనివల్ల నది వరదల సమయంలో గ్రామాలు పంట పొలాలు నీటి మునకకు గురి అవుతాయని అందుకే గ్రావెల్ను తరలించకుండా అడ్డుకుంటున్నామని తెలిపారు. ఇంత జరుగుతున్న నది వెంబడి ఉన్న కరకట్టలను ఓ కాంట్రాక్టర్ ఇష్టారాజ్యంగా దోచుకుపోతున్నప్పటికీ స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు ఎవరు దీనిపై స్పందించకపోవడం దారుణమని అన్నారు. కార్యక్రమంలో రాయలసీమ స్టూడెంట్ యూనియన్ ఫెడరేషన్ అధ్యక్షులు బందెల ఓబులేసు బనగానపల్లె నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జి గూటం బాలు యాదవ్ ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు.



**బేతంచెర్ల ఫిబ్రవరి 28 ( నంది పత్రిక ).** బేతంచెర్ల మండలం గోరుమానకొండ గ్రామ పరిధిలోగల ఎపి. మోడల్ స్కూల్ నందు,సర్ సి.వి.రామన్ జన్మదినం సందర్భంగా జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. విద్యార్థులు తయారుచేసిన అగ్నిపర్వత, భూకంప, వాతావరణ ,పర్యావరణ, నూతన వ్యవసాయ,బిందు సేద్యం , వంటి వివిధ రకాల సైన్స్ నమూనాలతో అనేకమంది ఆశ్చర్య పరచడం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మరియ దాస్ మాట్లాడుతూ 1928 లో సర్ సి.వి రామన్ కనిపెట్టినటువంటి "కాంతి పరిక్షేపణ" సిద్ధాంతం ప్రపంచ ప్రఖ్యాతి గాంచి విశ్వవ్యాప్తమైందని, ఈ సిద్ధాంతాన్ని గుర్తిస్తూ 1930 సంవత్సరంలో ఆయనకు సైన్స్ విభాగంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన నోబెల్ బహుమతి లభించడం జరిగిందని, భవిష్యత్తులో ప్రతి విద్యార్థి నూతన ఆవిష్కరణ చేస్తూ శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాన్ని భారతదేశ నుంచి విశ్వవ్యాప్తం చేస్తూ భారతదేశ ప్రగతిని అంతర్జాతీయంగా ప్రకటించడం కోసం తమ ఆలోచనలకు పదును పెట్టాలని చిన్ననాటి నుంచే శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకుంటూ సైన్స్ ఉపాధ్యాయుల ద్వారా పరిశోధనలపై అవగాహన పెంచుకుంటూ అడుగులు ముందుకు వేస్తే ఒక సివి రామన్ ,ఒక ఏ.పీ.జే .అబ్దుల్ కలాం,ఎం. ఎస్ స్వామినాథం లాంటి గొప్ప గొప్ప శాస్త్రవేత్తలు ఈ పాఠశాల నుంచి తయారవుతారని దీనికోసం ప్రతి విద్యార్థి తన సమయాన్ని కేటాయిస్తూ విద్యాబోధన కొనసాగించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ గంగుల నాగరాజు సైన్స్ ఉపాధ్యాయులు విజయ భాస్కర్, రాజేశ్వరి, ఈశ్వరి, చినరంగమ్మ మొదలవారు పాల్గొన్నారు.



# పోలిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్ లో ఆపరేషన్ చిన్నారి తల్లి

## గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించిన ఎస్సై శ్రీనివాసరావు.

**మర్రిపాడు ఫిబ్రవరి 28నంది పత్రిక :** ఆపరేషన్ చిన్నారి తల్లి కార్యక్రమంలో భాగంగా శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా మర్రిపాడు మండలం పోలిరెడ్డిపల్లి జడ్పీ హైస్కూల్‌ను ఎస్ఐ కాసుల శ్రీనివాసరావు సందర్శించారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైబర్ నేరాలపై, గుడ్ టచ్‌బ్యాడ్ టచ్ అంశాలపై అవగాహన కల్పించారు. బాలికలను ఎవరైనా వేధించినా, స్కూల్ పరిసరాల్లో మద్యం సేవించిన ఘటనలు గమనించిన వెంటనే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. విద్యార్థులు ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేయాలని, పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని ఆయన హామీ ఇచ్చారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎస్ఐ భోజనం చేశారు.





# మాస్టర్ పబ్లిక్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . (నంది పత్రిక ):**నంద్యాల నడిగడ్డలోని మాస్టర్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించడం జరిగిందని స్కూల్ కరస్పాండెంట్ హాలీమా పర్ల తెలిపారు.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా విద్యాశాఖ జిల్లా సైన్స్ కోఆర్డినేటర్ సుబ్బారెడ్డి , జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి వజ్రాల శ్రీకాంత్ రెడ్డి , రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల తదితరులు ముఖ్య అతిథులుగా హాజరై సర్ సివి రామన్ చిత్రపటానికి, శాస్త్రవేత్తల పూలమాలలు వేసి నివాళు లర్పించి మాస్టర్ విద్యార్థులు ఏర్పాటుచేసిన సైన్స్ ఎగ్జిబిషన్లో ప్రారంభించారు.ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ శాస్త్రవేత్త సర్ సివి రామన్ రామన్ ఎఫెక్ట్ ఫిబ్రవరి 28న కనుగొనడం జరిగిందని అప్పటినుండి జాతీయ సైన్స్ దినోత్సవం ప్రతి సంవత్సరము ఫిబ్రవరి 28న నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు.అలాగే శాస్త్రవేత్తలను మహనీయులను పిల్లలకు గుర్తు చేయడము చాలా మంచి పరిణామమని శాస్త్రవేత్తల జీవిత చరిత్రలు పిల్లలకు తెలియజేయడం ద్వారా వారు స్ఫూర్తి పొంది దేశానికి ఉపయోగపడే గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదిగే అవకాశం ఉందన్నారు.పలు అంశాలపై మాస్టర్ విద్యార్థులు ప్రదర్శించిన సైన్స్ ఎగ్జిబిషన్ ను తిలకించి అభినందించారు.ఈ సందర్భంగా ముఖ్య అతిథులను ఘనంగా సత్కరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎంజేపీ గురుకులంలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

## విద్యార్థులకు శాస్త్రీయ విజ్ఞానం అవసరం ప్రిన్సిపాల్ స్రవంతి

**పఠాన్ చెరు, ఫిబ్రవరి 28** పఠాన్ చెరు మండలంలోని చిన్న కంజర్ల గ్రామంలో గల మహాత్మా జ్యోతిబాపూలే గురుకుల పాఠశాల, కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా గురుకుల ప్రిన్సిపాల్ బి. స్రవంతి మాట్లాడుతూ..విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక,పరిజ్ఞానం,వైపు దృష్టిని సాదించాలని సూచించారు. సమాజంలో వస్తున్నా ఆధునిక , సాంకేతిక మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడూ విద్యార్థులు చదువుతో శాస్త్రీయ విజ్ఞానం పట్ల అవగాహన పెంచుకోవాలని, ప్రయోగశాలలు ప్రజలకు ఉపయోపడే విధంగా ఉండాలని అన్నారు.1928లో భారత భౌతిక శాస్త్రవేత్త సి.వి రామన్ ఎఫెక్ట్ ఆవిష్కరణకు గుర్తుగా ప్రతి సంవత్సరం ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్నిజరుపుకుంటామని తెలియజేశారు.ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్స్ సంబంధిత అంశాల పై పోటీలను నిర్వహించి బహుమతులను విద్యార్థులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు దశరథ్ అనిల్,అమ్రీన్ అపర్ణ శ్రీ లక్ష్మి మహేష్ సురేష్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ఘనంగా అకాడెమిక్ ఎక్స్‌పో





**నంద్యాల ప్రతినిధి. ఫిబ్రవరి 28 . (నంది పత్రిక ):** నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో అకాడెమిక్ ఎక్స్‌పో 2026 కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా మరియు వైభవంగా నిర్వహించారు. నర్సరీ నుండి 9వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థులందరూ ఎంతో ఉత్సాహంగా పాల్గొని వివిధ రకాల వినూత్న ప్రదర్శనలను ఏర్పాటు చేశారు.విద్యార్థులు తమ ప్రదర్శనల గురించి స్పష్టంగా, ఆత్మవిశ్వాసంతో వివరణ ఇవ్వడం అందరినీ ఆకట్టుకుంది. వారి ప్రతిభ, జ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు ఈ ఎక్స్‌పోలో స్పష్టంగా ప్రతిబింబించాయి.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన డా. ఎ. సురేఖ ఎండి (మైక్రో), ప్రిన్సిపాల్, గవర్నమెంట్ మెడికల్ కాలేజ్, డా. ఎ. అరుణ కుమారి , ఎంబీబీఎస్ డీజీవో ఫేజ్ చైర్మన్, నెరవాటి మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ విద్యార్థుల ప్రతిభను ఎంతో ప్రశంసించి, ఇలాంటి అద్భుతమైన కార్యక్రమాన్ని నిర్వహించిన ఉపాధ్యాయులు మరియు పాఠశాల యాజమాన్యాన్ని అభినం దించారు. పాఠశాల చైర్మన్ ఆనంద్ గుప్తా , కరస్పాండెంట్ రోహిత్ , ప్రిన్సిపాల్ మొమిన్ ఫరాయతుల్లా కూడా విద్యార్థులు, తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల కృషిని ప్రశంసించారు. అందరి సమిష్టి కృషి, ఐకమత్యం వల్లే ఇలాంటి విజయవంతమైన కార్యక్రమం సాధ్యమైందని తెలిపారు.ఈ అకాడెమిక్ ఎక్స్‌పో పాఠశాల ప్రత్యేకతను ప్రతిబింబిస్తూ, విద్యార్థుల సమగ్ర అభివృద్ధి కోసం నెరవాటి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని మరోసారి నిరూపించింది.



# భక్తులతో పరవశించిన శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడి

## భక్తులకు అన్నప్రసాదాలు ఏర్పాటు చేసిన ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి, నాగేంద్ర

**సిరివెళ్ల ( నంది పత్రిక)** సిరివెళ్ల మండలంలోని మహాదేవపురం పొలిమేరలో గల గిద్దలూరు రహదారిలో వెలిసినటువంటి శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నట్లు ఆలయ ఈవో సాయి జయచంద్రా రెడ్డి,టిడిపి నాయకుడు నాగేంద్ర తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ సర్వ లక్ష్మీ నరసింహ స్వామి గుడికి శనివారం భక్తులు పలు జిల్లాల నుంచి పోటెత్తారు భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తూ,ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావు లేకుండా చేసి దర్శనానికి వచ్చిన భక్తులకు రాజేశ్వరి గ్రూపు సభ్యులు స్వామివారి సేవకు పాల్గొని అన్న ప్రసాదాలను ఏర్పాటు చేసినట్లు ఆలయ ఈవో సాయి జయచంద్ర రెడ్డి టిడిపి నేత నాగేంద్ర ఆలయ ప్రధాన అర్చకుడు పవన్ కుమార్ శర్మ, రంగనాయకులు, కృష్ణ అదేవిధంగా ఆలయ సిబ్బంది చిన్న,మధు,పాములేటి, పాల్గొన్నారు.





## నంద్యాల నియోజకవర్గ ఆర్య వైశ్య సామాజిక వర్గ మహిళలకు 25 మంది గ్రూప్ కు 5 లక్షల వడ్డీ లేని రుణాలు..



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** గత కొద్ది నెలలుగా నంద్యాల ప్రాంత వాస్తవ్యులు, నంద్యాల ముద్దు బిడ్డ,ప్రముఖ పారిశ్రామికవేత్త, సామాజికవేత్త శ్రీ గోళ్ళ రాజేష్ నిర్వహిస్తున్న ఎన్నో సంక్షేమ, సామాజిక కార్యక్రమాలు ప్రజలందరికీ తెలిసినదే..ఆయన చేస్తున్న సేవా కార్యక్రమాలు,ప్రతి పథకాలు, నిరంతరంగా కొనసాగుతూ నంద్యాల ప్రజలకు చేరువగా ఉండటం ప్రజలు వాటిని స్వాగతించడం హర్షించ తగ్గ విషయం అని తెలియజేసేందుకు చాలా సంతోషిస్తున్నాము. అందులో భాగంగా నేడు మరో అడుగు ముందుకు వేస్తు తన సామాజిక వర్గానికి చెందిన ఆర్యవైశ్యుడిగా తమ వారికి కూడా.తనవంతు సేవ చేయాలని సదుద్దేశంతో ఆర్యవైశ్యుల మహిళా లోకానికి చిరుకానుకగా వడ్డీ లేని రుణాలు 25 మంది కలిపి ఒక బ్యాచ్ గా వారికి ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలి అని నిర్ణయించుకోవడం జరిగినది. కావున పొదుపు, లేదా ఇతర ఎలాంటి గ్రూపుల సహకారం లేని ఆర్యవైశ్య సోదరీమణులు 25 మంది మహిళలుకు 5,00000 లక్షల వడ్డీ లేని రుణాలను అందించనున్నారు.తమ అప్లికేషన్లు..ఆధార్ కార్డ్ , బ్యాంక్ ఫ్రెంట్ పేజ్ జిరాక్స్,ఓటరు కార్డు జిరాక్స్ రెండు ఫోటోలు,ఇవ్వవలసిందిగా కోరుచున్నాము.

**గమనిక..!** ఈ పథకం కేవలం నంద్యాల నియోజకవర్గ మహిళలలకు మాత్రమే..

## మామిడి చెట్లు నరికివేత





**బండి ఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 28:** బండి ఆత్మకూరు మండల పరిధిలో ఉన్న చిన్నదేవలాపురం గ్రామంలో ఫుల్గారి నాగేశ్వర్ రెడ్డి అనే రైతుకు సంబంధించిన మామిడి చెట్లు నరికివేతకు గురయ్యాయి. తనకు సంబంధించిన 21 సెంట్ల స్థలంలో 21 మామిడి చెట్లను నాటడం జరిగిందని బాధితుడు నాగేశ్వరరెడ్డి పేర్కొన్నారు. నాలుగు సంవత్సరాలు వయసు కలిగిన ఈ మామిడి మొక్కలను అదే గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు గొడ్డలితో నరికి వేశారని బాధితుడు పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు ఎస్ఐ జగన్మోహన్ ఈ విషయంపై విచారణ జరపమని సంబంధిత ఏఎస్ఐని ఆదేశించిన మేరకు, శనివారం ఏఎస్ఐ భాష మరో కానిస్టేబుల్ తో కలిసి మామిడి చెట్లు నరికివేతకు గురైన స్థలాన్ని పరిశీలించారు. ఈ విషయంపై పోలీసులు విచారణ జరుపుతూ ఉన్నారు.

## మున్సిపల్ హైస్కూల్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన మంత్రి ఎన్ఎండి ఫరూక్

**పదవ తరగతి విద్యార్థులకు ఆల్ ది బెస్ట్ చెప్పిన మంత్రి ఫరూక్**

**పురపాలక పాఠశాల విద్యార్థులకు భారీ బహుమతి ప్రకటన 585 మార్కులు సాధిస్తే 3 గ్రాముల బంగారు బహుమతి ప్రకటించిన మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ శనివారం నంద్యాల టేక్కేలోని పురపాలక ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పాఠశాలలోని వసతులను, విద్యాబోధనను క్షుణ్ణంగా పరిశీలించారు. పాఠశాల సందర్శనలో భాగంగా మంత్రి ఫరూక్ మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన, పౌష్టికాహారాన్ని అందించాలని, భోజనం విషయంలో ఎటువంటి లోపాలు ఉండకూడదని అక్కడి సిబ్బందిని ఆదేశించారు. త్వరలో జరగనున్న పదవ తరగతి వార్షిక పరీక్షల నేపథ్యంలో, మంత్రి ఫరూక్ గారు విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు విద్యార్థులను పలకరించి, పరీక్షలకు సిద్ధమవుతున్న తీరును అడిగి తెలుసుకున్నారు. ఆత్మవిశ్వాసంతో పరీక్షలు రాసి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ వారికి 'ఆల్ ది బెస్ట్' తెలియజేశారు. ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ విద్యార్థుల్లో పోటీతత్వాన్ని, పట్టుదలను పెంచేందుకు మంత్రి ఫరూక్ ఒక అద్భుతమైన ప్రకటన చేశానని తెలిపారు . "నంద్యాల నియోజకవర్గంలోని పురపాలక ఉన్నత పాఠశాలలో చదువుతూ, 2026 పదవ తరగతి ఫలితాల్లో 585 మార్కులు సాధించిన విద్యార్థుల్లో ఒకరికి (మహిళా విద్యార్థినికి) 3 గ్రాముల బంగారాన్ని బహుమతిగా అందజేస్తాం." అని తెలిపారు . ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలకు తీసిపోని విధంగా ప్రతిభ చాటాలనే ఉద్దేశంతోనే ఈ బహుమతిని ప్రకటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం మరియు టిడిపి రాష్ట్ర కార్యదర్శి రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , నీటి సంఘాల చైర్మన్ చాబోలు ఇలియాస్ , అడ్వకేట్ ఖలీల్, జైలాన్ , సుధాకర్ , అంకాలు , ఎంబిటీ బాబు , కామిని మల్లికార్జున , ఎబినేజర్ , నాగేశ్వరరావు , షేక్ మహమ్మద్ రఫీ (మున్నా), వేణు , బుగ్గ రాముడు , సాయిరాం , వాకా వర ప్రసాద్, వేద సాయి , ఉప్పరి సురేష్ , మాజీ కౌన్సిలర్ కృపాకర్, పసుపులేటి నారాయణ , ఆర్డీవో విశ్వనాథ్ , నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న , నంద్యాల ఎమ్మార్వో శ్రీనివాసులు మరియు మున్సిపల్ అధికారులు , సచివాలయ సిబ్బంది , టిడిపి నాయకులకు , కార్యకర్తలకు , అభిమానులకు , ప్రజలలు పాల్గొన్నారు



## "మాయమాటలతో రైతుల భూములు సోలార్ కంపెనీకి అప్పగింపుడ ప్రశ్నించిన రైతులపై బైండోవర్ కేసులు!"



**పోరుమామిళ్ల ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** పోరుమామిళ్ల రెవెన్యూ పరిధిలో మొత్తం 676.180 ఎకరాల భూమి ఉండగా, అందులో 50 ఎకరాలను మెగా సోలార్ కంపెనీకి అప్పగించినట్లు బాధిత రైతులు ఆరోపిస్తున్నారు. ఈ భూముల్లో గత కొన్నేళ్లుగా పలువురు రైతులు సాగు చేస్తూ, మామిడి చెట్లు తదితర పంటలు వేసుకొని జీవనాధారంగా ఆధారపడుతున్నారు. ఈ భూముల్లో సాగు చేస్తున్న వారిలో బొజ్జ సుబ్బరాయుడు, మునెయ్య తదితరులు ఉన్నారు. భూముల వ్యవహారంపై ఎమ్మార్వోను కలిసి తమకు న్యాయం చేయాలని విన్నవించుకున్నామని వారు చెబుతున్నారు. "మీ పొలాలకు ఎలాంటి హాని జరగదు, మీకు అన్యాయం జరగదు" అని ఎమ్మార్వో హామీ ఇచ్చారని బాధితులు తెలిపారు.అయితే, తమకు తెలియకుండానే భూములను సోలార్ కంపెనీకి అప్పగించారని, అనంతరం కంపెనీ ప్రతినిధులు పొలాల్లోకి దిగి తాము వేసిన పంటలను తొలగించేందుకు ప్రయత్నించారని ఆరోపిస్తున్నారు. దీనిని అడ్డుకున్నందుకు తమపై దౌర్జన్యంగా, అక్రమంగా బైండోవర్ కేసులు నమోదు చేయించారని బాధితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. "పొలాలు పోవని హామీ ఇచ్చిన ఎమ్మార్వో ఇప్పుడు మా మీదే కేసులు కట్టడం తీవ్ర అన్యాయం. ఈ కేసుల వల్ల మా భూములు కూడా పోతాయేమోనన్న భయంతో జీవిస్తున్నాం" అని రైతులు వాపోతున్నారు. ఈ వ్యవహారంపై పై అధికారులు తక్షణమే స్పందించి, తమపై నమోదు చేసిన కేసులను ఉపసంహరించాలని, తాము సాగు చేస్తున్న భూములు తమకే ఉండేలా చర్యలు తీసుకోవాలని బాధిత కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. భూముల్లో స్వేచ్ఛగా సాగు చేసుకునే హక్కు కల్పించి తమకు న్యాయం చేయాలని వారు వేడుకుంటున్నారు.

## సంపూర్ణ చంద్రగ్రహణంతో ఆలయాల మూసివేత

**బనగానపల్లె ఫిబ్రవరి 28నందిపత్రిక** సంపూర్ణ చంద్ర గ్రహణం సందర్భంగా 3వతేది అనగా మంగళవారం నందవరం శ్రీ చౌడేశ్వరి దేవి ఆలయం, యాగంటి ఉమామహేశ్వరుల ఆలయాల దర్శనం నిలిపివేయడం జరుగుతుందని ఆలయాల కార్యనిర్వాహనాధికారులు శనివారం తెలిపారు. మంగళవారం అనగా 03-03-2026 వ తేదీ ఉదయం 08.00 గంటల నుండి మరుసటి రోజు ఉదయం 4 గంటల వరుకు ఆలయం మూసివేసి 3వ తేదీ ఉదయం 08.00 గంటల నుంచి 4 వ తేదీ ఉదయం 06.00 గంటల వరుకు ఆలయం లో భక్తులకి దర్శనం నిలిపివేత జరుగుతుందని 4 వ తేది ఉదయం 4 గంటల నుంచి ఆలయ శుద్ధి పుణ్యాహవచన, నిత్య పూజ అనంతరం 06.00 గంటలకి మహా మంగళ హారతి అనంతరం యథా విధిగా భక్తులకి దర్శనం పునరుద్ధరించబడుతుందని భక్తులు ఈ విషయాన్నీ గమనించి ఆచరించాలని కోరారు.

## పేదలను ఆదుకోవడంతో రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్: ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు



**తిరుపతి చీప్ బ్యూరో ఫిబ్రవరి 28 నంది పత్రిక** ఎన్టీఆర్ భరోసా పింఛన్లను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు శనివారం ఉదయం 29వ డివిజన్ పరిధిలోని శాలివాన నగర్ లో లబ్దిదారులకు నేరుగా అందించారు. మార్చి ఒకటవ తేది ఆదివారం కావడంతో ఒక రోజు ముందుగానే ఫించన్లను లబ్దిదారులకు పంపిణీ చేశారు. పేదలను ఆదుకోవడంలో ఎన్డీఏ కూటమి ప్రభుత్వం దేశంలోనే మొదటి స్థానంలో ఉందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనాయకులు, రాష్ట్ర ఐటి శాఖ మంత్రి నారా లోకేష్ లు సంక్షేమానికి పెద్దపీట వేస్తున్నారని ఆయన చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంకు సమ ప్రాధాన్యత ఇస్తూ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని ఆయన తెలిపారు. నగరంలో మొత్తం 18,451 మంది లబ్దిదారుల ఉంటే వారికి 8 కోట్ల 50 లక్షలా 7 వేల రూపాయలు ప్రతి నెలా ప్రభుత్వం అందిస్తున్నదని ఆయన చెప్పారు. పింఛన్లను ప్రతి నెల టంచన్ గా ఇస్తూ తమకు ఆసరాగా ప్రభుత్వం నిలుస్తున్నదని అంటూ లబ్దిదారులు ఎమ్మెల్యే కు తమ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ కార్పోరేషన్ ఛైర్ పర్సన్ సుగుణమ్మ, కార్పోరేషన్ సహాయ కమిషనర్ అమరయ్య, డిప్యూటీ మేయర్ ఆర్సీ మునికృష్ణ, కార్పోరేటర్లు నరసింహాచ్చారి, ఆదిలక్ష్మీ, శైలజ, సికే రేవతి తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులను పరిశీలించిన మంత్రి



**బనగానపల్లె ఫిబ్రవరి 28 నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలో నిర్మాణంలో ఉన్న వివిధ అభివృద్ధి పనులను మంత్రి బీసి జనార్ధన్ రెడ్డి శనివారం పరిశీలించారు.పింఛన్ల పంపిణీ కార్యక్రమం అనంతరం మంత్రి బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులను ప్రత్యక్షంగా పరిశీలించారు.ఈ సందర్భంగా సీసీ రోడ్ల నిర్మాణం, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ ఏర్పాటుకు సంబంధించిన పనుల పురోగతిని పరిశీలించి, పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు.అభివృద్ధి పనులు ప్రజలకు ఇబ్బందులు కలగకుండా, నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని, నిర్దిష్ట కాలపట్టికలో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని మంత్రి ఆదేశించారు.కూటమి ప్రభుత్వంలో ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పించడం అత్యంత ప్రాధాన్యతగా తీసుకుంటున్నామని ఈ సందర్భంగా మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పేర్కొన్నారు.

## ఎస్సి ఉప ప్రణాళిక కింద శనగ పంట పండించే రైతులకు శిక్షణ



**అవుకు ఫిబ్రవరి 28నందిపత్రిక** అవుకు మండలం కొండమ నాయుని పల్లె గ్రామంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం నంద్యాల శాస్త్రవేత్తలు షెడ్యూలు కులాల ఉప ప్రణాళిక కింద శనగ పంట సాగు చేసే రైతులకు అవుకు మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా సహకారంతో శనివారం శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం నుండి విడుదలైన యాంత్రికరణకు అనువైన రకమైన ఎన్ బి ఈ జి బి 776 గురించి రైతులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శనగ పంటలో చేపట్టవలసిన యాజమాన్య పద్ధతులు పురుగుమందులు తెగుళ్లు యాజమాన్యం అవగహన కల్పించారు.శనగ పంటలో విత్తన శుద్ధి మరియు భూమి లొ పశువుల పేడ లో వృద్ధి చేసుకున్న ట్రైకోడెర్మా జీవ నియంత్రణ శిలింద్ర నాశని వినియోగించడం ద్వారా తెగుల్లను సమర్థవంతంగా నివారించుకోవచ్చు అని తెలియజేశారు ఈ శిక్షణ కార్యక్రమంలో డాక్టర్ ఎస్ నీలిమ ( ప్రజనన విభాగం) ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జె మంజునాథ్ ప్రధాన శాస్త్రవేత్త(కీటక విభాగం) డాక్టర్ చైతన్య (తెగుళ్ల విభాగం), మండల వ్యవసాయ అధికారి కలిమున్నిసా గారు, గ్రామ ఉద్యానవన సహాయకుడు వెంకటేష్ నాయక్ మరియు ఆకుల విశ్వనాథ రెడ్డీ, రామచంద్రారెడ్డి, క్రిష్ణ మోహన్ రెడ్డి,ఇతర గ్రామ రైతులు పాల్గొన్నారు.

## పింఛన్లు పంపిణీ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె ఫిబ్రవరి 28నందిపత్రిక** బనగానపల్లె పట్టణంలోని బీసీ కాలనీలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పాల్గొని స్వయంగా లబ్దిదారులకు పింఛన్ నగదును పంపిణీ చేశారు. బీసీ కాలనీలో లబ్ధిదారుల ఇంటింటికీ స్వయంగా వెళ్లి, వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకొని, అవ్వాతాతలకు ఇంటి వద్దే గౌరవప్రదంగా పింఛన్లు అందజేశారు.పింఛన్ల పంపిణీ సమయంలో ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన, ప్రభుత్వ సేవలపై ప్రజల అభిప్రాయాలను స్వయంగా అడిగి తెలుసుకుని, వెంటనే పరిష్కార చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు మంత్రి ఆదేశించారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా పెట్టుకొని పనిచేస్తోందని ఈ సందర్భంగా మంత్రి పేర్కొన్నారు.

## బృందావన్ స్కూల్లో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం



**వెలుగోడు, ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** వెలుగోడులో బృందావనం ఇంగ్లీష్ మీడియా పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం శనివారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల కరెస్పాండెంట్ కె. ఫయాజ్ అలీ ఖాన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో విశ్రాంత ప్రధానోపాధ్యాయులు చంద్రశేఖర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఏటా ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకోవడం గర్వకారణమని అన్నారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త సర్ సి.వి. రామన్ ఎఫెక్ట్‌ను కనుగొని భారతదేశానికి నోబెల్ బహుమతిని అందించిన సందర్భంగా ఆయనను స్మరించుకుంటూ ఈ దినోత్సవాన్ని నిర్వహించడం జరిగింది.ఈ ఏడాది "దైనందిన జీవితంలో విజ్ఞాన శాస్త్ర ప్రాధాన్యత" అనే అంశంపై విద్యార్థులు రూపొందించిన వివిధ సైన్స్ నమూనాలు, ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల్లో సృజనాత్మకత, తార్కిక మేధస్సు పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగకరమని ముఖ్యఅతిథి తెలియజేసారు. అనంతరం ఆయన విద్యార్థుల ప్రదర్శనలను ప్రారంభించి, ప్రతీ నమూనాను పరిశీలించి అభినందించారు.కార్యక్రమంలో బృందావన్ మరియు జి.బి.ఎం పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు. అలాగే లిటిల్ ఏంజెల్స్ స్కూల్ కరెస్పాండెంట్ ఇమ్మానియేల్ ఆధ్వర్యంలో సైన్స్ ప్రదర్శనలు నిర్వహించి విద్యార్థుల ప్రతిభను వెలికితీశారు.

## జమ్మూకశ్మీర్ రంజీ విజయంపై ప్రధాని మోదీ ప్రశంసలు

జమ్మూకశ్మీర్ క్రికెట్ జట్టు తొలిసారి రంజీ ట్రోఫీ టైటిల్‌ను కైవసం చేసుకుని చరిత్ర సృష్టించింది. రంజీ ట్రోఫీ 2025-26 సీజన్ విజేతగా నిలిచిన జమ్మూకశ్మీర్ జట్టుపై ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ప్రశంసల వర్షం కురిపించారు. ఈ విజయం ఆ ప్రాంత ప్రజలకు గర్వకారణమని, జట్టు పట్టుదల, క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తికి ఇది నిదర్శనమని ప్రధాని పేర్కొన్నారు.

ప్రధాని మోదీ ఎక్స్ వేదికగా స్పందిస్తూ.. "తొలిసారి రంజీ ట్రోఫీ గెలుచుకున్న జమ్మూకశ్మీర్ జట్టుకు అభినందనలు. ఈ చారిత్రక విజయం అక్కడ పెరుగుతున్న క్రీడా ప్రతిభను చాటిచెబుతోంది. ఈ గెలుపు ఎందరో యువ క్రీడాకారులకు స్ఫూర్తిగా నిలుస్తుందని ఆశిస్తున్నాను" అని తెలిపారు. హుబ్లీ క్రికెట్ మైదానంలో జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో ఎనిమిది సార్లు ఛాంపియన్‌గా నిలిచిన బలమైన కర్ణాటక జట్టుపై జమ్మూకశ్మీర్ పైచేయి సాధించింది. 67 ఏళ్ల సుదీర్ఘ నిరీక్షణ తర్వాత దేశవాళీ క్రికెట్‌లో జమ్మూకశ్మీర్ ఈ ప్రతిష్ఠాత్మక టైటిల్‌ను సొంతం చేసుకుంది. తొలి ఇన్నింగ్స్‌లో శుభమ్ పుండిర్ సెంచరీతో రాణించడంతో జమ్మూకశ్మీర్ 584 పరుగుల భారీ స్కోరు సాధించింది.

# రిజిస్ట్రేషన్లకు యాజమాని ఆధార్, సెల్ నెంబర్ తప్పనిసరిగా పొందుపరచండి.





## డి.కె.టి., ప్రభుత్వ, భూముల రిజిస్ట్రేషన్ లో తగు జాగ్రత్తలు పాటించండి.

## కమిషనర్ ఎన్.మౌర్య.

**తిరుపతి చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 నంది పత్రిక** భూములు రిజిస్ట్రేషన్ బదిలీ ప్రక్రియలో సంబంధిత యాజమాని ఆధార్ కార్డు, ఫోన్ నెంబర్ తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య రిజిస్ట్రేషన్, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ కమిషనర్ కార్యాలయంలో నగరంలో భూములు రిజిస్ట్రేషన్, ఆటో మ్యూటేషన్ తదితర అంశాలపై జిల్లా రిజిస్టర్, సబ్ రిజిస్ట్రార్లు, మునిసిపల్ రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ భూముల రిజిస్ట్రేషన్ ఆటో మ్యూటేషన్ ప్రక్రియలో కొన్ని సాంకేతిక ఇబ్బందులు ఉన్నట్లు మా దృష్టికి వచ్చిందని తెలిపారు. సాధారణంగా భూములు బదిలీ ప్రక్రియలో డాక్యుమెంట్ రైటర్ ఫోన్ నెంబర్లు ఇచ్చే వారని, దీనివల్ల రిజిస్ట్రేషన్ సమయంలో ఆ నెంబర్లకు సంబంధిత సమాచారం వెళుతుందని తెలిపారు. అలా కాకుండా భూమి యజమానికి సంబంధించిన ఆధార్ కార్డు ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఇవ్వాలని, రిజిస్ట్రేషన్ ప్రక్రియకు సంబంధించిన పూర్తి సమాచారం వారికే నేరుగా చేరుతుందని తెలిపారు. ఖాళీ స్థలాల మ్యూటేషన్ జరిగినప్పుడు ఖాళీ స్థలాలకు మూడు సంవత్సరాల పన్ను తప్పక చెల్లించాలని తెలిపారు. ఆ విషయాన్ని యాజమాన్యానికి తెలియజేయాలని, అందుకు యాజమాన్యం కూడా సిద్ధంగా ఉండాలన్నారు. డి.కె.టి. భూములు రిజిస్ట్రేషన్ సమయంలో పక్క సర్వే నెంబర్లతో రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఇది సరైనది కాదని హెచ్చరించారు. డీకేటి భూముల రిజిస్ట్రేషన్ సమయంలో తప్పనిసరిగా ఈసీని పరిశీలించి, రిజిస్ట్రేషన్ చేయాలని ఆదేశించారు. గిఫ్ట్ భూముల రిజిస్ట్రేషన్ వ్యవహారంలో రిజిస్ట్రేషన్ అధికారులు అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. మ్యూటేషన్ కు సంబంధించిన మొత్తం పైకం చెల్లించిన తర్వాతే రిజిస్ట్రేషన్ ప్రక్రియ చేయాలని సూచించారు. రిజిస్ట్రేషన్ సమయంలో భూములకు సంబంధించి పాత అసెస్మెంట్ ఉంటే దాన్ని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో సంబంధిత యాజమాన్యం తప్పకుండా తెలియజేయాలన్నారు. టీడిఆర్ ల వ్యవహారంలో ఇంటి డోర్ నంబర్లను వాణిజ్య వినియోగం కింద మార్చి రిజిస్ట్రేషన్ చేస్తున్నట్లు తెలిసిందన్నారు.

డోర్ నెంబర్లు పక్కాగా పరిశీలించి రిజిస్ట్రేషన్లు జరిగేలా ఆదేశాలు ఇచ్చారు. ప్రతి రోజు జరిగే రిజిస్ట్రేషన్ వివరాలు ఆధార్, సెల్ నంబర్లతో సహా ఇస్తే ఎటువంటి అవకతవకలు జరగకుండా ఉంటుందని తెలిపారు. నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు రిజిస్టార్ కార్యాలయం అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలకు ఇబ్బంది లేకుండా ఆటో మ్యూటేషన్ చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ఉప కమిషనర్ అమరయ్య, జిల్లా రిజిస్టార్ శ్రీరామ్, తిరుపతి, రేణిగుంట సబ్ రిజిస్టార్లు నీరజ, బాలాజీ, నగరపాలక సంస్థ రెవిన్యూ అధికారులు సేతు మాధవ్, రవి,సర్వేయర్ కోటేశ్వరరావు, రెవిన్యూ అధికారులు,

# నంద్యాల టైలర్ల సమస్యల పరిష్కారానికి తప్పక కృషి చేస్తాం - ఫిరోజ్.



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** నంద్యాల పట్టణంలోని రామకృష్ణ డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో నంద్యాల టైలర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వరల్డ్ టైలర్స్ దినోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ నంద్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి చీఎం ఫిరోజ్ గారు హాజరయ్యారు. ఈ సందర్భంగా టైలర్స్ అసోసియేషన్ నాయకులు సమర్పించిన వినతులను ఉద్దేశించి చీఎం ఫిరోజ్ గారు మాట్లాడుతూ, నంద్యాలలో టైలర్ వృత్తిని నమ్ముకొని జీవిస్తున్న వేలాది కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. గుర్తింపు పొందిన టైలర్లకు ఇళ్ల పట్టాలు అందేలా కృషి చేస్తామని, వారి నైపుణ్యాభివృద్ధికి ప్రత్యేక శిక్షణ కార్యక్రమాలు ఏర్పాటు చేసి కార్పొరేషన్ రుణాలు పొందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. అదే విధంగా టైలర్లకు సంబంధించిన ఇతర సమస్యలన్నింటినీ మంత్రివర్యులు చీఎం ఫరూక్ గారి దృష్టికి తీసుకువెళ్లి తప్పక పరిష్కారం సాధించేలా కృషి చేస్తామని హామీనిచ్చారు.అదేవిధంగా ఇటీవల మరణించిన టైలర్ సతీమణికి మరియు వృద్ధ టైలర్ సోదరులకు అసోసియేషన్ తరపున చీఎం ఫిరోజ్ గారి చేతుల మీదుగా ఆర్థిక సహాయం అందజేశారు ఈ కార్యక్రమంలో మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, మార్క్ ఫెడ్ కార్పొరేషన్ డైరెక్టర్ తులసి రెడ్డి, డా. రామకృష్ణ రెడ్డి, డా.రవికృష్ణ, టైలర్స్ సంఘం నాయకులు మరియు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ప్రజాస్వామ్యానికి మూలస్తంభం జర్నలిస్టులు

## అవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్



**నందిపత్రిక -ప్యాపిలి** దేశ రాజకీయ వ్యవస్థలో జర్నలిస్టుల పాత్ర అత్యంత కీలకమని, వారు ప్రజాస్వామ్యానికి నాలుగో స్తంభం వంటివారని డోన్ నియోజకవర్గ అవాజ్ కమిటీ ప్రధాన కార్యదర్శి ఎస్.ఏ. చిన్న రహిమాన్ పేర్కొన్నారు. శనివారం కొండపేటలోని అవాజ్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

**ఎన్నికల వరకే జర్నలిస్టుల అవసరమా?** రాజకీయ నాయకులు తమ ప్రచారాలు, సభలు, హామీలను ప్రజల్లోకి తీసుకెళ్లడానికి జర్నలిస్టులపైనే ఆధారపడుతుంటారని రహిమాన్ గుర్తు చేశారు. ఎన్నికల సమయంలో జర్నలిస్టులకు ఇచ్చే ప్రాధాన్యత, అధికారం దక్కాక కనిపించకపోవడం విచారకరమన్నారు. "ఒక నాయకుడికి ప్రజల్లో గుర్తింపు రావాలన్నా, ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు ప్రజలకు చేరాలన్నా మీడియా సహకారం తప్పనిసరి. కానీ, వారి వృత్తి భద్రత, ఆర్థిక స్థిరత్వంపై నాయకులు దృష్టి సారించడం లేదు" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

**గ్రామీణ విలేకరుల దుస్థితి** ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో పని చేసే జర్నలిస్టులు అత్యంత క్లిష్ట పరిస్థితుల్లో, ఎటువంటి బీమా సౌకర్యం లేకుండా పని చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రమాద బీమా, ఆరోగ్య భద్రత, పెన్షన్ వంటి కనీస సౌకర్యాలు లేక అనేకమంది ఇబ్బందులు పడుతున్నారని వివరించారు.

జర్నలిస్టుల సంక్షేమం కోసం ప్రభుత్వం తక్షణమే స్పందించి కింది చర్యలు తీసుకోవాలని రహిమాన్ డిమాండ్ చేశారు.కరోనా సమయంలో రద్దు చేసిన జర్నలిస్టుల రైల్వే పాసులను తక్షణమే పునరుద్ధరించాలి. అర్హులైన ప్రతి జర్నలిస్టుకు 5 సెంట్ల స్థలం కేటాయించి, ప్రభుత్వం ద్వారా ఇళ్లు నిర్మించి ఇవ్వాలని జర్నలిస్టుల పిల్లలకు నాణ్యమైన విద్య, కుటుంబ సభ్యులకు మెరుగైన వైద్య సదుపాయాలు కల్పించాలి. ఆరోగ్య భీమా, ప్రమాద భీమా వంటి రక్షణ చర్యలు చేపట్టాలి. "కలం అంటే కేవలం అక్షరం కాదు, అది ప్రజాస్వామ్య శక్తి. జర్నలిస్టులను కేవలం ప్రచార సాధనాలుగా చూడకుండా, వారి సంక్షేమానికి పెద్దపీట వేయాలి. అప్పుడే నిజమైన ప్రజాస్వామ్యం బలపడుతుంది" అని రహిమాన్ స్పష్టం చేశారు.

# ఆదివారం సైతం పన్నులు చెల్లించవచ్చు

## నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు

## నగరపాలకతో పాటు ఆరు ప్రత్యేక కౌంటర్లు తెరిచే..



**కర్నూలు నంది పత్రిక...** సెలవు దినమైన ఆదివారం సైతం నగర ప్రజలు తమ ఆస్తి పన్ను, తాగునీటి కొళాయి చార్జీలు, ట్రేడ్ లైసెన్స్ రుసుముల చెల్లించవచ్చని నగరపాలక సంస్థ మేనేజర్ యన్.చిన్నరాముడు తెలిపారు. శనివారం ఆయన నగరపాలక కార్యాలయంలోని పన్ను వసూళ్ల కేంద్రాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మరో నెలలో ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగియనున్న నేపథ్యంలో, మార్చి 31 వరకు నగరపాలక కార్యాలయంతో పాటు నగరంలో వివిధ ప్రాంతాల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కౌంటర్లను సెలవు రోజుల్లో సైతం పన్నులు తెరిచే ఉంటాయని పేర్కొన్నారు. దండిగేరి, పెద్దపడఖాప 20,21వ సచివాలయం, కేఎంసి పాత కార్యాలయం, బి.క్యాంపు, అరోరా నగర్ 56,57వ సచివాలయం, గురు రాఘవేంద్ర నగర్, రాజీవ్ గృహకల్ప 92,93వ సచివాలయం, కల్లూరు వార్డు కార్యాలయం 84,85వ సచివాలయం, లక్ష్మి నగర్, జెఎన్ఆర్ నగర్ 61,62వ సచివాలయాల్లో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసినట్లు వివరించారు. ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు పన్నులు చెల్లించవచ్చని, యూపీఐ ప్లాట్‌ఫాంల ద్వారా సైతం పన్నులు చెల్లించవచ్చని సూచించారు. ఆన్‌లైన్ సేవా కేంద్రాల ద్వారా సౌకర్యవంతంగా పన్నులు చెల్లించవచ్చని తెలిపారు. ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

# మాదాల శ్రీనివాసులు నేటి జర్నలిస్టులకు స్ఫూర్తి

## ఘన నివాళ్లు అర్పించిన నంద్యాల జర్నలిస్టులు



**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** మాదాల శ్రీనివాసులు మన మధ్యలో లేదని ఉహించుకోవడానికే బాధగా ఉందని, ఆయన లేని లోటు జర్నలిస్టులకు, సమాజానికి తీరనిదని పలువురు సీనియర్ పాత్రికేయులు అన్నారు.శనివారం నంద్యాల పట్టణంలోని ఏపీ ఎన్ జి ఓ అసోసియేషన్ కార్యాలయంలో జర్నలిస్ట్ సంఘాలకు అతీతంగా ఏర్పాటు చేసిన మాదాల శ్రీనివాసులు సంస్మరణ సభలో నంద్యాల పట్టణంలోని జర్నలిస్టులు పాల్గొని ఆయనకు ఘన నివాళ్లు అర్పించారు. సీనియర్ జర్నలిస్ట్ లు ప్రభాకర్ రెడ్డి, శశిశేఖర్ శర్మ, ఖండే శ్యాం సుందర్ లాల్, చలం బాబు, యం. వి.రమణారెడ్డి, రాజకుమార్ రెడ్డి, సూర్య మధు, కంభం సతీష్ తో పాటు ప్రజాశక్తి రిపోర్టర్ మౌలాలి, ఎన్ టి వి నాగప్రసాద్ తదితరులు ముందుగా మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారుఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. తాను జర్నలిస్ట్ గా వచ్చినప్పుడు తనకు మంచి గుర్తింపు రావడానికి ప్రోత్సహించిన వారిలో మాదాల శ్రీనివాసులు ఒక్కరన్నారు. ఆయనలో ఓర్పు సహనం ఎక్కువని, ఏ అంశం రాసిన చాలా క్లారిటీగా, స్పష్టంగా, సరళంగా వార్త రచన పాఠకులకు అర్థమైయో రీతిలో ఉండేదాన్నారు. మాదాల శ్రీనివాసులు భౌతికంగా మన మధ్య లేకపోవచ్చుకాని ఆయన ఆశయాలు మన మధ్యలోనే ఉన్నాయని, శ్రీనివాసులు లేని లోటు జర్నలిస్ట్ సమాజానికి తీర్చలేనిదని కౌన్సిలర్, సీనియర్ జర్నలిస్ట్ ఏపీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్ అన్నారు. తాను కౌన్సిలర్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడినప్పుడు మాదాల శ్రీనివాసులు నైతికంగా ధైర్యాన్ని ఇస్తూ ముందుకు నెట్టేవారన్నారు. ఎప్పుడు కూడా కోపం అనేది ఆయన మెహంలో చూడలేదని ఎప్పుడు చిరునవ్వుతో ఉంటూ అందరిని ఆప్యాయంగా పలుకరించేవారన్నారు.జర్నలిస్ట్ గా ఎలాంటి ఆడంబరాలు లేకుండా సింపుల్ గా ఉండేవారని శ్రీనివాసులు సేవలను శ్యాం సుందర్ లాల్ గుర్తు చేశారు. మాదాల శ్రీనివాసులు కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటారని తెలిపారు.రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తో మాట్లాడి మాదాల శ్రీనివాసులు కు సంబందించిన మెడికల్ బిల్లులు ను సీఎం సహాయ నిధి కింద వచ్చేలా కృషి చేస్తామన్నారు.మరో సీనియర్ జర్నలిస్ట్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు శశిశేఖర్ శర్మ మాట్లాడుతూ అందరితో సంఖ్యంగా ఉంటూ ఎవ్వరిని నొప్పించకుండా మాదాల శ్రీనివాసులు ఉండేవరన్నారు. ఇటీవల నే 60 ఏళ్లు దాటినా సీనియర్ జర్నలిస్టులంతా కలుద్దామని అనుకున్నామని అందుకు మాదాల శ్రీనివాసులు ముందుకొచ్చి అందరిని ఏకతాటిపైకి తెచ్చే క్రమంలో మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు తో సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. ఆయన ప్రజాశక్తి లోను, తాను విశాలాంధ్ర పత్రికలో పని చేసే సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేశారు. నిబద్ధత కలిగిన వ్యక్తిగా, విలువలతో జర్నలిజంలో కొనసాగరన్నారు.ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జర్నలిజం విలువలకు మాదాల శ్రీను అన్నారు. మాదాల శీను చిరునవ్వుతోనే అందరి మన్నలను పొందారున్నారు. ప్రస్తుతం ఉన్న పాత్రికేయులు మాదాల శీను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికి గౌరవం ఇచ్చి గౌరవం తీసుకోవడం అన్నది మాదాల సేవించి ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు.ప్రజాశక్తి రిపోర్టర్ మౌలాలి మాట్లాడుతూ కలమే ఆయుధంగా పాలకుల విధానాలను ఎండగడుతూ తన చివరి తుది శ్వాస వరకు అనుకున్న లక్ష్యం కోసం నిలబడిన వ్యక్తిగా మాదాల శ్రీనన్న ఉన్నారన్నారు.నిబద్ధత, విలువలకు కట్టుబడి జర్నలిజంలో మచ్చలేకుండా జీవించారన్నారు.ఆయన ఏ సమాజం కోసం పాటుపడ్డారో ఆ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని, జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు యం. వి. రమణారెడ్డి మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు ఏపీయూ డబ్ల్యూ జేలో ఉన్న సమయంలో నంద్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ కు మొదటి అధ్యక్షులు గాను ఉండగా తాను కార్యదర్శిగా ఇరువురం కలిసి పని చేసిన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కాలక్రమంలో ఏపీ యూ డబ్ల్యూ జే నుండి ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ వ్యవస్థాపకుల్లో ఒక్కరుగా ఉన్నప్పటికీ జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి మనమధ్యలో లేకపోవడం బాధ కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రీ పబ్లిక్ పత్రిక ఎడిటర్ నాగేంద్ర, శిల్పా సిటీ కేబుల్ రిపోర్టర్ చార్లెస్, టీవీ 9 సాయివర్మ, బిగ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాజశేఖర్, మీడియా ఫొటో గ్రాఫర్ చింతలపల్లి వాసు, జర్నలిస్ట్ లు మాలిక్, అబ్రహం, శివ, అల్లాబకస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# లిటిల్ ఏంజెల్స్ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం సైన్స్ ఫెయిర్ ఆకట్టుకుంది

**వెలుగోడు, ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** వెలుగోడు మండల కేంద్రంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్‌లో జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన వర్కింగ్ సైన్స్ ప్రాజెక్టులు అందరినీ ఆకట్టుకున్నాయి.ఆటో సునామీ అలర్ట్, హ్యూమన్ బాడీ పార్ట్స్, రైన్ వాటర్ హార్వెస్టింగ్, గ్లోబల్ వార్మింగ్, స్మార్ట్ చిల్లీ కట్టర్, పారామీటర్ ఆఫ్ ఫుడ్, ట్రాఫిక్ సిగ్నల్ అలర్ట్, లిటిల్ ఏంజెల్స్ ఏరోస్, ఫ్రీ ఎనర్జీ బై వాటర్ వీల్, సింపుల్ ఎలక్ట్రిక్ వంటి పలు ప్రాజెక్టులు విద్యార్థుల సృజనాత్మకతను ప్రతిబింబించాయి. శాస్త్రీయ ఆలోచనలు రేకెత్తించే విధంగా, నూతన ఆవిష్కరణలతో ఈ నమూనాలను రూపొందించిన నిర్వాహకులు అందించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ డా. యం. ఎఫ్. ఇమ్మానియేల్ మరియు హెడ్మాస్టర్ అప్పియ ప్రశాంత మాట్లాడుతూ, విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఇటువంటి సైన్స్ ఫెయిర్లు ఎంతో ఉపయుక్తమని అన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను అభినందించారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్, చెన్నయ్యలు మరియు సిబ్బంది అమీన్, ఫిరోజ్, మాలిక్, వెంకట్ సైన్స్ పాల్గొని విద్యార్థులను ప్రోత్సహించారు.



# దేశాభివృద్ధికి కీలకం జనగణన2027





## గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలి

### జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి.

**కర్నూలు, నంది పత్రిక....**దేశాభివృద్ధికి కీలకం జనగణన2027 అని, అధికారులు గృహ జాబితా, గృహ జనగణన ప్రక్రియలపై సమగ్ర అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం భారత జనగణన2027 తొలి దశలో భాగంగా నిర్వహించనున్న గృహ జాబితా, గృహ జనగణన కార్యక్రమాల నిర్వహణపై జిల్లా మరియు చార్జ్ స్థాయి అధికారులకు జి. పుల్లయ్య ఇంజినీరింగ్ & టెక్నాలజీ కళాశాలలో నిర్వహిస్తున్న శిక్షణా కార్యక్రమం లో కలెక్టర్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... జనగణన2027 కు సంబంధించి ప్రతి అంశంపై అధికారులు సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలన్నారు. ఎన్యూమరేటర్లు ఫీల్డ్ స్థాయిలో ప్రతి ఇంటిని సందర్శించి, నిర్దేశిత విధానాల ప్రకారం ఖచ్చితమైన వివరాలు నమోదు చేయాలని ఆదేశించారు. జాబ్ చార్ట్‌కు సంబంధించిన బాధ్యతలను ప్రతి అధికారి స్పష్టంగా తెలుసుకుని, సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. ఫీల్డ్ స్థాయిలో ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించడంతో పాటు, సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచబడుతుందని వారికి స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. జనగణన ప్రక్రియలో నాణ్యతా ప్రమాణాలను పాటించడం అత్యంత అవసరమని పేర్కొంటూ, క్వాలిటీ పనితీరును కనబరచాలని అధికారులను ఆదేశించారు. శిక్షణలో ఏవైనా సందేహాలు ఉంటే వెంటనే నివృత్తి చేసుకోవాలని, ఫీల్డ్ స్థాయికి వెళ్లే ముందు ప్రతి అంశంపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో జనగణన2027 కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో ప్రతి అధికారి బాధ్యతాయుతంగా వ్యవహరించాలని కలెక్టర్ అధికారులకు ఆదేశించారు. అనంతరం శిక్షణ బోధన తీరును కలెక్టర్ అధికారులతో కలిసి కూర్చుని పరిశీలించారు. అనంతరం శిక్షణ కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన కంప్యూటర్ ల్యాబ్‌ను తనిఖీ చేసి అవసరమైన సూచనలు చేశారు. జనగణన2027 నిర్వహణలో భాగంగా జిల్లా ప్రిన్సిపల్ సెన్సస్ అధికారిగా జిల్లా కలెక్టర్, సబ్ డివిజనల్ సెన్సస్ అధికారులుగా ఆర్డీవోలు, మున్సిపల్ చార్జ్ సెన్సస్ అధికారులుగా మున్సిపల్ కమిషనర్లు, మండల చార్జ్ సెన్సస్ అధికారులుగా తహశీల్దార్లు, అదనపు చార్జ్ అధికారులుగా ఎంపీడీవోలు, టెక్నికల్ అసిస్టెంట్లుగా ఏ.ఎస్.వోలు నియమితులయ్యారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వెంకట నారాయణమ్మ, జనగణన అధికారి జాయింట్ డైరెక్టర్ డా" జగన్నాథ్, డిప్యూటీ డైరెక్టర్ దివాకర్ భరిహా, జిల్లా కోఆర్డినేటర్ అధికారి దీపక్ భరద్వాజ్, కర్నూలు మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి, జిల్లా పంచాయతీ అధికారి భాస్కర్, డీఈవో జి. సుధాకర్, ఆదోని సబ్ కలెక్టర్ (ఇంచార్జి) అజయ్ కుమార్, కర్నూలు ఆర్డీవో సందీప్ కుమార్, పత్తికొండ ఆర్డీవో (ఇంచార్జి) కొండయ్య, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో మార్చి మాసంలో 2,36,152 మందికి రూ.103.86 కోట్ల రూపాయల పెన్షన్లు పంపిణీ

### అమ్మ వృద్ధుల శరణాలయంలో పింఛనుదారులకు పెన్షన్లను అందజేసిన జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి






**కర్నూలు, నంది పత్రిక......**ఎన్టీఆర్ భరోసా పెన్షన్ పథకం కింద మార్చి మాసంలో జిల్లాలో అర్హులైన 2 లక్షల 36 వేల 152 మంది పెన్షన్ లబ్ధిదారులకు రూ.103.86 కోట్లు పంపిణీ చేయడం జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి పేర్కొన్నారు. శనివారం ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీలో భాగంగా స్థానిక మద్దూర్ నగర్ లోని అమ్మ వృద్ధుల శరణాలయంలో లక్ష్మి కి వితంతువు పెన్షన్, లక్ష్మీ దేవి, అంబు, కృష్ణమ్మ, సర్వేశ్వరమ్మ, సంజమ్మ లకు వృద్ధాప్య పెన్షన్, శశికళ, నాగవేణి, ఈశ్వరమ్మ లకు వైకల్య పెన్షన్ లను కలెక్టర్ అందజేశారు...ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 1వ తేది ఆదివారం కావడంతో రాష్ట్ర ప్రభుత్వం ఎన్టీఆర్ భరోసా సామాజిక పెన్షన్లను ఒక రోజు ముందుగానే పంపిణీ చేస్తోందన్నారు.. పెన్షన్ లను లబ్ధిదారులకు పంపిణీ చేస్తూ కలెక్టర్ వారి యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. వృద్ధులతో ఆత్మీయంగా మాట్లాడి వారి విషయాలను అడిగి తెలుసుకున్నారం నిర్వాహకులు వృద్ధులను బాగా చూసుకోవాలని సూచించారు. పెన్షన్ ప్రతి నెల సరైన సమయానికి అందిస్తున్నారా, అని ఆరా తీశారు. . కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ విశ్వనాథ్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి పాల్గొన్నారు..



# చిలకలూరు గ్రామ సమీపంలో గుర్తుతెలియని మహిళశవం లభ్యం



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** రుద్రవరం మండలంలోని చిలకలూరు గ్రామ సమీపంలో శనివారం ఉదయం ఒక గుర్తుతెలియని మహిళా మృతదేహం లభ్యమైనట్లు ఎస్సై జయప్ప తెలిపారు. ఫిబ్రవరి 28, 2026 శనివారం ఉదయం 10 గంటల సమయంలో చిలకలూరు సమీపంలోని పగడి వాగు గట్టు వద్ద ఈ మృతదేహాన్ని గుర్తించినట్లు ఆయన పేర్కొన్నారు. మృతి చెందిన మహిళ వయస్సు సుమారు 30 నుండి 40 ఏళ్ల మధ్య ఉంటుందని, ఆమె మెరూన్ రెడ్ కలర్ పైజామా ధరించి, మెడలో నల్లపూసల దండ మరియు ముక్కుపుడక కలిగి ఉందని వెల్లడించారు. ఈ మహిళకు సంబంధించిన ఆచూకీ ఎవరికైనా తెలిస్తే వెంటనే సిరివెళ్ల సర్కిల్ సి.ఐ (9121101169) లేదా రుద్రవరం ఎస్సై (9121101171) ఫోన్ నంబర్లకు సమాచారం అందించాలని పోలీసు అధికారులు విజ్ఞప్తి చేశారు.

# ప్రతిభను వెలికి తీసేందుకే వైజ్ఞానిక ప్రదర్శనలు

**బండి ఆత్మకూరు నందిపత్రిక ఫిబ్రవరి 28:** విద్యార్థులలో ప్రతిభా పాటవాలను వెలికి తీసేందుకు వైజ్ఞానిక ప్రదర్శనలు ఎంతగానో దోహదపడుతాయని రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ వెంకట సుబ్బారెడ్డి అన్నారు. శనివారం బండి ఆత్మకూరులో సైన్స్ డే కార్యక్రమాన్ని ఉపాధ్యాయ ఉపాధ్యాయునుల సమిష్టి ప్రోత్సాహంతో అద్భుతంగా సైన్స్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో బిజ్జం మాట్లాడుతూ వైజ్ఞానిక ప్రదర్శనలు విద్యార్థులలో అంతర్లీనమైన ప్రతిభను వెలికి తీసేందుకు ఎంతగానో ఉపయోగపడతాయని అన్నారు. ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడం వల్ల విద్యార్థులలో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని అన్నారు.గత శాస్త్రవేత్తలను స్మరించుకున్నట్లుగా ఉంటుందని, భావి శాస్త్రవేత్తలుగా ఎదగాలన్న జిజ్ఞాస పెరిగి శోధన విధానంతో పాటు, సాధన విధానం కూడా అలవడు తుందని పేర్కొన్నారు. ఆధునిక ప్రపంచంలో టీం వర్క్,కమ్యూనికేషన్,స్కిల్స్ పెరిగి నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని బిజ్జం పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ మేనేజ్మెంట్ జయప్రకాశ్ రెడ్డి,రోఖీయా బేగం, నారాయణరెడ్డి, సుధాకర్, మణిపాల్, నసిరూన్, శైలజ,శంషాద్, పెద్దయ్య, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

**ఆకట్టుకున్న వైజ్ఞానిక ప్రదర్శనలు** సైన్స్ డే సందర్భంగా రాఘవేంద్ర పాఠశాలలో నిర్వహించిన వైజ్ఞానిక ప్రదర్శనలు చూపరులను ఆకట్టుకున్నాయి. బలమైన ఆహారం గురించి,జీర్ణ వ్యవస్థ గురించి,విటమిన్ల ప్రాధాన్యత,గుండె యొక్క ప్రాధాన్యత, మానవ విసర్జన వ్యవస్థ, నీటి శుద్ధీకరణ, జాతీయ ఉద్యానవనం,కప్ప జీవిత చక్రం జంతుకణం మొక్క యొక్క ప్రాముఖ్యత, కిరణజన్య సంయోగ క్రియ, ప్రక్రియ, నత్రజని,చక్రం, పంట ఉత్పత్తి నిర్వహణ తదితర వాటి గురించి విద్యార్థులు వైజ్ఞానిక ప్రదర్శనలో ప్రదర్శించారు.






# 676 సర్వే నెంబర్‌లో ఎస్సీ రైతుల సాగుభూములపై దాడి ప్రశ్నిస్తే కేసులు, బైండోవర్‌తో భయభ్రాంతులు

**పోరుమామిళ్ల ఫిబ్రవరి 28( నంది పత్రిక):**పోరుమామిళ్ల మండలం చెర్లోపల్లి రెవెన్యూ గ్రామ పరిధిలోని 676 సర్వే నెంబర్‌లో మొత్తం 183 ఎకరాల భూమి ఉంది. ఈ భూమిలో కొంత భాగాన్ని గత కొన్నేళ్లుగా బీసీ, ఎస్టీ, ఎస్సీ దళిత రైతులు గుర్తింపుతో సాగు చేసుకుంటున్నారు. సంబంధిత రెవెన్యూ అధికారులు స్వయంగా పొలానికి వచ్చి హద్దులు చూపించి సాగు చేసుకోవాలని సూచించగా, సాగుచేసుకుంటున్న రైతుల పేర్లను అసైన్మెంట్ కమిటీకి ప్రతిపాదనగా పంపారు. అసైన్మెంట్ కమిటీ అధికారులు పూర్తి అప్రూవల్ ఇచ్చి కలెక్టర్‌కు నివేదిక పంపినట్లు రైతులు వెల్లడిస్తున్నారు. అయితే తాజాగా పోరుమామిళ్ల మండల తహసిల్దార్ వ్యవహారం దళిత రైతుల జీవితాలను చిదిమేసేలా మారిందని తీవ్ర ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఎస్సీ రైతులు సాగు చేస్తున్న భూములు ఆన్‌లైన్ రికార్డుల్లో ఉన్నప్పటికీ, వారికి ఎలాంటి ముందస్తు నోటీసులు జారీ చేయకుండా మెగా సోలార్ కంపెనీని పొలంలోకి దింపడం చట్ట విరుద్ధమని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సోలార్ కంపెనీ వారు యంత్రాలతో పొలాన్ని చదును చేస్తుండగా, తమ జీవనాధారమైన భూమిని కాపాడుకునేందుకు రైతులు ప్రశ్నించగా,"మీకు ఇక్కడ పట్టాలు లేవుడ ఎక్కువ మాట్లాడితే కేసులు పెడతాం" అంటూ బెదిరింపులకు దిగినట్లు ఆరోపణలు వచ్చాయి. అంతటితో ఆగకుండా, నిజంగా ప్రశ్నించిన రైతులపై బైండోవర్ కేసులు నమోదు చేయడం అధికార దుర్వినియోగానికి పరాకాష్టగా దళిత సంఘాలు మండిపడుతున్నాయి.ఈ ఘటనపై రైతుల తరఫున సీనియర్ దళిత నాయకుడు ముత్యాల చెన్నరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఇది భూముల కబ్జా మాత్రమే కాదుడ దళితుల కడుపుపై కొట్టే కుట్ర. ప్రభుత్వమే గుర్తించిన సాగుభూములను సోలార్ కంపెనీలకు అప్పగించడం అన్యాయం. ప్రశ్నించిన రైతులపై కేసులు పెట్టడం రాజ్యాంగ హక్కులను తుంగలో తొక్కడం" అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి మెగా సోలార్ కంపెనీని అక్కడి నుంచి తక్షణమే తొలగించాలని, దళిత రైతుల సాగుభూములను రక్షించాలని ఆయన డిమాండ్ చేశారు.అదే విధంగా, రైతులపై పెట్టిన బైండోవర్ కేసులను వెంటనే ఉపసంహరించుకోవాలని, బాధ్యులైన అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. అధికారులు స్పందించకపోతే, ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు (రాజ/ూు ూూ) కింద సోలార్ కంపెనీతో పాటు బాధ్యులపై కేసులు పెట్టేందుకు సిద్ధంగా ఉన్నామని రైతుల తరపున హెచ్చరించారు."దళితుల భూములు దోచుకునే ప్రయత్నం చేస్తే ఉద్యమం తప్పదు. ఇది పోరుమామిళ్ల సమస్య కాదుడ దళిత రైతుల ఉనికి కోసం జరిగే పోరాటం" అని ముత్యాల చెన్నరాయుడు స్పష్టం చేశారు. ఈ ఘటనతో చెర్లోపల్లి పరిధిలో తీవ్ర ఉద్రిక్తత నెలకొనగా, దళిత రైతులు మరియు సంఘాల నాయకులు న్యాయం చేయాలంటూ ఉద్యమానికి సిద్ధమవుతున్నారు.




# జిల్లాలో పచ్చదనాన్ని పెంచేలా విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక....**జిల్లాలో పచ్చదనాన్ని పెంచేలా విస్తృతంగా మొక్కల పెంపకం చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు. శనివారం 2026-27 ఆర్థిక సంవత్సరంలో చేపట్టబోయే మొక్కల పెంపకం గురించి కలెక్టరేట్ లో కలెక్టర్ అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పర్యావరణ పరిరక్షణ మరియు పచ్చదనాన్ని 50 శాతానికి పెంచడమే ధ్యేయంగా అధికారులు పని చేయాలన్నారు. 2026-27 ఆర్థిక సంవత్సరంలో జిల్లా వ్యాప్తంగా భారీ ఎత్తున ప్లాంటేషన్ (మొక్కలు నాటడం) కార్యక్రమాన్ని చేపట్టాలని, అందుకు గాను 45 లక్షల మొక్కలను నాటడమే లక్ష్యంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని కలెక్టర్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమం విజయవంతం చేయడానికి వివిధ ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే నాటికి మొక్కలు నాటడానికి వీలుగా అన్ని శాఖలు ముందుగానే స్థలాలను గుర్తించి, తగిన ప్రణాళికలతో సిద్ధంగా ఉండాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నేషనల్ హైవేస్, =&దీ ఆధ్వర్యంలో రహదారుల వెంబడి మొక్కలు నాటే కార్యక్రమం జరగాలన్నారు. మొక్కలు నాటడంతో పాటు, వాటిని సంరక్షించే బాధ్యతను కూడా అధికారులు తీసుకోవాలన్నారు. స్కూల్ ఎడ్యుకేషన్, హయ్యర్ ఎడ్యుకేషన్, ఇండస్ట్రీస్, ఇరిగేషన్, పంచాయతీ రాజ్ (ూ=), =&దీ, నేషనల్ హైవేస్, హార్టికల్చర్ మరియు ఫారెస్ట్ వంటి అన్ని ప్రభుత్వ శాఖలకు లక్ష్యాలను నిర్దేశించడం జరిగిందని, వాటిని సాధించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో డిఎఫ్ఓ శ్యామల, డ్వామా పిడి మాధవి, ఉద్యాన శాఖ అధికారి రాజాకృష్ణ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పీఎం సూర్య ఘర్ పథకం కింద ఎస్సీ,ఎస్టీ లబ్ధిదారుల గృహాలకు ఏప్రిల్ నాటికి సోలార్ ఇన్‌స్టలేషన్లను పూర్తి చేయాలి

### జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి

**కర్నూలు, నంది పత్రిక....**పీఎం సూర్య ఘర్ పథకం కింద 23,077 ఎస్సీ, ఎస్టీ లబ్ధిదారుల గృహాలకు ఏప్రిల్ నాటికి సోలార్ ఇన్‌స్టలేషన్లను పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు.

శనివారం పిఎం కుసుమ్, పిఎం సూర్య ఘర్ పథకాల అమలుపై విద్యుత్ శాఖాధికారులతో, కాంట్రాక్టర్లతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సౌర విద్యుత్ వినియోగం పెంచేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. పీఎం సూర్య ఘర్ పథకం కింద రిజిస్టర్ చేసుకున్న వారికి సోలార్ రూఫ్ ప్లాంట్స్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఇన్‌స్టలేషన్ సమయంలో మీటర్లు, ఇన్వర్టర్లు, ఎర్త్ వైరింగ్‌లో నాణ్యత పాటించాలని, ఎటువంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ వెండర్లను ఆదేశించారు. మెటీరియల్ నాణ్యత, పైప్ సీలింగ్, ఎర్తింగ్ అంశాలపై జాగ్రత్త తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న పీఎం కుసుమ్ పనులను ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులను, కాంట్రాక్టర్లను ఆదేశించారు..సమావేశంలో ఏపీఎస్పీడిసిఎల్ ఎస్ఈ ప్రదీప్ కుమార్, విద్యుత్ శాఖ ఈఈలు, సోలార్ వెండర్లు తదితరులు పాల్గొన్నారు..



# టైలర్స్ దినోత్సవ వేడుకల్లో బీసి ఇందిరమ్మ



**బనగానపల్లె ఫిబ్రవరి 28నందిపత్రిక** ప్రపంచ టైలర్స్ దినోత్సవం సందర్భంగా శనివారం కోయిలకుంట్ల, బనగానపల్లె టైలర్స్ అసోసియేషన్ లు వేడుకలను నిర్వహించుకున్నారు బనగానపల్లె ఎంపిడిఓ కార్యాలయంలో ఈ వేడుకలను అసోసియేషన్ నిర్వహించారు. వారి ఆహ్వానం మేరకు మంత్రి బీసి జనార్దన్ రెడ్డి సతీమణి బీసి ఇందిరారెడ్డివేడుకలకు అతిధిగా హాజరై వేడుకల్లో పాల్గొని టైలర్స్ కు శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా మహిళ దర్జీలు ఆమెకు ఘన స్వాగతం పలికి సన్మానించారు.

# నంద్యాలలో ఘనంగా పీఎం వికాస్ నైపుణ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్







**నంద్యాల సిటీ బ్యూరో ఫిబ్రవరి 28 ( నంది పత్రిక )** ప్రధానమంత్రి విరాసత్ కా సంవర్ధన్ (పీఎంవికాస్ ) పథకం ద్వారా మైనారిటీ నిరుద్యోగ యువత కు కేంద్ర ప్రభుత్వ మైనారిటీ మంత్రిత్వ శాఖ అందిస్తున్న నైపుణ్య శిక్షణ ను సద్వినియోగం చేసుకోవాలని రాష్ట్ర న్యాయ, మైనారిటీ సంక్షేమ శాఖమాత్యులు ఎన్ఎండి ఫరూక్ అన్నారు.. శనివారం నాడు స్థానిక నేషనల్ డిగ్రీ కళాశాలలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారు ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రాన్ని ఆయన లాంచనం గా ప్రారంభం చేసారు.. ఈ కార్యక్రమం నేషనల్ విద్యా సంస్థల అధినేత డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ అధ్యక్షత న జరిగింది ఈ సందర్భంగా మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ ముస్లిం, క్రిస్టియన్ తదితర మైనారిటీ యువతకు వృత్తి నైపుణ్యాలను పెంచి ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యం తో కేంద్ర మైనారిటీవ్యవహారాల మంత్రిత్వ శాఖ పీఎంవికాస్ పథకాన్ని ప్రారంభించ్చిందని, దాని శిక్షణా కేంద్రాన్ని తన మంత్రిత్వ శాఖ ద్వారా నంద్యాల లో ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు.. ఈ శిక్షణ ను నంద్యాల ప్రాంత మైనారిటీ యువత చక్కగా వినియోగం చేసుకొని మంచి భవిష్యత్ పొందాలని అన్నారు.. డా. యస్. ఇంతియాజ్ అహ్మద్ మాట్లాడుతూ తమ కళాశాలలో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రంలో ఆరు నెలల వ్యవధి కల వేర్ హౌజ్ సూపర్వైజర్ మరియు డిజిటల్ మార్కెటింగ్ మేనేజర్ కోర్సు లు అందుబాటులో ఉన్నాయని, ఒక్కొక్క కోర్సు లో 200 సీట్స్ ఉన్నాయని తెలిపారు.. ఈ కోర్సు లలో శిక్షణ తో పాటు నెలకు 2000 రూపాయలు స్టైఫెండ్ ను కూడా కేంద్ర ప్రభుత్వం అందజేస్తుంది.. తమ కళాశాలను ఈ శిక్షణా కేంద్రం గా ఎన్నుకున్నందుకు రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ వారికి ఆయన ధన్యవాదములు తెలిపారు..

తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారం లోకి వచ్చిన గత 18 నెలల కాలంలో పదుల సంఖ్య లో జాబ్ మేళా లు నిర్వహించి వేలాది ఉద్యోగాల కల్పన చేసినట్లు తెలిపారు.. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర క్రిస్టియన్ మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ చంద్రశేఖర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ మనియార్ ఖలీల్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి అడ్వకేట్ రామచంద్రరావు , జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారిని సాబీహా పర్వీన్, టీడీపీ క్రిస్టియన్ సెల్ జోసెఫ్, నేషనల్ విద్యా సంస్థల సెక్రటరీ రఫీ అహ్మద్, ప్రిన్సిపాల్ వేణుగోపాల్ మరియు అధ్యాపకులు పాల్గొన్నారు..

# కొత్తపరిశోధనలు విద్యార్థుల్లో ప్రతిభను వెలికితీస్తాయి

**- విద్యాధికారులు నాగరాజు, ఇనాయతుల్లాలు**





**కొత్తపల్లి – నంది పత్రిక:** కొత్త కొత్త పరిశోధనలు విద్యార్థుల్లోని ప్రతిభను వెలితీస్తాయని మండల విద్యాధికారులు నాగరాజు, ఇనాయతుల్లాలు అన్నారు. శనివారం మండల పరిధిలోని గువ్వలకుంట్ల గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు, దుద్యాలలోని ఎంపీయూపీఎస్ ఉర్దూ పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ను జరుపుకొన్నారు. ముందుగా విద్యార్థులచే తయారు చేయబడ్డ 40 రకాల ప్రాజెక్టులను ఎగ్జిబిషన్ నందు ప్రదర్శించిన వాటిని పరిశీలించారు. విద్యార్థులు ఆసక్తిగా కొత్త కొత్త పరిశోధనలు, వివిధ ప్రాజెక్టులు చేయడం విశేషం అన్నారు. ఈ కార్యక్రమాలు విద్యార్థుల్లో సృజనాత్మకత, నైపుణ్యాలు, శాస్త్రీయ దృక్పదం అలవర్చుకోవడం, మూఢ నమ్మకాలు లేకుండా విద్యార్థులు చదువులో రాణించ గలుగుతారన్నారు. ఈ లాంటి ప్రాజెక్టుల ద్వారా ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులు ఎంఈఓలను సన్మానించారు. అదేవిధంగా సైన్స్ ఉపాధ్యాయులనుకూడా దుశ్శాలువలు, పూలమాలలతో సత్కరించారు. పాఠశాల ప్రదానోపాధ్యాయులు ఉశేనయ్య, ఉపాధ్యాయ బృందం,విద్యార్థులు పాల్గొన్నారు.

# ఘనంగాస్థానిక రవీంద్ర మహిళా డిగ్రీవ్యాసరచన మరియు సైన్స్ ఫెయిర్ పోటీలు ఉత్సాహభరిత



**కర్నూలు నంది పత్రిక....** స్థానిక రవీంద్ర మహిళా డిగ్రీ కళాశాల, అబ్బాస్ నగర్, కర్నూలులో జిల్లా యువజన సంక్షేమ శాఖ- సెట్కూరు ఆధ్వర్యంలో విజ్ఞాన శాస్త్రంలో మహిళలు: విక్సిత్ భారత్ ' అనే ఇతివృత్తం పై వక్తృత్వ, వ్యాసరచన మరియు సైన్స్ ఫెయిర్ పోటీలు ఉత్సాహభరిత వాతావరణంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థినుల ఉత్సాహం, ఆలోచనల లోతు, సమాజాభివృద్ధిపై వారి దృష్టికోణం కార్యక్రమానికి ప్రత్యేక శోభను చేకూర్చాయి. ఈ సందర్భంగా సెట్కూర్ సీఈఓ డాక్టర్ వేణుగోపాల్ మాట్లాడుతూ భారత ప్రభుత్వం ఈ సంవత్సరానికి విజ్ఞాన శాస్త్రంలో మహిళలు – విక్సిత్ భారత్' అనే ఇతివృత్తాన్ని నిర్ణయించడం మహిళా శక్తికి ఇచ్చిన గౌరవప్రదమైన గుర్తింపని పేర్కొంటూ, విజ్ఞాన రంగంలో మహిళలు ముందంజలో నిలిచి వికసిత భారత నిర్మాణంలో భాగస్వాములు కావాలని ఆకాంక్షించారు. కార్యక్రమాలు విద్యార్థినులలో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి దోహదపడతాయని తెలిపారు. వివిధ అంశాలలో నిర్వహించిన పోటీలలో విజేతలకు బహుమతులు మరియు ప్రశంసాపత్రాలు అందజేశారు.

**విజేతల వివరాలు:**వక్తృత్వం : 1) కురువ సోని 2) శివ కీర్తి 3) నందిని రెడ్డి వ్యాసరచన: 1) ఎం దివ్య ప్రశాంతి 2) డ్.శివాని 3) డి.శ్రావణి సైన్స్ ఫెయిర్ : 1) రాధా కళ్యాణి & టీం, 2) వరలక్ష్మి & టీం 3) వాసంతి & టీం ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ జ్యోతి, అధ్యాపకులు రేస్మా, సెట్కూరు సిబ్బంది పాల్గొన్నారు.

# జెఎన్ యూ విద్యార్థులపై కేంద్రం కక్షసాధింపు చర్య సరైనది కాదు.

## తీహార్ జైలుకు 14 మంది విద్యార్థి సంఘ నేతల అరెస్ట్ - వెంటనే విడుదల చేయాలి.

## వీసీని పదవి నుండి తొలిగించాలి.



**ఆళ్లగడ్డ ప్రతినిధి ఫిబ్రవరి 28 నంది పత్రిక** జవహర్లాల్ నెహ్రూ యూనివర్సిటీ విద్యార్థి సంఘ నేతలపై కేంద్ర ప్రభుత్వం కక్షసాధింపు చర్యలకు నిరసనగా ఎస్ ఎఫ్ ఐ మండల కమిటీ ఆధ్వర్యంలో నాలుగు రోడ్ల కూడలి సెంటర్ లో నిరసన తెలియజేసారని ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్ష,కార్యదర్శులు అజయ్ , లతీఫ్, మాట్లాడుతూ కుల వివక్షను తొలగించడానికి యుజిసి నిబంధనలను అమలు చేయాలని, తమ సమస్యలు పరిష్కరించాలని పోరాడిన జెఎన్ యూ విద్యార్థి సంఘ నేతలను కేంద్ర ప్రభుత్వం తీహార్ జైల్లో పెట్టడం సిగ్గుమాలిన చర్య అని. ఢిల్లీ పోలీసులు గురువారం రాత్రి 14 మంది జీచీఖ విద్యార్థి సంఘ నేతలపై కేసులు నమోదు చేసి, జైలుకు తరలించారు. ప్రభుత్వ అధికారి విధులను నిర్వర్తించకుండా అడ్డుకున్నారని, శారీరకంగా దాడి చేశారని విద్యార్థులపై అభియోగాలు మోపారు. పాటియాలా హౌస్ కోర్టు విద్యార్థి సంఘ నేతలకు బెయిల్ మంజూరు చేసిన. జైలు అధికారులు వారిని విడుదల చేయలేదంటే ఇది కక్ష సాధింపు చర్యయే వారున్నారు విద్యార్థి సంఘం ఆఫీస్ బేరర్లు అదితి మిశ్రా (అధ్యక్షురాలు), కె.గోపికా బాబు (వైస్ ప్రెసిడెంట్), డానిష్ అలీ (జాయింట్ సెక్రటరీ) సహా 14 మంది విద్యార్థి నేతలను జైలులో పెట్టారు. అరెస్టయిన వారిలో యూనియన్ మాజీ అధ్యక్షుడు నితీష్ కుమార్, ఎస్ఎఫ్ఐ నేతలు శ్యామ్ శశి, వర్కే పరక్కల్ తదితరులు ఉన్నారు. కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ వరకూ మార్చ్ నిర్వహించేందుకు ప్రయత్నించిన విద్యార్థులపై పోలీసులు బలప్రయోగం చేయడంతోపాటు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. విద్యార్థులకు శుక్రవారం పాటియాలా హౌస్ కోర్టు బెయిల్ మంజూరు చేసింది. జైలు అధికారులు విద్యార్థి సంఘ నేతలను విడుదల చేయలేదు.గురువారం ఢిల్లీ పోలీసులు, సిఆర్ పిఎఫ్, రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సహా కేంద్ర దళాలు 51 మంది విద్యార్థులను అదుపులోకి తీసుకున్నాయి. నిర్బంధంలో ఉన్న వారిని విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థులు పెద్ద ఎత్తున నిరసన తెలిపారు. దీంతో, శుక్రవారం ఉదయం పోలీసులు నిర్బంధంలో ఉన్న 37 మంది విద్యార్థులను విడుదల చేశారు. నిరసన తెలిపినందుకు బహిష్కరించిన జీచీఖ విద్యార్థులను వారిని తరగతులకు అనుమతి ఇవ్వలని డిమాండ్ చేశారు.జీచీఖ విసి శాంతిశ్రీ దులిపూడి పండిత్ ను పదవి నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.విసి దళితులకు వ్యతిరేకంగా, రాజ్యాంగ విరుద్ధమైన వ్యాఖ్యలు చేశారని ఎస్ఎఫ్ఐ విమర్శించింది. శాంతిశ్రీ విసిగా బాధ్యతలు స్వీకరించిన తరువాత, క్యాంపస్లో ప్రజాస్వామ్య హక్కులు బలహీనపడ్డాయని, విద్యా వాతావరణం క్షీణిస్తోందని పేర్కొంది. నిరసన తెలుపుతున్న విద్యార్థులపై తీసుకున్న చర్యలను ఉపసంహరించుకోవాలని, విశ్వవిద్యాలయంలో ఖాళీగా ఉన్న రిజర్వ్ పోస్టులకు పారదర్శక నియామకాలు చేపట్టాలని, ఆర్థిక వ్యవహారాలపై స్వతంత్ర ఆడిట్ నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండలం కమిటీ సభ్యులు సంతోష్, డేవిడ్, మహేష్ ,హుస్సేన్ వలి, రియాజ్ ,పాల్గొన్నారు.

# ఏ కోడూరులో పెన్షన్లను పంపిణీ చేసిన వడ్డు మధు



**బండి ఆత్మకూరు నంది పత్రిక ఫిబ్రవరి 28:** ఎన్టీఆర్ భరోసా కింద మంజూరైన పింఛన్లను శనివారం ఏ కోడూరు గ్రామంలో తెలుగుదేశం పార్టీ నాయకుడు వడ్డు మధుసూదన్ రెడ్డి పంపిణీ చేశారు. సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికి తిరిగి అర్హులైన లబ్ధిదారులందరికీ పింఛన్లను పంపిణీ చేశారు. ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అండతో గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడం జరుగుతుందని, వడ్డు మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది దినేష్, రవికుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు

# ఆదర్శ పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ డే సంబరాలు.

## విద్యార్థులు శాస్త్ర, సాంకేతిక పరిజ్ఞానం వైపు దృష్టిని సారించాలి: స్కూల్ చైర్మన్ ప్రసాద్



**రుద్రవరం ప్రతినిధి ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** రుద్రవరం ఆదర్శ పాఠశాలలో జాతీయ సైన్స్ డే వేడుకలు ఘనంగా నిర్వహించబడినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్కూల్ చైర్మన్ బి. ప్రసాద్ రావడం జరిగింది, మరియు సైన్స్ ఫ్యాకల్టీ నజియా మున్నీసా బేగం, లలిత, సుప్రియ అగ్రికల్చర్,మరియు ఇతర ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో విజయవంతంగా నిర్వహించబడింది.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ సైన్స్ ప్రాజెక్టులు, నమూనాలను ప్రదర్శించి తమ శాస్త్రీయ అవగాహనను చాటుకున్నారు. శాస్త్ర విజ్ఞాన ప్రాముఖ్యత, శాస్త్రవేత్తల సేవలు, రోజువారీ జీవితంలో శాస్త్రం వినియోగం వంటి అంశాలపై ఉపన్యాసాలు, ప్రదర్శనలు నిర్వహించబడ్డాయి.విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం, సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన లక్ష్యమని ఉపాధ్యాయులు తెలిపారు. ఈ వేడుకలు విద్యార్థులకు ఎంతో ప్రోత్సాహాన్ని అందించాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి బి. ప్రసాద్, స్కూల్ చైర్మన్, ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ శాస్త్ర విజ్ఞానం ప్రాముఖ్యతను వివరించారు. శాస్త్ర సంబంధిత కార్యక్రమాలు విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతగానో ఉపయోగపడతాయని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థులను, వేడుకలను విజయవంతంగా నిర్వహించిన ఉపాధ్యాయ బృందాన్ని పాఠశాల యాజమాన్యం అభినందించింది. అలాగే వివిధ పోటీల్లో మొదటి, రెండవ, మూడవ స్థానాలు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. ఆరవ తరగతి నుండి 9వ తరగతి వరకు ప్రతి విద్యార్థి వచ్చి ఈ ఎగ్జిబిషన్లో పాల్గొన్నారు చూసి చాలా ఆనందపడినారు.

# ఎన్టీఆర్ భరోసా పింఛన్ పేదలకు ఒక వరం

## ఉలిందకొండసింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ



**కర్నూలు నంది పత్రిక....** ఉలిందకొండ గ్రామంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమం లో పాల్గొన్న టీడీపీ సీనియర్ నాయకులు, సింగిల్ విండో చైర్మన్ ఇవి రమణ" మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు & తెలుగు దేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఉపముఖ్యమంత్రిపవన్ కళ్యాణ్ & మన ప్రియతమ నాయకురాలు పాణ్యం గౌరు చరిత రెడ్డి అక్క ఆదేశాల మేరకు, ఈ రోజు ఉలిందకొండ గ్రామంలో శనివారం, మార్చి నెల 1వ తేదీ ఆదివారం సెలవు కనుక ఒక్కరోజు ముందుగా ఈరోజు పంపిణీ చేయడం జరిగింది.. ఉలిందకొండ ఁణూ సీనియర్ నాయకులు జు.ఎ రమణ సింగిల్ విండో చైర్మన్ & క్లస్టర్ ఇంచార్జ్ ఆధ్వర్యంలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో సచివాలయ సిబ్బందితో కలిసి చీ= భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది.. అలాగే భర్త చనిపోయిన నెల లోపల కొత్తగా వచ్చిన 2 పింఛన్లను( హరిజన చిట్టెమ్మ & మంగలి వెంకట లక్ష్మి) వారికి కొత్త పింఛన్ పంపిణీ చేసి.. మన ప్రభుత్వం ఇలాగా తొందరగా పింఛను అందిస్తుందని తెలియజేశారు.. ఈ కార్యక్రమంలో ఉలిందకొండ యూనిట్ కన్వీనర్ర్యుద్ధం శ్రీకాంత్ మరియు బొగ్గుల షేక్షావలి బూత్ కన్వీనర్స్ కలి నారాయణ & షేక్ కలము మరియు కల్లూరు మండల ట్రెజరర్ కరీం భాష గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు చాంద్ భాషా & బట్టు అశోక్ & హరిజన చిన్నన్న & హరిజన దస్తగిరి మరియు టీడీపీ కార్యకర్తలు పాల్గొన్నరు.

# పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం



**కర్నూలు నంది పత్రిక..** .కల్లూరు మండలం, 37 వ వార్డు వెంకటేశ్వర స్వామి దేవాలయం పక్క వీధిలో పేదల సేవలో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొని, ఇంటింటికి వెళ్లి పెన్షన్లు పంపిణీ చేసిన గౌరు దంపతుల తనయుడు యువనాయకులు గౌరు జనార్ధన్ రెడ్డి మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంక్షేమ మరియు అభివృద్ధి కార్పొరేషన్ చైర్ పర్సన్ కమ్మరి పార్వతమ్మ పాల్గొని పింఛన్ల పంపిణీ చేయడం జరిగింది. ప్రజా సమస్యలు, మౌలిక సదుపాయాలు, ప్రభుత్వ పనితీరు వంటి అంశాలపై ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి జనార్ధన్ ఆచారి , 37 వ వార్డు ఇన్చార్జి సుతారు రాఘవేంద్ర , 41వ వార్డు ఇన్చార్జి నాగేశ్వరరావు , సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది...



# పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెంపుకు చర్యలు చేపట్టాలి

## జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి



**కర్నూలు, నంది పత్రిక.....**జిల్లాలో పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెంపుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి అధికారులను ఆదేశించారు..శనివారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్ లో డిస్ట్రిక్ట్ ఇండస్ట్రియల్ ఎక్స్పోర్ట్ ప్రమోషన్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు.. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లాలో ఎంఓయు చేసుకున్న పరిశ్రమల పురోగతిపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పరిశ్రమల స్థాపనకు ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు.. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా జిడిడిపి, తలసరి ఆదాయం పెరుగుతుందన్నారు.. అందుకు వీలుగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి, పెండింగ్ లేకుండా త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు... ప్రధానమంత్రి విశ్వ కర్మ పథకం కింద లబ్దిదారులకు త్వరితగతిన రుణాలు మంజూరు చేయాలని కలెక్టర్ ఎల్డీఎం ను ఆదేశించారు. అదే విధంగా పీఎంఈజిపి కింద కేటాయించిన లక్ష్యాలను సాధించడం జరిగిందని, మరింత లక్ష్యాన్ని పెంచి రుణాలను మంజూరు చేయించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారి, ఎల్డీఎం లను ఆదేశించారు.. ఎమ్ఎస్ఎంఈలకు సంబంధించి అవగాహన కల్పించి, ఎక్కువ మంది పారిశ్రామిక వేత్తలుగా ఎదిగే విధంగా ప్రజలను ప్రోత్సహించాలని కలెక్టర్ పరిశ్రమల శాఖ అధికారులను ఆదేశించారు..సమావేశంలో పరిశ్రమల శాఖ జిఎం అశోక్ కుమార్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ ఈఈ కిషోర్ కుమార్ రెడ్డి, ఎల్డీఎం రామచంద్రరావు, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ మధుసూదన్ రెడ్డి, డిపిఓ భాస్కర్, డిఆర్డిఏ పిడి రమణారెడ్డి, ఎస్సీ ఎస్టీ ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ రాజామహేంద్రనాథ్, ఛాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ విజయ్ కుమార్ రెడ్డి, జిల్లా దళిత్ ఇండస్ట్రీస్ చాంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ దిలీప్ కుమార్, ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు..

# ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ



**కర్నూలు నంది పత్రిక....** ఎన్టీఆర్ భరోసా పెన్షన్ల పంపిణీ మా పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే,నంద్యాల పార్లమెంటు అధ్యక్షురాలు గౌరు చరితక్క ఆదేశాల మేరకు, మార్చి ఒకటో తారీకు ఇవ్వవలసిన పెన్షన్లు మార్చి 1 ఆదివారము సెలవు దినం కావడంతో మా తెలుగుదేశం ప్రభుత్వము, మరియు నారా చంద్రబాబునాయుడు ఆదేశాలు మేరకు అలాగే మా యువ నాయకులు ఐటి మినిస్టర్ విద్యా శాఖ మంత్రి వర్యులు,ఆదేశానసారం శనివారం తారీఖున పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది. నెరవాడ లో పెన్షన్లు ప్రజలకు ఇంటి దగ్గరికి వెళ్లి సచివాలయం సిబ్బంది పంచాయతీ కార్యదర్శి వరలక్ష్మి, వెల్ఫేర్ లాల్ అహమ్మద్ తో మేము నెరవాడ టిడిపి ఇన్చార్జి జాఫర్, భాస్కర్ నాయుడు, మద్దిలేటి, తిరుమలేష్, అల్లిపిర, మౌలాలి మిన్నెల, టిడిపి కార్యకర్తలు కలిసి పెన్షన్లు పంపిణీ చేయడం జరిగింది.

# శివసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవం

**నంది పత్రిక -ప్యాపిలి** స్థానిక ప్యాపిలి పట్టణంలోని శ్రీ శివసాయి ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో జాతీయ సైన్స్ దినోత్సవాన్ని శనివారం విద్యార్థులు, ఉపాధ్యాయులు అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆలా శ్రీదేవి మాట్లాడుతూ.. భారత రత్న, నోబెల్ బహుమతి గ్రహీత సర్ సి.వి. రామన్ జీవిత విశేషాలను, సైన్స్ రంగంలో ఆయన చేసిన విశేష కృషిని కొనియాడారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పట్ల అవగాహన కల్పించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. నిత్య జీవితంలో సైన్స్ యొక్క ఆవశ్యకత గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు.సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు స్వయంగా తయారు చేసిన వివిధ రకాల సైన్స్ పరికరాలు, ప్రయోగాలు మరియు ప్రదర్శనలు అందరినీ విశేషంగా ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమ ప్రతిభతో శాస్త్రీయ విలువలను చాటిచెప్పారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మల్లిక, సంధ్య, కృష్ణవేణి, సంధ్యారాణి, హరిత, హరితకుమారి, శ్రీవిద్య, మనేశ్వరి, పద్మావతి, డి.కృష్ణవేణి, ఏ. రాజేష్ బాబు, కె. రాజేష్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# రాయలసీమ యూనివర్సిటీ లో జరుగుతున్న ఏజీ ఆడిట్ ఓ బూటకం.

**సెటిల్ మెంట్స్ తో ఫైల్స్ క్లోజ్**

**తాజా, మాజీలు క్యూ కడుతున్న వైనం.**

**ఆడిట్ అధికారికి కాసుల వర్షం.**

**పక్క ఆధారాలతో ఉన్నతాధికారులకు ఫిర్యాదులు చేస్తాం.**

**ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్.శరత్ కుమార్**

కర్నూలు నంది పత్రిక....రాయలసీమ యూనివర్సిటీలో జరుగుతున్న ఏజీ ఆడిట్ ఓ బూటకమని ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్ శరత్ కుమార్ మండిపడ్డారు. శనివారం రాయలసీమ యూనివర్సిటీలో ఒక సమావేశం ఏర్పాటు చేసి ఆడిట్ జరుగుతున్న తీరును ఎండగట్టారు. రాష్ట్ర గవర్నర్ ఆదేశించిన ఏజీ ఆడిట్.. ఆడిట్ అధికారులకు కాసుల వర్షం కురిపిస్తుంది.. ఆడిట్లోని ఓ అధికారి పాత తప్పులను గత అధికారులు, ప్రస్తుత అధికారులను బ్లాక్ మెయిల్ చేస్తూ లక్షల్లో దండుకుంటున్నారని ఆరోపించారు. ఈ క్రమంలో సంగమేశ్వర భవన్ జి ప్లస్ త్రీ కి అనుమతి తీసుకుని.. జి ప్లస్ టు నిర్మాణాలు చేసి దాదాపు 30 లక్షల రూపాయలు బిల్లులు కాజేసిన మాజీ రిజిస్ట్రార్ పిలిపించుకుని శుక్రవారం నాడు సెటిల్మెంట్ చేసుకుని ఫైల్ క్లోజ్ చేసినట్లు తమకు సమాచారం ఉందని తెలిపారు.. ఇలా పలు కేసుల్లో ఉన్న అధికారులు, ఉద్యోగులను ఒక్కొక్కరిగా పిలిపించి రాయలసీమ యూని వర్సిటీలో దందాలకు తెగబడడాన్ని ఆధారాలతో సహా రాష్ట్ర గవర్నర్, మంత్రి లోకేష్ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు. అదేవిధంగా వర్సిటీ మెన్స్, ఉమెన్స్ వసతి గృహాల్లో లక్షలాది రూపాయలు దోపిడీకి గురయ్యాయని, వాటిపై ఇప్పటికే ఉన్నత అధికారులకు పలుమార్లు ఫిర్యాదు చేయగా, వాటిపై ఏమాత్రం దృష్టి సారించకుండా, ఆడిట్ కు వాటిని ఇవ్వకుండా దాటి



వేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన రాయలసీమ యూనివర్సిటీలో 2008 నుంచి నేటి వరకు కోట్ల రూపాయలు అవినీతి, అక్రమార్కుల చేతిలో దోపిడీకి గురైందని వాపోయారు. ఇలాంటి క్రమంలో వర్సిటీని కాపాడుకునేందుకు జిల్లా స్థాయి ఉద్యమాలకు శ్రీకారం చుట్టి.. రాయలసీమ యూనివర్సిటీలో నిష్పక్షపాతంగా ఏజి ఆడిట్ జరిగేలా ఉద్యమిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ నాయకులు ఆలీ,రాజు, హరీష్ తదితరులు పాల్గొన్నారు.

# టీజీఎస్పీ సిబ్బందికి ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ ఉచిత మెగా ఆరోగ్య శిబిరం

**తొలి బెటాలియన్ కమాండెంట్ శ్రీ మురళీకృష్ణ ప్రారంభం**

**120 మంది సిబ్బందికి పరీక్షలు**



హైదరాబాద్, నంది పత్రిక.... ఆమీర్‌పేట్‌లోని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్, ఆస్టర్ వాలంటీర్స్ పవర్డ్ బై హ్యూమానిటీ సామాజిక సేవా కార్యక్రమం కింద, తెలంగాణ స్టేట్ స్పెషల్ పోలీస్ (టీజీఎస్పీ) తో కలిసి యూసుఫ్‌గూడ యూనిట్ హాస్పిటల్‌లో శనివారం ఉచిత మెగా ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించింది. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు జరిగిన ఈ శిబిరంలో టీజీఎస్పీ సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ శిబిరాన్ని తొలి బెటాలియన్ కమాండెంట్ శ్రీ మురళీకృష్ణ ప్రారంభించారు. పోలీసు సిబ్బందికి నిపుణుల వైద్య సేవలను అందించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ యాజమాన్యాన్ని ఆయన అభినందించారు. శిబిరంలో మొత్తం 120 మంది టీజీఎస్పీ సిబ్బంది సమగ్ర ఆరోగ్య పరీక్షలు చేయించుకున్నారు. రక్తపోటు, ర్యాండమ్ బ్లడ్ షుగర్, ఈసీజీ, 2డీ ఎకో, బోన్ మినరల్ డెన్సిటీ (బీఎండీ), పుల్మనరీ ఫంక్షన్ టెస్ట్ (పీఎఫ్‌టీఎ), హ్యాండ్ డాప్లర్, కంటి పరీక్షలు వంటి పలు నిర్ధారణ పరీక్షలు నిర్వహించారు. అలాగే కార్డియాలజీ, గైనకాలజీ, గ్యాస్ట్రోఎంటరాలజీ, ఆర్థోపెడిక్స్, జనరల్ మెడిసిన్, వాస్క్యులర్ సర్జరీ విభాగాల్లో నిపుణుల సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో డా. తనూజ (గైనకాలజిస్ట్), డా. శ్రీధర్ (ఆర్థోపెడిక్ నిపుణుడు), డా. ప్రణయ్ (వాస్క్యులర్ సర్జన్), డా. హర్ష తేజ (మెడికల్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్) పాల్గొని సేవలందించారు. ఈ సందర్భంగా కమాండెంట్ మురళీకృష్ణ మాట్లాడుతూ, "ప్రజల రక్షణలో నిత్యం నిమగ్నమై ఉన్న పోలీసు సిబ్బంది ఆరోగ్యం అత్యంత కీలకం. క్రమం తప్పకుండా ఆరోగ్య పరీక్షలు చేయించుకోవడం ద్వారా అనేక వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించవచ్చు. ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించిన ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్‌కు మా ధన్యవాదాలు," అని తెలిపారు. పోలీసు సిబ్బందిలో ముందస్తు ఆరోగ్య పరీక్షలపై అవగాహన పెంచడం, జీవనశైలి సంబంధిత వ్యాధులను ప్రారంభ దశలోనే గుర్తించడం ఈ శిబిరం ప్రధాన ఉద్దేశమని నిర్వాహకులు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను కొనసాగిస్తామని ఆస్టర్ ప్రైమ్ హాస్పిటల్ యాజమాన్యం వెల్లడించింది.

# ప్రజారోగ్యంతో చెలగాటం వద్దు

**కల్తీ పదార్థాల పట్ల అప్రమత్తత అవసరం: తహసిల్దార్ శ్రీనివాసులు.**

నందికొట్కూరు ఫిబ్రవరి 28( నంది పత్రిక) జిల్లా కలెక్టర్ రాజకుమారి గనియా ఆదేశాల మేరకు నందికొట్కూరు పట్టణం లోని సంగయ్యపేట లో కల్తీ పదార్థాల మీద వివిధ శాఖల అధికారులు అవగాహనా కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో నందికొట్కూరు తహసీల్దార్ శ్రీనివాసులు, ప్రోహిబిషన్ మరియు ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ ఎస్. రామాంజనేయులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయం పరిపాలన అధికారి అమరేంద్రుడు, మున్సిపాలిటీ టౌన్ ప్లానింగ్ అధికారి రంగస్వామి, నంద్యాల ఫుడ్ ఇన్స్పెక్టర్ ఖాసీమ్ వలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా తహసిల్దార్ శ్రీనివాసులు మాట్లాడుతూ నేటి యాంత్రిక జీవనంలో మనం తినే ఆహారం ఎంతవరకు సురక్షితం పాలు మొదలుకొని పప్పు దినుసుల వరకు.. మనం వాడే ప్రతి వస్తువులోనూ ఏదో ఒక కల్తీ జరుగుతూనే ఉందనీ కేవలం లాభాపేక్ష కోసం కొందరు వ్యాపారులు చేసే ఈ చర్యలు సామాన్యుల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నాయన్నారు. నిత్యం మనం వాడే వస్తువుల్లో జరిగే కొన్ని సాధారణ కల్తీలను గమనిస్తే, పాలు తయారీకి నీళ్లతో పాటు యూరియా, డిటర్జెంట్, స్టార్చ్ పొడి కలపడం.



నూనెలు తయారీకి ఖరీదైన నూనెలలో చవక రకం ఆర్జిమోన్ ఆయిల్ లేదా మినరల్ ఆయిల్ కలపడం జరుగుతుంద న్నారు. కారం తాయారీకి ఇటుక పొడి లేదా కృత్రిమ రంగులు (మెటానిల్ ఎల్లో) వాడటం. పప్పు దినుసులు తయారీకి పాలిష్ కోసం హానికరమైన రంగులు, రాళ్లు, మట్టి బెడ్డలు కలపడం.

పండ్లను త్వరగా పండించడానికి 'కాల్షియం కార్బైడ్' వంటి విషపూరిత రసాయనాలు వాడటం జరుగుతుందని వాటిని మానుకోవాలని వ్యాపారులకు సూచించారు. అనంతరం ఎక్సైజ్ సీఐ రామాంజనేయులు మాట్లాడుతూ తేనెలో బెల్లం పాకం లేదా చక్కెర నీరు కలపడం. నాటుసారా తయారీ లో ఆశాస్త్రీయ పద్ధతి ద్వారా తయారు చేసిన నాటుసారా తాగడం వలన అనేక అనారోగ్య సమస్య తలేత్తుతాయన్నారు. అలాగే ఈ నాటుసారా కు అలవాటు పడిన వారికీ డి-అడిక్షన్ కేంద్రాల ద్వారా వారిలో మార్పు తీసుకొని రావచ్చునని ఆయన తెలియజేశారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ ఖాసిం వలి మాట్లాడుతూ

**కల్తీ ఆహారం, ఆరోగ్య సమస్యలు** కల్తీ ఆహారం తీసుకోవడం వల్ల తక్షణమే కాకుండా, దీర్ఘకాలంలో తీవ్రమైన అనారోగ్య సమస్యలు తలెత్తుతాయనీ . జీర్ణక్రియ సమస్యలు, విరోచనాలు, వాంతులు, కడుపునొప్పి. అవయవాల దెబ్బతినడం, కాలేయం,కిడ్నీ సంబంధిత వ్యాధులు. కృత్రిమ రంగులు, రసాయనాల వల్ల ప్రాణాంతక క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు . అలర్జీలు మరియు ఇతర చర్మ సమస్యలు వస్తాయి అని తగు జాగ్రత్తలు పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ముద్ర ఉన్న వస్తువులనే కొనుగోలు చేయాలన్నారు . తయారీ తేదీ, గడువు ముగిసే తేదీ తప్పక చూసి కొనండి. తక్కువ ధరకు లభించే విడిగా ఉండే వస్తువులు వద్దనీ,విడిగా అమ్మే నూనెలు, పొడులు కాకుండా ప్యాక్ చేసిన నాణ్యమైన వస్తువులను ఎంచుకోండి. ఏదైనా కల్తీ అని గుర్తించినా, ఎక్కడైనా కల్తీ జరుగుతున్నట్లు గుర్తిస్తే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్ లో కానీ, ఆహార భద్రతా అధికారులకు కూడా ఫిర్యాదు చేయవచ్చునని తెలిపారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది మరియు ప్రజలు పాల్గొన్నారు.

# కోనేటమ్మ పల్లెలో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి చేసిన మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి.



నందికొట్కూరు ఫిబ్రవరి 28( నంది పత్రిక) మండల పరిధిలోని కొనెటమ్మా పల్లె గ్రామంలో శనివారం గ్రామ సర్పంచ్ దామోదర్ రెడ్డి ఆధ్వర్యంలో సిసి రోడ్ నిర్మాణానికి భూమి పూజ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిడిపి మండల కన్వీనర్ మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి , నంద్యాల పార్లమెంట్ ఉపాధ్యక్షురాలు ప్రసన్న లక్ష్మి లు హాజరయ్యారు. అనంతరం సిసి రోడ్ నిర్మాణమునకు సర్పంచ్ దామోదర్ రెడ్డి, మండ్రా సురేంద్ర నాథ్ రెడ్డి లు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వెంకటరమణ, వేణు, గ్రామ సచివాలయ సిబ్బంది, బూత్ ఇన్చార్జి బోరెల్లి ప్రకాశం, బి స్వాములు, బి రఘు, బి తిరుపాలు, దేవరాజ్, కే మోహన్, జంగోలి కృష్ణ, మరియు గ్రామ ప్రజలు టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# వృద్ధాలివ్వండి నిత్యవసర సరుకులు తీసుకోండి

**స్వచ్ఛ రథంను ప్రారంభించిన కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని**




మహానంది ఫిబ్రవరి 28 (నంది పత్రిక):- వ్యర్థాలివ్వండి నిత్యవసర సరుకులు తీసుకోండి అని కేసీ కెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి, ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మహానంది మండల కేంద్రం తిమ్మాపురం గ్రామంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద స్వచ్ఛరథంను ప్రారంభించారు. గ్రామాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రభుత్వం స్వచ్ఛ రథంను ప్రారంభించిందన్నారు. ఇంటింటికీ వచ్చే 'స్వచ్ఛ రథం'కు పనికిరాని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం తదితర వస్తువులు ఇచ్చి సరిపడా తూకం వేసి నిత్యవసర సరుకులు తీసుకోవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల, డిప్యూటీ ఎంపీడీవోలు భార్గవి లత, సంజీవ కుమార్, ఎంఈఓ రామసుబ్బయ్య,ఏపీవో మల్లికార్జున, తిమ్మాపురం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు నూలు వెంకటరంగయ్య,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామల జనార్దన్ రెడ్డి,టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, తెలుగుగంగ 9వ బ్లాక్ చైర్మన్ హరినాథ్ రెడ్డి,పంచాయతీ సెక్రెటరీలు ,తదితరులు పాల్గొన్నారు.




# మా దేశంలో పాలనను మార్చడం అసాధ్యం: ట్రంప్‌పై ఇరాన్ మంత్రి ఆగ్రహం

తమ దేశంలో పాలనను మార్చడం అసాధ్యమని ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాఘ్చి అన్నారు. తమకు ఎవరి సాయం అవసరం లేదని, మమ్మల్ని మేం రక్షించుకోగలమని పేర్కొన్నారు. తమ దేశానికి వ్యతిరేకంగా అమెరికా, ఇజ్రాయెల్ సైనిక చర్యలను ప్రారంభించి ఉండవచ్చని, కానీ పాలనను మాత్రం మార్చలేదని అన్నారు. ఉద్రిక్తలను తగ్గించుకోవడం అవసరమని అభిప్రాయపడ్డారు.

# జెడ్పీ ఉన్నత పాఠశాలలో ఘనంగా జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు




కాశినాయన ఫిబ్రవరి 28 (నంది పత్రిక ): కాశినాయన మండలంలోని రెడ్డి కొట్టాల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం జాతీయ సైన్స్ దినోత్సవ వేడుకలు హెచ్ఎం వాకా చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఎంఈఓ నిర్మల పరిశీలించి, విద్యార్థుల ప్రతిభపై సంతృప్తి వ్యక్తం చేశారు. విద్యార్థులకు శాస్త్రీయ దృక్పథం పెంపొందించేందుకు ఉపాధ్యాయులు శ్రీలత, పరిమళ జ్యోతి, విజయలక్ష్మి చక్కటి శిక్షణ అందించి పలు రకాల సైన్స్ ప్రయోగాలు, మోడల్స్ తయారు చేయించారు. విద్యార్థులు రూపొందించిన ప్రయోగాలు, నమూనాలను ఎంఈఓ నిర్మల పరిశీలించి, వాటి పనితీరును విద్యార్థుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన వహీదా, నిఖిత, శిరీష, సిద్ధేశ్వర్ రెడ్డి, ఉదయ్, సిరి, మనిశ్వితలకు రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత పరిమళ జ్యోతి బహుమతులను ఎంఈఓ నిర్మల చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్రపతి అవార్డు గ్రహీత దాదా పీర్, ఖదీర్ బాష, మహేష్, సురేష్ కుమార్, బాష, వెంకట సుబ్బయ్య, దేవరాజు, సావిత్రి తదితర ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు.

# ప్రజా సంక్షేమమే ధ్యేయం కూటమి ప్రభుత్వం లక్ష్యం



మహానంది ఫిబ్రవరి 28 (నంది పత్రిక):- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం ముందుకెళ్తుందని కేసీకెనాల్ ప్రాజెక్టు కమిటీ చైర్మన్ బన్నూరు రామలింగారెడ్డి,ఎంపీపీ బుడ్డారెడ్డి యశస్విని పేర్కొన్నారు. మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలో లబ్ధిదారులకు ఎన్టీఆర్ భరోసా పింఛన్లను పంపిణీ చేశారు. 1వ తేదీ ఆదివారం సెలవుదినం కావడంతో సీఎం ఆదేశాలతో ఒకరోజు ముందుగానే లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో మహబూబ్ దౌల, డిప్యూటీ ఎంపీడీవోలు భార్గవి లత, సంజీవ కుమార్, తిమ్మాపురం వ్యవసాయ పరపతి సంఘం అధ్యక్షుడు నూలు వెంకటరంగయ్య,తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు శ్యామల జనార్దన్ రెడ్డి, టీడీపీ మండల అధ్యక్షుడు కంచర్ల శివశంకర్ చౌదరి, మాజీ ఎంపీపీ నాగభూపాల్ రెడ్డి, తెలుగుగంగ 9వ బ్లాక్ చైర్మన్ హరినాథ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# భూసార పరీక్ష కేంద్రాల ద్వారా రైతులకు సమగ్ర సేవలు అందించాలి

**జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా**



నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి 28(నంది పత్రిక):- రైతులకు భూసార పరీక్ష కేంద్రాల ద్వారా అవసరమైన సేవలను సమర్థవంతంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి వ్యవసాయ అధికారులను ఆదేశించారు. శనివారం నంద్యాల పట్టణంలోని పాత మార్కెట్ యార్డు ప్రాంగణంలో ఉన్న భూసార పరీక్ష కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా వ్యవసాయ అధికారి వెంకటేశ్వర్లు కలెక్టర్ వెంట ఉన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భూసార పరీక్షల ద్వారా నేలలో ఉన్న పోషకాల లోపాలను గుర్తించి, అవసరమైనంత మేరకే ఎరువులను వినియోగించేలా రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అవసరానికి మించి రసాయన ఎరువులు వినియోగించకుండా ఉండటం ద్వారా పర్యావరణ కాలుష్యాన్ని నివారించవచ్చని సూచించారు. ఖరీఫ్ సీజన్‌లో 22 వేల మట్టి నమూనాలను సేకరించి వాటికి సంబంధించిన సాయిల్ హెల్త్ కార్డులు (మట్టి ఆరోగ్య పరీక్ష కార్డులు) రైతులకు అందజేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ మరియు ప్రకృతి వ్యవసాయ శాఖల ఆధ్వర్యంలో ప్రకృతి వ్యవసాయం చేస్తున్న రైతుల పొలాల నుండి 20 వేల మట్టి నమూనాలను సేకరించి వారికి కూడా సాయిల్ హెల్త్ కార్డులు అందజేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు పేర్కొన్నారు. ఇప్పటివరకు 14 వేల మట్టి నమూనాల పరీక్షలు ప్రారంభమైనట్లు తెలియజేస్తూ, మార్చి నెలాఖరులోగా అన్ని నమూనాల పరీక్షలను పూర్తి చేయాలని భూసార పరీక్ష కేంద్ర సిబ్బందికి ఆదేశించారు. భూసార పరీక్ష కేంద్రానికి అవసరమైన మున్సిపల్ తాగునీటిని నిరంతరంగా సరఫరా చేయాలని మున్సిపల్ కమిషనర్‌కు ఆదేశాలు జారీ చేశారు. కేంద్రంలో పరీక్షలు నిర్వహించేందుకు, మట్టి నమూనాలు భద్రపరచేందుకు అదే భవనంలో ఉన్న రెండు గదులను కేటాయించాలని సిబ్బంది కోరగా, మార్కెట్ కమిటీ సెక్రటరీ మరియు ఛైర్మన్‌తో చర్చించి సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. అలాగే, కేంద్రానికి అవసరమైన విద్యుత్ సదుపాయం, రసాయనాల నిల్వ కోసం అలమారాలు తదితర మౌలిక వసతుల కోసం ప్రతిపాదనలు సమర్పిస్తే వాటిపై తగు చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ స్పష్టం చేశారు.

# మహిళలు, బాలల రక్షణ సైబర్ నేరాలు, రహదారి భద్రత పై అవగాహన...



కర్నూలు నంది పత్రిక..... కర్నూలు ఎస్పీవిక్రాంత్ పాటిల్ ఐపియస్ ఆదేశాల మేరకు జిల్లాలో మహిళలు, బాలల రక్షణ, సైబర్ నేరాల నివారణ, రహదారి భద్రత మరియు పోలీస్ సేవల పై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు పోలీసు అధికారులు విస్తృత స్థాయిలో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలు మరియు పట్టణాలు, గ్రామాలను సందర్శించి సీఐలు, ఎస్సైలు, జీఎంఎస్కేలు కలిసి వివిధ అవగాహన సమావేశాలు నిర్వహించారు. ఈ కార్యక్రమాలలో ప్రధానంగా మహిళలపై నేరాలు , బాల్య వివాహాల నిరోధం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ పై అవగాహన, ఈవ్ టీజింగ్ పై నియంత్రణ, సైబర్ నేరాలు, ఆన్‌లైన్ మోసాలు, ట్రాఫిక్ నిబంధనలు , పోలీస్ సేవల గురించి సూచించారు. ఏవైనా అనుమానాస్పద సంఘటనలు గమనించిన వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో ఉపయోగించాల్సిన డయల్ 112 , డయల్ 100 , 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ గురించి వివరించారు.

# ఉగాది ఉత్సవాలను పటిష్టంగా నిర్వహించాలి

### భక్తులకు పూర్తి స్థాయి సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి28(నంది పత్రిక):–** శ్రీశైలంలో మార్చి 16 నుంచి 20 వరకు నిర్వహించనున్న ఉగాది ఉత్సవాలను ఘనంగా, ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్‌లో నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆమె ఉత్సవ ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. జిల్లా ఎస్పీ శ్రీ సునీల్ షోరాణ్, జాయింట్ కలెక్టర్ కొల్లాబత్తుల కార్తీక్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఉగాది పర్వదినం సందర్భంగా శ్రీశైలం క్షేత్రానికి ఉమ్మడి తెలుగు రాష్ట్రాలతో పాటు కర్ణాటక రాష్ట్రం నుంచి కూడా భారీగా భక్తులు తరలివస్తారని తెలిపారు. గత సంవత్సరం సుమారు 7 లక్షల మంది భక్తులు స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారని, ఈ సంవత్సరం కూడా అదే స్థాయిలో రద్దీ ఉండే అవకాశమున్నందున ముందస్తు ఏర్పాట్లు చేపట్టినట్లు పేర్కొన్నారు. మార్చి 2వ తేదీ నుంచి పాదయాత్ర భక్తులకు అనుమతి ఉంటుందని వెల్లడించారు.

**త్రాగునీరు వైద్య సదుపాయాలు** భక్తులకు సమృద్ధిగా త్రాగునీరు అందించేందుకు రోజుకు 4 నుంచి 5 లక్షల నీటి బాటిళ్లు సిద్ధంగా ఉంచాలని సూచించారు. నీటి నాణ్యతను క్రమం తప్పకుండా పరీక్షించాలని ఆదేశించారు. మార్చి 8వ తేదీ నుంచి ప్రధాన ప్రదేశాలు, పార్కింగ్ స్థలాలు, పాదయాత్ర మార్గాల్లో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసి రొటేషన్ పద్ధతిలో వైద్యులను అందుబాటులో ఉంచాలని డిఎంహెచ్‌ఓను ఆదేశించారు. బయో మెడికల్ వ్యర్థాలను ప్రత్యేకంగా రెడ్ కలర్ డస్ట్‌బిన్లలో సేకరించి తక్షణం నిర్వహించాలని సూచించారు.

**పారిశుద్ధ్యం మౌలిక వసతులు** ఆర్‌డబ్ల్యుఎస్, పంచాయతీ రాజ్ శాఖలు సమన్వయంతో పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించాలని పేర్కొన్నారు. భక్తులు వినియోగించిన ప్లాస్టిక్ బాటిళ్లు, ఇతర వ్యర్థాలను నిర్దిష్ట ప్రదేశాల్లో సేకరించేలా చర్యలు తీసుకోవాలని ఆలయ ఈఓను ఆదేశించారు. గాలివానలు వచ్చినా షెడ్లు, తాత్కాలిక నిర్మాణాలు దృఢంగా ఉండేలా ఆర్ అండ్ బి శాఖ తనిఖీలు నిర్వహించాలని తెలిపారు. విద్యుత్ తీగలు వేలాడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

**పార్కింగ్ – ట్రాఫిక్ నిర్వహణ** పార్కింగ్ ప్రదేశాల్లో తగినంత వెలుతురు, త్రాగునీటి సదుపాయం కల్పించడంతో పాటు వాహనాలు మొరాయించినపుడు తరలించేందుకు క్రేన్లు, టోయింగ్ వాహనాలు మెకానిక్స్‌తో సహా సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. లింగాలగట్టు, పాతాళగంగా ప్రాంతాల్లో ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని మత్స్య శాఖకు సూచించారు.

**భక్తుల సౌకర్యం – భాషా సేవలు** తెలుగు, కన్నడ భక్తుల కోసం 'మే ఐ హెల్ప్ యూ' డెస్క్‌లను పెంచాలని, ముఖ్యంగా కన్నడ భక్తులు అధికంగా వచ్చే ప్రాంతాల్లో ఏర్పాటు చేయాలని తెలిపారు. పబ్లిక్ అడ్రస్ సిస్టమ్ ద్వారా కన్నడలోనూ ప్రకటనలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. నిత్యావసర వస్తువులు అధిక ధరలకు విక్రయించకుండా పర్యవేక్షణ చేయాలని, భద్రతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలని ఆదేశించారు.

**దర్శన ఏర్పాట్లు** రోజుకు 8,000 నుంచి 10,000 మందికి స్లాట్ విధానంలో దర్శనం కల్పించనున్నట్లు తెలిపారు. ఒక్కో స్లాట్ రెండు గంటల పాటు ఉండగా, మొత్తం ఎనిమిది గంటలు స్లాట్ దర్శనం నిర్వహిస్తారు. మిగిలిన సమయంలో ఉచిత దర్శనం కొనసాగుతుంది. స్పర్శ దర్శనం ప్రారంభానికి



గంటన్నర ముందే ఉచిత దర్శనం క్యూ లైన్లను ఖాళీ చేసేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని దర్శన సమయాల వివరాలు డిస్ప్లే బోర్డులపై స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. పార్కింగ్ నిర్వహణ, విద్యుత్ భద్రత, టోల్ మినహాయింపు (మార్చి 1619 వరకు), పాతాళగంగా బోటు సేవలలో భద్రతా ప్రమాణాలపై ప్రత్యేక దృష్టి సారించాలని తెలిపారు. భక్తుల రద్దీని బట్టి 6వ తేదీ నుంచి వాలంటీర్లను నియమించే అంశంపై చర్యలు చేపట్టినట్లు తెలిపారు. కర్ణాటక, అనంతపురం ప్రాంతాల నుంచి వాలంటీర్లను సమీకరించనున్నట్లు చెప్పారు. కన్నడ భాష తెలిసిన పోలీసు సిబ్బందిని కర్నూలు జిల్లా నుంచి రప్పించేందుకు ఇప్పటికే లేఖ రాసినట్లు వెల్లడించారు. ఆత్మకూరు అటవీ శాఖ డిడి విఘ్నేష్ అపూర్వ మాట్లాడుతూ అటవీ ప్రాంతాల గుండా వచ్చే పాదయాత్ర మార్గాల్లో ఫైర్ వాచర్లు ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ప్రధాన పాయింట్ల వద్ద వైద్య శిబిరాలు ఏర్పాటు చేయనున్నట్లు చెప్పారు. అంతకుముందు దేవస్థాన ఈఓ శ్రీనివాసులు ఉగాది ఉత్సవాల ఏర్పాట్లపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ సమావేశంలో డిఆర్‌ఓ రామునాయక్, ఆర్డీఓలు, డిఎస్పీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## డోన్ కొత్త బస్టాండ్‌లో ఎమ్మెల్యే కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆకస్మిక తనిఖీ



**నంది పత్రిక –డోన్** డోన్ పట్టణంలోని కొత్త బస్టాండ్‌ను శనివారం స్థానిక శాసనసభ్యులు శ్రీ కోట్ల జయసూర్యప్రకాష్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. బస్టాండ్‌లో ప్రయాణికులకు అందుతున్న కనీస సౌకర్యాలు, మౌలిక వసతులను ఆయన స్వయంగా పరిశీలించారు. తనిఖీలో భాగంగా బస్టాండ్ ఆవరణలోని పారిశుద్ధ్యం, తాగునీటి సదుపాయం, మరియు వాహనాల రాకపోకలను ఎమ్మెల్యే గారు నిశితంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన సంబంధిత అధికారులకు పలు కీలక సూచనలు చేశారు. బస్టాండ్ పరిసరాలను నిరంతరం శుభ్రంగా ఉంచాలని, ముఖ్యంగా టాయిలెట్స్ నిర్వహణలో ఎటువంటి నిర్లక్ష్యం వహించకూడదని ఆదేశించారు. క్యాంటీన్‌లో ప్రయాణికులకు విక్రయించే ఆహారం నాణ్యతగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రయాణికులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని స్పష్టం చేశారు. "ప్రజలకు మెరుగైన, సౌకర్యవంతమైన రవాణా సదుపాయాలను అందించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం అన్నారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు, స్థానిక ప్రజలతో ఎమ్మెల్యే నేరుగా మాట్లాడారు. వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజలు కోరిన సమస్యలను తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ప్రయాణికుల సేవే పరమావధిగా అధికారులు పని చేయాలని ఆయన ఈ సందర్భంగా హితవు పలికారు.

## దివ్యాంగుల పింఛన్లు పంపిణీ

### రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ మణి



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( నంది పత్రిక) ఫిబ్రవరి 28 :** కుప్పం మండలం చెక్కునత్తం పంచాయతీ స్వర్ణ గ్రామ సచివాలయం లో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో నూతన దివ్యాంగుల పింఛన్లు శనివారం రాష్ట్ర మొదలియార్ కార్పొరేషన్ డైరెక్టర్ చెక్కునత్తం మణి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల యువత అధ్యక్షులు కనకరాజు, స్థానిక నాయకులు బీరప్ప, మునిరత్నం బాలు, వినోద్, రామప్ప, దేవేంద్ర, తిమ్మప్ప, రామస్వామి, చంద్ర, పంచాయతీ కార్యదర్శి మురళి, సచివాలయం సిబ్బంది భువనేశ్వరి, జోష్నా, మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

## గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలి ... ప్రిన్సిపల్





**జూపాడుబంగ్లా ఫిబ్రవరి: 28( నంది పత్రిక)** విద్యార్థులు సర్ సి.వి.రామన్ ఆదర్శంగా తీసుకొని గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ప్రిన్సిపాల్ అన్నారు. జూపాడుబంగ్లా ఏపీ మోడల్ స్కూల్ లో నేషనల్ సైన్స్ దినోత్సవాన్ని నిర్వహించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సివి రామన్ భారతదేశం గౌరవించదగ్గ శాస్త్రవేత్త అని విద్యార్థులు గొప్ప శాస్త్రవేత్తలుగా ఎదగాలని ఆకాంక్షించారు. విద్యార్థులు ఆయా ప్రయోగాలు చేపట్టి ప్రదర్శనలో పెట్టారు . ప్రదర్శనలో పర్యావరణ పరిరక్షణ పౌరశక్తి విద్యుత్ ఉత్పత్తి రోబోటిక్స్ జల సంరక్షణ ఆరోగ్య శాస్త్రము భౌతిక శాస్త్రము ప్రయోగాలు భూగర్భ విశ్లేషణ భవిష్యత్తు టెక్నాలజీ వంటి అనేక ప్రాజెక్టులను విద్యార్థులు రూపొందించి ప్రదర్శించారు. విద్యార్థులు తయారుచేసిన ఎగ్జి బిట్స్ లను ప్రదర్శనలు పరిశీలించారు. ఈ ప్రదర్శన విద్యార్థుల సృజనాత్మకతను పరిశోధన మనస్తత్వాన్ని ప్రదర్శించే వేదికగా నిలిచిందని ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రమేష్ చెప్పారు. సమాజ వికాసానికి విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభద్రపడాలన్నారు. ప్రతి ఒక్కరిలో సృజనాత్మక ఉంటుంది దానిని వెలికి తీయడమే ప్రధాన లక్ష్యమన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతి శిశుమందిర్ హైస్కూల్ లో జాతీయ సైన్స్ డే.



**బేతంచెర్ల ఫిబ్రవరి 28 ( నందిపత్రిక ).** శ్రీ సరస్వతి శిశుమందిరం ఉన్నత పాఠశాల, బేతంచెర్ల నందు జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు సైన్స్ కు సంబందించిన రంగవల్లులు , మరియు వివిధ నమూనాలు, రూపోందించారు. అందులో హృదయం, మూత్ర పిండాలు, లిఫ్ట్, భూకంప అలారం, మరియు విద్యార్థులు చిత్రించిన ఆర్యబట్ట, బ్రాహ్మగుప్తా, వరాహ మిహరుడు, చరకుడు చిత్రాలు అందరిని ఆకర్శించాయి. సోమవారం జరిగిన ఈకార్యక్రమం లో ఈ ఎస్ మారుతీ కృష్ణన్, సముద్రాల మద్దిలేటీ స్వామి, మధుమోహన్ రెడ్డి సురేష్ బాబు లక్ష్మినారాయణ మరియు హెచ్.ఎం & స్టాఫ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## "వ్యర్థాలివ్వండి నిత్యవసర సరుకులు తీసుకోండి" అన్నారపు శేషిరెడ్డి.

### వెలుగోడు లో స్వచ్ఛ రథం ప్రారంభం




**వెలుగోడు, ఫిబ్రవరి 28 (నంది పత్రిక):** వెలుగోడు మండలం పరిధిలోని గ్రామాలను పరిశుభ్రంగా ఉంచే లక్ష్యంతో "వ్యర్థాలివ్వండి నిత్యవసర సరుకులు తీసుకోండి" వెలుగోడు మేజర్ సర్పంచ్ జైపాల్ మరియు పంచాయతీ కార్యదర్శి మల్లి నరేంద్ర పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పనుల వద్ద వెలుగోడు మండల సమన్వయకర్త అన్నారపు శేషిరెడ్డి రిబ్బన్ కటింగ్ చేసి'స్వచ్ఛ రథం'ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ప్రభుత్వం గ్రామాల్లో శుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ స్వచ్ఛ రథాన్ని ప్రవేశపెట్టింది. ఇంటింటికీ వెళ్లే ఈ రథానికి పనికిరాని ప్లాస్టిక్ బాటిళ్లు, కవర్లు, ప్యాకెట్లు, గాజు సీసాలు, పేపర్లు, పుస్తకాలు, అట్టపెట్టెలు, నూనె డబ్బాలు, ఎలక్ట్రానిక్ ప్లాస్టిక్ బాటిళ్లు, వ్యర్థాలు, ఇనుము, స్టీల్, అల్యూమినియం వంటి పునర్వినియోగయోగ్య వస్తువులను ఇవ్వవచ్చు. ఇచ్చిన వ్యర్థాలను తూకం వేసి, వాటి విలువకు సరిపడ నిత్యవసర సరుకులను అందజేస్తామని చెప్పారు. ప్రజలు ఈ మేరకు సద్వినియోగం చేసుకొని గ్రామాలను శుభ్రంగా ఉంచాలని తెలిపారు ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మధుసూదన్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీనివాసులు గౌడ్, ఏపీవో జ్యోతి, చాంద్ బాషా, గంధం మురారి, అబ్దుల్ కలాం, ఖలీల్ ఖాన్, అమీర్ హంజా, హిదాయత్ అలీ ఖాన్, నాగేశ్వరరావు, శాలు భాష, పోతుల రాజశేఖర్ రెడ్డి, పంచాయతీ సెక్రటరీలు తదితరులు పాల్గొన్నారు.

## టైలర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం: ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి



**నంది పత్రిక –డోన్** అంతర్జాతీయ టైలర్స్ డే (ప్రపంచ దర్జీల దినోత్సవం) సందర్భంగా డోన్ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం సందడి నెలకొంది. డోన్ నియోజకవర్గ శాసనసభ్యులు గౌరవనీయులైన శ్రీ కోట్ల జయసూర్య ప్రకాష్ రెడ్డి డోన్ టైలర్స్ అసోసియేషన్ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా అసోసియేషన్ ప్రతినిధులు ఎమ్మెల్యే పూలమాల వేసి, శాలువాతో సత్కరించి టైలర్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. టైలరింగ్ వృత్తిపై ఆధారపడి జీవిస్తున్న కుటుంబాల ఆర్థిక స్థితిగతులు, వృత్తి అభివృద్ధికి అవసరమైన ఆధునిక యంత్రాల సబ్సిడీ, మరియు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాల కల్పనపై ఎమ్మెల్యేకు విన్నవించారు. ప్రభుత్వ పరంగా అందాల్సిన సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి టైలర్‌కు అందేలా చూడాలని, అసోసియేషన్ భవన నిర్మాణానికి సహకరించాలని వారు కోరారు. అసోసియేషన్ విన్నపాలపై ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమాజంలో తమదైన శైలిలో గుర్తింపు పొందుతున్న టైలర్ల కష్టార్జితం అభినందనీయమని కొనియాడారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, అర్హులైన వారందరికీ ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని, టైలర్ల సంక్షేమానికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డోన్ టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులు మరియు అధిక సంఖ్యలో టైలర్లు పాల్గొన్నారు.

## ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యూ తో జీవన ప్రమాణాలు పెంపు.. ఏపీఎం అంబమ్మ





**జూపాడుబంగ్లా: ఫిబ్రవరి: 28( నంది పత్రిక)** మహిళా స్వయం సహాయక బృందాల ద్వారా ప్రజల జీవన ప్రమాణంలో పెంచేందుకు ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు చేపట్టిన ముఖ్యమైన కార్యక్రమమే ఆహార పోషణ ఆరోగ్యం అని ఏటీఎం అంబమ్మ తెలిపారు. శనివారం మండల మహిళా సమైక్య కార్యాలయంలో సీసీలకు వివో ఏ లకు సిఆర్పి లకు సమావేశం నిర్వహించారు . ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎఫ్ ఎన్ హెచ్ డబ్ల్యు ద్వారా కేవలం జీవనోపాధి కల్పన మాత్రమే కాకుండా ఆరోగ్యం పరిశుద్ధం పై అవగాహన పెంచి కుటుంబాల ఆరోగ్యాన్ని పెంచడమే లక్ష్యమన్నారు . కిశోర బాలికల్లో ఆరోగ్యం పెంచడానికి తీసుకోవలసిన చర్యలపై సిఆర్పి లకు శిక్షణ ఇవ్వడం జరిగింది. ప్రతి ఇంటింటికి వెళ్లి గ్రామ సమావేశాల్లో అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్యం కిచెన్ గార్డెన్ సేంద్రియ వ్యవసాయం పథకాల్లో మహిళల పాత్ర పై వివరించారు. ఈ కార్యక్రమంలో వివో ఏలు, సబ్ కమిటీ సభ్యులు,ఎం ఎస్ అధ్యక్షులు లావణ్య, కార్యదర్శి కరిమున్, కోశాధికారి చిన్న పుల్లమ్మ, సీసీలు ధన్సింగ్ నాయక్, బి నాగేశ్వరరావు, జయపాల్, జి నాగేశ్వరరావు, అకౌంటెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## తగ్గుతున్న శ్రీశైలం వెనుకజలాలు

### - సప్తనదుల వద్ద బయల్పడుతున్న సంగమేశ్వరాలయం



**కొత్తపల్లి – నంది పత్రిక:** రోజురోజుకు శ్రీశైలం జలాశయంలో నీటిమట్టం క్రమేపీ తగ్గుముఖం పడుతుంది. దీంతో శ్రీశైలం వెనుజలాలు తగ్గుతున్నాయి. దీంతో శనివారం జలాశయం నీటిమట్టం 885 అడుగుల నుంచి 859 అడుగులకు చేరుకుంది. నీరు తగ్గుతుండడంతో సప్తనదీ సంగమ ప్రాంతంలోని ప్రాచీన సప్తనదీ సంగమేశ్వరాలయం ప్రధాన శిఖర భాగం పూర్తిగా బయటి పడుతుంది. చుట్టూ ఉన్న ఆలయ గోపురాలు కూడా బయటపతున్నాయి. మరో 19 అడుగుల మేర నీటిమట్టం తగ్గితే పూర్తిస్థాయిలో సంగమేశ్వరుడు భక్తులకు దర్శనం ఇవ్వనున్నాడు.

## నారాయణ విద్యాసంస్థలో ఆకట్టుకున్న సైన్స్ మరియు అకడమిక్ ఎక్స్పో





**నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి28(నంది పత్రిక):–** నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ సాయిబాబా నగర్ బ్రాంచ్ నందు ప్రిన్సిపల్ దివ్య తేజ ఆధ్వర్యంలో శనివారం నేషనల్ సైన్స్ డే సందర్భంగా విద్యార్థులు సైన్స్ మరియు అకడమిక్ ఎక్స్పో నిర్వహించారు. సైన్,తెలుగు, హిందీ, ఇంగ్లీష్, గణితం, సోషల్ సబ్జెక్టుల విభాగాలలో విద్యార్థులు ప్రాజెక్టులు సొంతంగా తయారుచేసి ప్రదర్శించారు. ఈ ఎక్స్పోకు ముఖ్య అతిథులుగా నంద్యాల జోన్ ఏజీఎం ప్రశాంత్ రీజనల్ ఇంచార్జ్ చంద్రమౌళీశ్వర్ రెడ్డి జోనల్ కోఆర్డినేటర్ నాగ లక్ష్మీ పాల్గొని విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్టులను పరిశీలించి ఆ ప్రాజెక్టు యొక్క పనితీరును గమనించారు. విద్యార్థులు వారు తయారుచేసిన ప్రాజెక్టుల సృజనాత్మకత కచ్చితత్వం ప్రయోజనాలు వివరించారు. అనంతరం ఏటీఎం ప్రశాంత్ ఆర్ ఐ చంద్రమౌళీశ్వర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీసేందుకు అకడమిక్ ఎక్స్పో కార్యక్రమం ఎంతగానో దోహదపడుతుందన్నారు. విద్యార్థి దశనుండే సృజనాత్మకంగా ఆలోచించి స్వయంగా ప్రాజెక్టులు తయారు చేయడం వల్ల భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మరెన్నో ఆవిష్కరణలు విద్యార్థులు చేయగలరన్నారు. అనంతరం పాఠశాల ప్రిన్సిపల్ దివ్య తేజ మాట్లాడుతూ విద్యార్థులు విభిన్నమైన ప్రాజెక్టులు తయారు చేయడానికి అధ్యాపకులు తల్లిదండ్రుల కృషి ఎంతగానో ఉందన్నారు. విద్యార్థుల ప్రతిభను ప్రోత్సహించడానికి నారాయణ విద్యాసంస్థల యాజమాన్యం ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులను అందజేశారు. విద్యార్థులు స్వంతంగా ప్రాజెక్టు తయారు చేయడం వాటిని ప్రదర్శించడం ద్వారా వారిలో పోటీ తత్వం అలవడి నూతన విషయాలు తెలుసుకోగలుగుతారని విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఏ ఓ హరి, వైస్ ప్రిన్సిపల్ దుర్గా,చరిత, డీన్ నారాయణ మరియు అధ్యాపక బృందం పాల్గొన్నారు.

## మోడల్ స్కూల్ లో ఘనంగా సైన్స్ దినోత్సవ వేడుకలు




**మద్రిపాడు ఫిబ్రవరి 28నంది పత్రిక :** నందవరం ఆదర్శ పాఠశాల నందు జాతీయ సైన్సు దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిదిగా విచ్చేసిన జిల్లా యువజన అధికారి మహేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశ అభివృద్ధికి శాస్త్ర విజ్ఞానం పునాది అనీ,యువత విజ్ఞాన శాస్త్ర దిశగా అడుగులు వేసినప్పుడే భారతదేశం అభివృద్ధి శిఖరాలకు చేరుకుంటుందని అన్నారు. అనంతరం సివి రామన్ చిత్రపటానికి నివాళులర్పించి,విజ్ఞాన శాస్త్ర ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో విద్యార్థులు ఎంతో సృజనాత్మకంగా తయారు చేసిన సైన్స్ ప్రాజెక్టుల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. వ్యాసరచన,వక్తృత్వ,విజ్ఞాన శాస్త్ర ప్రాజెక్టుల ప్రదర్శన పోటీలలో పాల్గొన్న విద్యార్యలకు మెమోంటోలు ప్రధానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మీనారాయణ,వాలంటరీ ఆర్గనైజేషన్ ప్రెసిడెంట్ గాదం శెట్టి శేఖర్ బాబు,ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మహానంది ఆలయం ఈ నెల 3 న మూసివేత



**మహానంది ఫిబ్రవరి 28 (నంది పత్రిక):–** కేతుగ్రస్త గ్రస్తోదయ సంపూర్ణ చంద్రగ్రహణం కారణంగా దేవస్థానం వైదీక కమిటి సూచనల మేరకు మహానంది ఆలయం మూసి వేయడం జరుగుతుందని ఆలయ ఈవో ఎన్.శ్రీనివాసరెడ్డి, వేదపండితులు రవిశంకర్ అవధాని తెలిపారు. వారు మాట్లాడుతూ 3వ తేదీ ఫాల్గుణ శుద్ధ పౌర్ణమి,మంగళవారం ఉదయం 8.00 గంటలకు శాస్త్రీయంగా మూసి వేయడం జరుగుతుందన్నారు. గ్రహణానంతరం రాత్రి 7 గంటలకు తెరిచి ఆలయమంతా కడిగి సంప్రోక్షణ,శుద్ధి కార్యక్రమం చేయుబడుతుందన్నారు. అనంతరం భక్తులకు దర్శనం కల్పించ బడుతుందన్నారు. గ్రహణం ప్రారంభ సమయం మధ్యాహ్నం 3–21 గంటల నుంచి ముగింపు సమయం సాయంత్రం 6.50 గంటల వరకు ఉంటుందన్నారు. ఈ విషయాన్ని భక్తులు గమనించాలని తెలిపారు.

# జర్నలిజం విలువలకు కేరాఫ్ అడ్రస్ మాదాల శ్రీనివాసులు

**నేటి యువ జర్నలిస్టులు ఆయన ను ఆదర్శంగా తీసుకోవాలి**

**ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే.శ్యాం సుందర్ లాల్**

**యూనియన్ లకు అతీతంగా ఘన నివాళలు ఆర్పిపించిన నంద్యాల జర్నలిస్టులు**

నంద్యాల బ్యూరో, ఫిబ్రవరి28(నంది పత్రిక):- మాదాల శ్రీనివాసులు మన మధ్యలో లేడని ఉహించుకోవడానికే బాధగా ఉందని, ఆయన లేని లోటు జర్నలిస్టులకు, సమాజానికి తీరని లోటని, జర్నలిజం విలువలకు కేరఫ్ అడ్రస్ అని ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే. శ్యాం సుందర్ లాల్, పలువురు సీనియర్ పాత్రికేయులు అన్నారు. శనివారం నంద్యాల పట్టణంలోని ఏపీ ఎన్ జి ఓ అసోసియేషన్ కార్యాలయంలో జర్నలిస్ట్ సంఘాలకు అతీతంగా ఏర్పాటు చేసిన మాదాల శ్రీనివాసులు సంస్మరణ సభలో నంద్యాల పట్టణంలోని జర్నలిస్టులు పాల్గొని ఆయనకు ఘన నివాళ్లు అర్పించారు. సీనియర్ జర్నలిస్ట్ లు ప్రభాకర్ రెడ్డి, శశిశేఖర్ శర్మ, ఖండే శ్యాం సుందర్ లాల్, చలం బాబు, యం. వి.రమణారెడ్డి, రాజకుమార్ రెడ్డి, సూర్య మధు, కంభం సతీష్ తో పాటు ప్రజాశక్తి రిపోర్టర్ మౌలాలి, ఎన్ టి వి నాగప్రసాద్, నంది పత్రిక జిల్లా బ్యూరో వెంకట్ తదితరులు ముందుగా మాదాల శ్రీనివాసులు చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన సీనియర్ జర్నలిస్ట్ ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు మన మధ్య లేకపోవడం బాధాకరమన్నారు. తాను జర్నలిస్ట్ గా వచ్చినప్పుడు తనకు మంచి గుర్తింపు రావడానికి ప్రోత్సహించిన వారిలో మాదాల శ్రీనివాసులు ఒక్కరన్నారు. ఆయనలో ఓర్పు సహనం ఎక్కువని, ఏ అంశం రాసిన చాలా క్లారిటీగా, స్పష్టంగా, సరళంగా వార్త రచన పాఠకులకు అర్థమైయో రీతిలో ఉండేదాన్నారు. మాదాల శ్రీనివాసులు భౌతికంగా మన మధ్య లేకపోవచ్చుకాని ఆయన ఆశయాలు మన మధ్యలోనే ఉన్నాయని, శ్రీనివాసులు లేని లోటు జర్నలిస్ట్ సమాజానికి తీర్చలేనిదని కౌన్సిలర్, సీనియర్ జర్నలిస్ట్ ఏపీ యూ డబ్ల్యూ జే రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఖండే శ్యాం సుందర్ లాల్ అన్నారు. తాను కౌన్సిలర్ గా ఇండిపెండెంట్ అభ్యర్థిగా నిలబడినప్పుడు మాదాల శ్రీనివాసులు నైతికంగా ధైర్యాన్ని ఇస్తూ ముందుకు నెట్టేవారన్నారు. ఎప్పుడు కూడా కోపం అనేది ఆయన మొహంలో చూడలేదని ఎప్పుడు చిరునవ్వుతో ఉంటూ అందరిని ఆప్యాయంగా పలుకరించేవారన్నారు.జర్నలిస్ట్ గా ఎలాంటి ఆడంబరాలు లేకుండా సింపుల్ గా ఉండేవారని శ్రీనివాసులు సేవలను శ్యాం సుందర్ లాల్ గుర్తు చేశారు. మాదాల శ్రీనివాసులు కుటుంబానికి జర్నలిస్టులు అండగా ఉంటారని తెలిపారు.రాష్ట్ర మంత్రి ఎన్ ఎం డి ఫరూక్ తో మాట్లాడి మాదాల శ్రీనివాసులు కు సంబందించిన మెడికల్ బిల్లులు ను సీఎం సహాయ నిధి కింద వచ్చేలా కృషి చేస్తామన్నారు.మరో సీనియర్ జర్నలిస్ట్, ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ నంద్యాల జిల్లా గౌరవాధ్యక్షులు శశిశేఖర్ శర్మ మాట్లాడుతూ అందరితో సంఖ్యంగా ఉంటూ ఎవ్వరిని నొప్పించకుండా మాదాల శ్రీనివాసులు ఉండేవరన్నారు. ఇటీవల నే 60 ఏళ్లు దాటినా సీనియర్ జర్నలిస్టులంతా కలుద్దామని అనుకున్నామని అందుకు మాదాల శ్రీనివాసులు ముందుకొచ్చి అందరిని ఏకతాటిపైకి తెచ్చే క్రమంలో మనమధ్య లేకపోవడం జీర్ణించుకోలేకపోతున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. నంద్యాల జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు చలంబాబు మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు తో సుదీర్ఘ అనుబంధం ఉందన్నారు. ఆయన ప్రజాశక్తి లోను, తాను విశాలాంధ్ర పత్రికలో పని చేసే సమయంలో జరిగిన సంఘటనలను గుర్తు చేశారు. నిబద్దత కలిగిన వ్యక్తిగా, విలువలతో జర్నలిజంలో కొనసాగరన్నారు. ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు మధుబాబు మాట్లాడుతూ జర్నలిజం విలువలకు



మాదాల శ్రీను అన్నారు. మాదాల శీను చిరునవ్వుతోనే అందరి మన్నలను పొందారున్నారు. ప్రస్తుతం ఉన్న పాత్రికేయులు మాదాల శీను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ప్రతి ఒక్కరికి గౌరవం ఇచ్చి గౌరవం తీసుకోవడం అన్నది మాదాల సేవించి ప్రతి ఒక్కరు నేర్చుకోవాలన్నారు. ప్రజాశక్తి రిపోర్టర్ మౌలాలి మాట్లాడుతూ కలమే ఆయుధంగా పాలకుల విధానాలను ఎండగడుతూ తన చివరి తుది శ్వాస వరకు అనుకున్న లక్ష్యం కోసం నిలబడిన వ్యక్తిగా మాదాల శ్రీనన్న ఉన్నారన్నారు.నిబద్ధత, విలువలకు కట్టుబడి జర్నలిజంలో మచ్చలేకుండా జీవించారన్నారు.ఆయన ఏ సమాజం కోసం పాటుపడ్డారో ఆ ఆలోచనా విధానాన్ని ముందుకు తీసుకెళ్లాలని, జర్నలిస్టులు ఐక్యంగా ఉండాలని ఆయన కోరారు. కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు యం. వి. రమణారెడ్డి మాట్లాడుతూ మాదాల శ్రీనివాసులు ఏపీయూ డబ్ల్యూ జేలో ఉన్న సమయంలో నంద్యాల పట్టణంలో ప్రెస్ క్లబ్ కు మొదటి అధ్యక్షులు గాను ఉండగా తాను కార్యదర్శిగా ఇరువురం కలిసి పని చేసిన జ్ఞాపకాలను గుర్తు చేశారు. కాలక్రమంలో ఏపీ యూ డబ్ల్యూ జే నుండి ఏపీ డబ్ల్యూ జె ఎఫ్ వ్యవస్థాపకుల్లో ఒక్కరుగా ఉన్నప్పటికీ జర్నలిస్టుల ఐక్యత కోసం కృషి చేశారన్నారు. అలాంటి వ్యక్తి మనమధ్యలో లేకపోవడం బాధ కలిగిస్తుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు రీ పబ్లిక్ పత్రిక ఎడిటర్ నాగేంద్ర, శిల్పా సిటీ కేబుల్ రిపోర్టర్ చార్లెస్, టీవీ 9 సాయివర్మ, బిగ్ న్యూస్ ఛానల్ రిపోర్టర్ రాజశేఖర్, మీడియా ఫొటో గ్రాఫర్ చింతలపల్లి వాసు, జర్నలిస్ట్ లు మాలిక్, అబ్రహం, శివ, అల్లాబకస్, రఫీ తదితరులు పాల్గొన్నారు.

## మహానంది దేవస్థానానికి 80 లక్షల భారీ విరాళం



మహానంది,ఫిబ్రవరి 28 నంది పత్రిక ):- నంద్యాల జిల్లాలో పేరుగాంచిన మహానంది దేవస్థానానికి భారీ విరాళం వచ్చినట్లు ఆలయ ఈఓ ఎన్ .శ్రీనివాస రెడ్డి తెలిపారు.ఆయన మాట్లాడుతూ విజయవాడకు చెందిన శ్రీ వైభవి ఇన్ఫ్రస్ట్రక్చర్స్ ప్రయివేట్ లిమిటెడ్ డైరెక్టర్ డాక్టర్ బొప్పన ఝాన్సీ లక్ష్మీ బాయి మహానంది దేవస్థానంలో అభివృద్ధి పనుల కోసం రూ.80 లక్షలు విరాళంగా ఇచ్చేందుకు ముందుకు వచ్చినట్లు తెలిపారు.శ్రీ మహానందీశ్వర స్వామివారి ఆలయం, శ్రీకామేశ్వరీ దేవి ఆలయంకు ప్రస్తుతం వున్న ఐరన్ గ్రిల్స్, గేట్స్ తొలగించి బ్రాస్ గ్రేట్స్, గ్రిల్స్ ను ఏర్పాటు చేయుటకు ముందుకు వచ్చారని తెలిపారు.ఇందుకు సంబంధించి ఆలయ అధికారికి అంగీకార పత్రాన్ని అందజేసినట్లు తెలిపారు.కుంభకోణనం నుండి వచ్చి పనులు ప్రారంభించడానికి కొలతలు తీసుకున్నట్లు తెలిపారు.అందుకు సంబంధించి దాత 30 లక్షల రూపాయలు ముందస్తుగా అందజేసినట్లు తెలిపారు. దాతలను ఈవో అభినందించి, శేష వస్త్రం సత్కరించి, జ్ఞాపిక అందజేయగా, వేద పండితులు వేద ఆశీర్వచనం అందించారు. ఏఈఓ మధు, తదితరులు వున్నారు.

## మహానంది క్షేత్రంలో జనసేనా పార్టీ పరిశీలకులు పూజలు



మహానంది,ఫిబ్రవరి 28 నంది పత్రిక ):- జనసేనా పార్టీ,నంద్యాల పార్లమెంట్ పరిశీలకులు,మాజీ ఎమ్మెల్యే రోశయ్య పూజలు నిర్వహించారు. శ్రీ కామేశ్వరీ సహిత మహానందీశ్వర స్వామివారి దర్శనార్థమై వచ్చిన వారికి ఆలయ ముఖమండపం వద్ద వేదపండితులు ఈవో శ్రీనివాస రెడ్డి స్వాగతం పలికారు.అనంతరం శ్రీ కామేశ్వరీ దేవి సహిత మహానందీశ్వర స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ ఆనవాయితి ప్రకారం వేదపండితుల వేదాశీర్వచనం మధ్య కండువా కప్పి స్వామివార్ల ప్రసాదాలను అందజేశారు. ఆయన వెంట నంద్యాల నియోజక వర్గం జనసేనా పార్టీ నాయకులు తదితరులు వున్నారు.

## పదవీ విరమణ చేసిన జిల్లా అధికారుల సేవలు ప్రశంసనీయం

**హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ లను సన్మానించిన జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి**






కర్నూలు, నంది పత్రిక....పదవీ విరమణ చేసిన హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ సేవలు ప్రశంసనీయం అని జిల్లా కలెక్టర్ డా. ఏ. సిరి పేర్కొన్నారు. శనివారం పదవీ విరమణ చేసిన హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ లకు కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా అధికారుల సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ హెచ్ఎన్ఎస్ఎస్ ఎస్ఈ పాండురంగయ్య, జిల్లా సహకార శాఖ అధికారి వెంకటకృష్ణ విశేషమైన సేవలందించారని కొనియాడారు..ఈ కార్యక్రమంలో జిల్లా అధికారుల సంఘం అధ్యక్షురాలు, డీఆర్వో వెంకట నారాయణమ్మ, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్, డిడి సోషల్ వెల్ఫేర్ రాధిక తదితరులు పాల్గొన్నారు.

# నరసాపురం తీరప్రాంత మత్స్యకార కుటుంబాలలో నూతన వెలుగులు..



**మొంథా తుఫాన్ పునరావాస ప్రాజెక్టు 2025-26 క్రింద 100 మంది పేద మత్స్యకార కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.70 వేల విలువైన బోట్లు, వలలు పంపిణీ...**

**జిల్లా కలెక్టర్ ఆలోచనతో రామకృష్ణ మిషన్ ఔదార్యంతో పేద మత్స్యకారి కుటుంబాలకు సమకూరిన బోట్లు, వలలు**

**బోట్లు అందుకున్న కుటుంబాల కళ్ళలో ఆనందం అనిర్వచనీయం**

**రామకృష్ణ మిషన్ వధాన్యత మత్స్యకార కుటుంబాలలో చిరస్థాయిగా నిలుస్తుంది.**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి**

నర్సాపురం చీఫ్ బ్యూరో: ఫిబ్రవరి 28, నంది పత్రిక

నేడు నరసాపురం తీర ప్రాంత గ్రామాల్లోని మత్స్యకారుల కుటుంబాలలో పండుగ వాతావరణం నెలకొంది. మొంథా తుఫాన్ పునరావాస ప్రాజెక్టు 2025-26 క్రింద రాజమండ్రి రామకృష్ణ మిషన్ ఆర్థిక సహాయం రూ.70 లక్షల వ్యయంతో పేద మత్స్యకారులకు పడవలు, వలలు సమకూర్చగా, శనివారం పెద్దమైన వానిలంక గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో 100 బోట్లు, వలలు ఉచిత పంపిణీని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, నరసాపురం శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్, రామకృష్ణ మిషన్ బేలూరు మఠ్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేష్ఆనంద్ జీ మహారాజ్ చేతులు మీదుగా అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రామకృష్ణ మిషన్ బేలూరు మట్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేష్ఆనంద్ జీ మహారాజ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ నేడు ఈ కార్యక్రమాన్ని చూస్తుంటే మత్స్యకారులకు ఉగాది పండుగ ముందుగానే వచ్చినట్టుగా ఉందన్నారు. మొంథా తుఫాను వల్ల మత్స్యకారులకు అపారనష్టం కలిగిందన్నారు. ఈ నష్టాన్ని భర్తీ చేసే దిశగా మత్స్యకారుల జీవన ప్రమాణాలు పెంచేందుకు, జీవనభృతికి రాజమండ్రి రామకృష్ణ మిషన్ వారిని సంప్రదించి మత్స్యకారులకు పడవలు, వలలు అందించినట్లయితే ఎంతో మేలు జరుగుతుందని చెప్పడం జరిగిందన్నారు. రామకృష్ణ మిషన్ వెంటనే స్పందించి మత్స్యకారులను ఆదుకునేందుకు ముందుకు రావడం జరిగిందన్నారు. 300 మత్స్యకార కుటుంబాలను ఆదుకోవాలని వారిని కోరగా ముందస్తుగా వారు రూ.70 లక్షలు ఖర్చు చేసి నేడు 100 మంది మత్స్యకారులకు బోట్లు, వలలు ఉచితంగా పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. మత్స్యకారులు రామకృష్ణ మిషన్ వారు అందించిన బోట్లు, వలలు భగవంతుని ప్రసాదంగా భావించి జీవనోపాధి ద్వారా ఆర్థిక పరిస్థితులు మెరుగుపరచుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పెదమైన వాని లంక గ్రామం సముద్ర కోతకు గురికాకుండా 13 కోట్ల రూపాయలతో రక్షణ కూడా నిర్మించడం జరుగుతుందని రామకృష్ణ మిషన్ స్వామీజీకి తెలియజేశారు. నర్సాపురం శాసనసభ్యులు మరియు రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ 100 మంది పేద మత్స్యకారులకు 70 లక్షల రూపాయలు వ్యయంతో 100 బోట్లను, వలలను ఉచితంగా అందిస్తున్న రామకృష్ణ మిషన్ వారిని ఈ సందర్భంగా అభినందించారు. రామకృష్ణ మిషన్ ద్వారా అందిన పడవలు, వలలు జాగ్రత్తగా వినియోగించుకోవాలని మత్స్యకారులను కోరారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బేధాభిప్రాయాలు లేకుండా కలిసిమెలిసి ఒకరికి, ఒకరు సహాయం చేసుకుంటూ జీవిస్తే ఎటువంటి సమస్యలు ఉండమన్నారు. ప్రతి ఒక్కరూ స్వామి వివేకానంద జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని స్వసక్తితో జీవించాలన్నారు. ప్రతి ఒక్కరూ సేవ భావాన్ని అలవర్చుకొని మన చుట్టు పక్కల ఆపదలో ఉన్న ప్రజలకు తమ వంతు సహాయాన్ని అందించాలన్నారు.

రామకృష్ణ మిషన్ బేలూరు మట్ అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ స్వామి సత్యేష్ఆనంద్ జీ మాట్లాడుతూ ప్రపంచానికి మేలు చేయడం కోసం అందరికీ సేవ చేయడమే మార్గమని దాని ద్వారా నువ్వు మోక్షం పొందుతావని స్వామి వివేకానంద సందేశించారని, వారి సందేశం అనుసరణీయంగా నేడు



రామకృష్ణ మిషన్ ఎన్నో సమాజ హితమైన కార్యక్రమాలను నిర్వహిస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ లో అల్లూరి సీతారామరాజు వంటి గొప్ప గొప్ప నాయకులు జన్మించిన భూమి అని కొనియాడారు. ప్రతి ఒక్కరిలో దివ్యత్వం ఉందని, జాతి, కుల, మతాలు బేధం లేకుండా ప్రజల కోసం ఎన్నో కార్యక్రమాలను చేయవచ్చు అన్నారు. మీ జిల్లా కలెక్టరమ్మ చొరవతో రామకృష్ణ మిషన్ ప్రతినిధులుగా మేము ముందుకు వచ్చి ఈ సహాయాన్ని సమకూర్చడం జరిగిందన్నారు. దీనికి మూల కారణమైన మీ కలెక్టర్ ధన్యులని కొనియాడారు. బోట్లు, వలలు అందుకున్న పలు కుటుంబాల సభ్యులు మాట్లాడుతూ మా జీవితంలో ఒక బోటుకు యజమాని అవుతామని కలలో కూడా మేము ఎప్పుడూ ఊహించుకోలేదని, నేడు బోటు, వలను అందజేసి మా కుటుంబాలు స్వసక్తిగా పనిచేసి ఆర్థికంగా ఎదిగేందుకు జిల్లా కలెక్టర్ ద్వారా రామకృష్ణ మిషన్ చేసిన సహాయం ఎన్నటికీ మర్చిపోలేనిదన్నారు. మా జీవితం మొత్తంలోనే ఇది మాకు చాలా పెద్ద ఆనందకరమైన విషయం అన్నారు. గతంలో బోట్లు అద్దెకు తెచ్చుకుని నడుపుకోవడం, కొందరు వేరే పనులకు వెళ్లడం జరిగేదని నేడు అద్దెకి ఖర్చు చేయకుండానే సొంతంగా బోటుతో వేటకు వెళ్లి సంపాదించుకోవచ్చని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, ఆర్డిఓ దాసిరాజు, విశాఖపట్నం రామకృష్ణ మిషన్ సెక్రటరీ స్వామి శ్వాసంవేద్యనందజీ మహారాజ్, రాజమండ్రి సెక్రటరీ పరిజ్ఞయానందజీ మహారాజ్, అసిస్టెంట్ సెక్రటరీ సేవ్యనందజీ మహారాజ్, మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ అయ్యా నాగరాజు, మత్స్య శాఖ సహాయ సంచాలకులు ఎల్ ఎల్ ఎన్ రాజు, జిల్లా స్వర్ణ గ్రామ వార్డు సచివాలయ అధికారి వై దోసి రెడ్డి , డిపిఓ ఎం రామనాథరెడ్డి, గృహ నిర్మాణ సంస్థ అధికారి జిపిచ్చయ్య, ఆంధ్రప్రదేశ్ ఫిషరీస్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ కొల్లు పెద్దిరాజు, పశ్చిమగోదావరి జిల్లా ఫిషరీస్ కోపరేటివ్ సొసైటీ అధ్యక్షులు ఎం.వసంతరావు, పెదమైన వానిలంక గ్రామ సర్పంచ్ కొల్లేటి కనకదుర్గ, మత్స్యకార మత్స్యకార కుటుంబాలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## అనధికార నిర్మాణాలను లేఅవుట్లను క్రమబద్ధీకరించుకోవాలి

**నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్**

కర్నూలు నంది పత్రిక..... రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన బిల్డింగ్ పీనలైజేషన్ స్కీం, లేఅవుట్ రెగ్యులైజేషన్ స్కీం ద్వారా అనధికార నిర్మాణాలను, అక్రమ లేఅవుట్లను ప్రజలు క్రమబద్ధీకరించుకోవాలని నగరపాలక సంస్థ కమిషనర్ పి.విశ్వనాథ్ సూచించారు. శనివారం ఆయన జొహరపురంలో వివిధ ప్రాంతాల్లో అనధికార లేఅవుట్లు, నిర్మాణాలను తనిఖీ చేశారు. నోటీసుల జారీపై ఆరా తీశారు. కొత్తగా జరుగుతున్న నిర్మాణాలు ప్లాన్కి ప్రకారం జరుగుతుందా? లేదా? అని పరిశీలించారు. కార్యక్రమంలో బిల్లింగ్ ఇంస్పెక్టర్లు దివాకర్, పట్టణ ప్రణాళిక అధికారి అంజాద్ బాష, తదితరులు పాల్గొన్నారు.

## నరసాపురం పట్టణం 15వ వార్డులోని బొండమ్మ మహిళ వృద్ధుల ఆశ్రమం నందు శనివారం ఎన్టీఆర్ భరోసా పింఛన్లు పంపిణీ...

**ప్రభుత్వం అందజేస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలి.**

**జిల్లా అంతటా 2,22,980 మంది లబ్ధిదారులకు రూ.96.39 కోట్లు పింఛన్లు పంపిణీ**

**జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి.**



భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 నంది పత్రిక నరసాపురం పట్టణం 15వ వార్డు మసీదు సెంటర్ వలవల వారి వీధి బొండమ్మ మహిళ వృద్ధుల ఆశ్రమం నందు నేడు జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని లబ్ధిదారులను ఆపాయ్యతగా పలకరించి పింఛన్లు, పండ్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పథకాలు వస్తున్నాయా, ఆరోగ్యం ఎలా ఉంది అంటూ ఆప్యాయంగా పలకరిస్తూ ఆరా తీశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ మార్చి ఒకటవ తేదీ ఆదివారం కావడంతో ప్రభుత్వం ఒకరోజు ముందుగానే ఫిబ్రవరి 28నే పింఛన్లను అందజేయడం జరుగుతోందన్నారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్లను లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. జిల్లా అంతటా 24 రకాల పింఛన్లకు సంబంధించి 2,22,980 మంది లబ్ధిదారులకు రూ.96.39 కోట్లు పింఛన్లు పంపిణీ నేడు పంపిణీ చేయడం జరుగుచున్నదన్నారు. పించన్లుకు పంపిణీలో ఏదైనా ఇబ్బందులు ఉంటే సంబంధిత మున్సిపల్ కమిషనర్లు లేదా ఎంపిడిఓ లను సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఏ పీ.డి ఎం.ఎస్.ఎస్. వేణుగోపాల్, మున్సిపల్ కమిషనర్ ఆర్.వెంకట రామిరెడ్డి, డిపిఎం శ్రీనివాస్ ప్రసాద్, ఏపిఎం జె.నాగభూషణం, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వేసవిలో పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది కలగకూడదు

**జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి**

భీమవరం చీఫ్ బ్యూరో ఫిబ్రవరి 28 నందిపత్రిక రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణ ప్రజలకు త్రాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బంది కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి మున్సిపల్ అధికారులను ఆదేశించారులి. కలెక్టరేట్ ఛాంబర్ నుండి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి నిర్వహించిన గూగుల్ మీట్ సమీక్షలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లో త్రాగునీటి సరఫరా నిరంతరాయంగా ఉండేలా నీటి నిల్వలు , పంపింగ్ స్టేషన్లు, పైప్లైన్ మరమ్మతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. నీటి కొరత ఉన్న ప్రాంతాలను ముందుగానే గుర్తించి ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయాలని తెలిపారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకుని ప్రధాన కూడళ్ల వద్ద గ్రీన్ మ్యాట్లు ఏర్పాటు చేయడం, నీడనిచ్చే మొక్కలను సంరక్షించడం, అవసరమైన చోట తాగునీటి పాయింట్లు ఏర్పాటు చేయాలని చెప్పారు. పట్టణాల్లో పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇస్తూ డ్రైనేజీ వ్యవస్థను పర్యవేక్షించడం, డస్ట్బిన్లు సమయానికి ఖాళీ చేయించడం, అనధికార బ్యానర్లు తొలగించడం వంటి చర్యలు చేపట్టాలని ఆదేశించారు. కేంద్ర ప్రభుత్వ స్వచ్ఛ సర్వేక్షన్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకుని డోర్-టు-డోర్ చెత్త సేకరణను నూరు శాతం పూర్తి చేయాలని, తడిపొడి చెత్తల వేరు విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ సమీక్షలో మున్సిపల్ కమిషనర్లు, అసిస్టెంట్ కమిషనర్లు, పబ్లిక్ హెల్త్ ఇంజనీర్లు, తదితరులు పాల్గొన్నారు..



printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 GST No:-37ACDFM5465G1Z1 EDITOR; Mahesh Babu RNI No: Aptel/2023/88162 Phone No 9849499960,9059696959 Email id: Nandi patrika @gmail.com